సమావేశము -VIII
వాల్యూము - III
నెం. 3

వెల : రూ. 28-00
14 నవంబరు, 2017
మంగళవారము,
(శక సం. 1939,
కార్తీక - 11)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

I. సభా కార్యక్రమం :

ప్రకటన ... 1

II. ప్రశ్నోత్తరాలు ... 1

III. సభా కార్యక్రమం :

1. వాయిదా తీర్మాన తిరస్కరణ ... 18
2. ప్రత్యేక ప్రస్తావనలు ... 19

IV. ప్రభుత్వ బిల్లులు : ... 21

1. తెలంగాణా భూమిపై హక్కులు మరియు పట్టాదారు పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు 2017 (2017 సం.పు ఎల్. ఏ. బిల్లు నెం.12)
2. తెలంగాణా జూదముల (సవరణ) బిల్లు 2017 (2017 సం.పు ఎల్. ఏ. బిల్లు నెం.15)

V. లఘు చర్చ : ... 28

"పోలీసు వ్యవస్థ ఆధునీకీకరణ మరియు శాంతి భద్రతల నిర్వహణ" గురించి

# తెలంగాణ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశపు - పదమూడవ రోజు)

## మంగళవారం, నవంబర్ 14, 2017

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. సభా కార్యక్రమం

### ప్రకటన

**మిస్టర్ ఛైర్మన్:–** సభకు నమస్కారం. తెలంగాణ శాసనసభ గౌరవ సభాపతి నుండి ఈ క్రింద తెలిపిన సందేశాన్ని నేను అందుకోవడం జరిగింది. సభాముఖంగా ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. తెలంగాణ శాసనసభ కార్య విధానం మరియు కార్యక్రమం నిర్వహణ నియమావళిలోని 123 నిబంధన క్రింద 13 నవంబర్, 2017వ తేదీన తెలంగాణ శాసనసభ ఆమోదించిన విధంగా ఈ క్రింద తెలిపిన బిల్లుల యొక్క ప్రతి ఒక్క కాపీని వారు నాకు పంపించి ఉన్నారు.

1. తెలంగాణ భూమిపై హక్కులు మరియు పట్టాదారు పాస్ పుస్తకముల సవరణ బిల్లు 2017, 2017 సంవత్సరపు ఎల్.ఏ. బిల్ నెం. 12.

2. తెలంగాణ జూదముల సవరణ బిల్లు 2017, 2017 సంవత్సరపు ఎల్.ఏ. బిల్ నెం.15.

ఈ పై బిల్లులను ఈరోజు మీ ఆమోదానికి తీసుకోబడును.

ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయం.

### II. ప్రశ్నోత్తరాలు

### ఇతర రాష్ట్రాలలో తెలంగాణ విద్యార్థుల ఉన్నత విద్య

ప్రశ్న నెం.2203(1) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్య) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు, తమ ఉన్నత విద్య కోసం ఇతర రాష్ట్రాలను ఎంపిక చేసుకుంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, కోర్సు వివరాలు, వారు ఎన్నుకొన్న రాష్ట్రాల వివరాలు ఏమిటి, అందుకు గల కారణాలు ఏమిటి;

(ఇ) ఇతర బోర్డులలో 10వ తరగతి చదివిన విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కోర్సులలో చేరుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ)అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్య) (శ్రీ కడియం శ్రీహరి) అ&ఆ) అవునండీ. కొంతమంది విద్యార్థులు ఏరో నాటికల్ ఇంజనీరింగ్, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, వైద్యం, మారిటైం ఇంజనీరింగు వంటి కొన్ని ప్రత్యేక కోర్సులలో ఉన్నత విద్య కోసమేకాక, ఉత్తమ అవకాశాల కోసం కూడా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ మున్నగు ఇతర రాష్ట్రాలను ఎన్నుకుంటున్నారు.

(ఇ & ఈ) అవునండీ. ఇతర బోర్డులలో 10వ తరగతి చదివిన కొంతమంది విద్యార్థులు, తెలంగాణ రాష్ట్రానికి తమ తల్లిదండ్రుల బదిలీ కారణంగా అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తమ కోచింగ్ సదుపాయాలను వినియోగించుకోవడానికి రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కోర్సులో చేరుతున్నారు.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్):–** అధ్యక్షా, గతంలో ఇంజనీరింగ్ కళాశాలలు కుప్పలు, తెప్పలుగా ఉంటుండేటివి. కానీ, రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రమాణాలు పెంచాలనే సంకల్పంతోటి స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసి దానిద్వారా ఇంజనీరింగ్ కళాశాలల్లో

ల్యాబరేటరీస్, లైబ్రరీస్ అలాగే ఫ్యాకల్టీ మిగతా అన్ని వసతులు ఉన్నట్లయితేనే వాటికి అఫిలియేషన్ ఇచ్చేటటువంటి ఆనవాయితీ పెట్టారు. కాబట్టి, గతంలో ఏరకంగా ఉండేది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తీసుకుంటున్న చర్యల వల్ల ఏ రకంగా మార్చబడిందనేది తెలపాలని కోరుతున్నాను. ఇలా మారిన పరిస్థితుల అనంతరం ఎవరైనా విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లారా? ఒకవేళ విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే మన రాష్ట్రం నుండి మైగ్రేషన్ సర్టిఫికెట్ తీసుకోవాలి. కాబట్టి, అటువంటి మైగ్రేషన్ సర్టిఫికెట్స్ తీసుకున్న వారు 2015-16, 2016-17లో ఎంతమంది ఉన్నారో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేశంలోనే ఎక్కడా లేనటువంటి రీతిగా మన రాష్ట్రంలో ఇంటర్‌మీడియట్ విద్య బాగా ప్రాచుర్యం పొందినటువంటి విషయం మనందరికీ తెలుసు. కాబట్టి, ఇతర రాష్ట్ర విద్యార్థులు కూడా మన రాష్ట్రానికి వస్తున్నారు. దాంట్లో ఈక్వలెంట్ మరియు అర్హత సర్టిఫికెట్స్ తీసుకోవాలి. కాబట్టి, ఇంటర్‌మీడియట్ కొరకు మన రాష్ట్రానికి వస్తున్న విద్యార్థుల గణాంకాలు తెలియజేయాలని కోరుతున్నాను.

మన రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యలో ఇంత ప్రమాణాలు పెంచినప్పటికీ కూడా విద్యార్థులు మన దగ్గర చదువుకోడానికి ఎందుకు సుముఖత చూపించడంలేదో తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే ఇతర రాష్ట్రాల్లోని వరండా సీట్లు కూడా లభిస్తాయో, లేదో అనే అనుమానం కూడా విద్యార్థుల్లో వస్తుంది. కాబట్టి, మంత్రిగారు కొంత వివరణాత్మకంగా తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):-** అధ్యక్షా, అనేకమంది విద్యార్థులు మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు ఉన్నత విద్య కొరకు తరలిపోతున్న విషయం వాస్తవం. గత మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, ఇంకా కొన్ని చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు విద్యార్థులు తరలిపోకుండా ఉండాలంటే, మొదటగా రెగ్యులేటరీ బాడీస్ ద్వారా క్వాలిటీ విద్యనందించేట్లు చూడాలి. సెంట్రల్ ఏజెన్సీస్ ఏఐసిటిఈ మరియు స్టేట్ ఆఫిలియేటింగ్ యూనివర్సిటీస్ ఉంటాయి. అదేవిధంగా ప్రభుత్వ భాగం కూడా ఉంటుంది. క్వాలిటీ చెక్ చేసి ఈ మూడు సంస్థలు అనుమతులు ఇవ్వడం ఉంటుంది. వీటిని మూడున్నర సంవత్సరాలుగా బాగానే చేస్తున్నాము. చేసిన వాటిని బాగానే ఉన్నాయని చెప్పుకోడానికి సిగ్గుపడుతున్నాము.

రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలను ఆకర్షించడంతో మన రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించడానికి ఇతర రాష్ట్రాలనుండి, దేశాలనుండి చాలామంది వస్తున్నారని, దాంతో అనేకమంది విద్యార్థులకు ఉద్యోగాల్లో అవకాశాలు వస్తున్నాయని చెబుతున్నాము. అవకాశాలు వస్తున్న వారిలో మన విద్యార్థులు కూడా ఉన్నారు. మంచిది మంచిగా, చెడ్డది చెడ్డగా చెప్పుకోడానికి, ప్రైవేటు అనగానే ప్రభుత్వం నుండి ఎందుకు మేము ఓన్ చేసుకోవాలని ఉంటుంది. కానీ, ఇంటర్‌మీడియట్‌లో 50శాతం, డిగ్రీ అండర్ గ్రాడ్యుయేట్‌లో 70శాతం, ప్రొఫెషనల్ కళాశాలల్లో 90శాతం ప్రైవేటులోనే ఉన్నది.

కాబట్టి, బాగా లేని వాటిని రెగ్యులేట్ చేయాలి, కట్టడి చేయాలి, బాగు చేయాలని చెప్పాలి. బాగా అయిన వాటికి ఈ రాష్ట్రంలో మంచి విద్యా సంస్థలు ఉన్నాయని చెప్పాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం మీద ఖచ్చితంగా ఉందని అనుకుంటున్నాను.

వీటన్నింటి కొరకు మనం చేయాల్సింది ఏమంటే, సమయానికి ఎంసెట్ కండక్ట్ చేయడం. అలాగే కౌన్సిలింగ్ కూడా సరైన సమయంలో చేసినట్లయితే ఇక్కడ చదువుకునే విద్యార్థులు ఇక్కడనే ఉండిపోతారు. మిగతా భారతదేశంలోని కళాశాలలతోపాటు ఇక్కడ కూడా బాగానే ఉన్నాయి. గేట్‌లో అత్యధిక ర్యాంకులు తెలంగాణ రాష్ట్రం నుండే వస్తున్నాయి. ప్లేస్‌మెంట్స్‌లో చూస్తే ఐఐటి, ఐఐఎంలు తప్ప, ప్రైవేటు సంస్థల్లో మన విద్యార్థులే ఉన్నారు. ఓవరాల్‌గా బయటి దేశాలకు వెళ్లే వారిలో, ఎక్కువ మంది చదువుకునే దాంట్లో ఈ రాష్ట్ర విద్యార్థులు అద్భుతంగా ముందుకుపోతున్నారు. దానిని మనం చెప్పుకోవాల్సిన అవసరముందని మీద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కాబట్టి, లోకల్‌ని, నాన్‌లోకల్‌ని రీడిఫైన్ చేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ నుండి విద్యార్థులు ఉద్యోగ రీత్యా గానీ, వ్యాపార రీత్యా గానీ, ఇతర ఏదైనా గానీ మన రాష్ట్రంలో కంటిన్యూయస్‌గా నాలుగు సంవత్సరాలు చదివినట్లయితే, ఏడు సంవత్సరాలు రెసిడెన్షియల్‌గా ఉన్నట్లయితే, ఇక్కడ లోకల్‌గా పరిగణించబడతారు. అనారోగ్య రీత్యా మధ్యలో ఒక్క సంవత్సరం చదవనటువంటి విద్యార్థులను లోకల్‌గా పరిగణించకపోకడం వల్ల వారిని తెలంగాణలో లోకల్‌గా

పరిగణించడం లేదు, ఆంధ్రప్రదేశ్‌లో గానీ, ఇతర రాష్ట్రాల్లో కూడా లోకల్‌గా పరిగణించడం లేదు. కాబట్టి, ఖచ్చితంగా లోకల్‌ని, నాన్‌లోకల్‌ని రీడిఫైన్ చేయాల్సిన అవసరం ఉంది.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, లోకల్ డెఫినెషన్ వల్ల తెలంగాణ విద్యార్థులకు కూడా అన్యాయం జరుగుతోంది. దీనిని సరిచేసే అవకాశం ఏమైనా ఉందా అని అనుబంధ ప్రశ్నగా డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ఒక ముఖ్యమైన, పర్టినెంట్ పాయింట్‌ను రెయిజ్ చేశారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో నేటివిటి డిఫైన్ చేయబడి ఉన్నది. ఆ ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఎక్కడైతే చదువుకుంటారో దానినే ప్రామాణికంగా తీసుకొని నేటివిటీని ఫైనలైజ్ చేస్తున్నాము. ఈమధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రానికి సంబంధించిన అధికారులతోని, మంత్రులతోని సమావేశమైన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి న్యూ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ కావాలి. ఆ ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కి కొన్ని సవరణలు కూడా చేసి కేంద్రానికి పంపించాలని ఆలోచన చేసుకున్నాము. తప్పకుండా డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు లేవనెత్తిన ఈ పాయింట్ ప్రభుత్వ పరిశీలనలో ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవనీయులు శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డిగారు స్టాటిస్టిక్స్ గురించి అడిగారు. ప్రతి సంవత్సరం మన రాష్ట్రం నుండి వేరే రాష్ట్రాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు బోర్డ్ ఆఫ్ ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్, తెలంగాణ నుండి మైగ్రేషన్ సర్టిఫికెట్స్ ఇస్తాం. అందుకు సంబంధించి 2016-17లో దాదాపు 10,414మందికి మైగ్రేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. 2017-18లో ఈ సంవత్సరం దాదాపు 9,428మందికి మైగ్రేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.

ఈ రకంగా మన రాష్ట్రానికి చెందిన పిల్లలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదవడానికి రెండు కారణాలున్నాయి. నేషనల్ లెవల్ ఎగ్జామినేషన్స్, నేషనల్ లెవల్ కాంపిటేటీవ్ ఎగ్జామ్స్, అడ్మిషన్ టెస్ట్స్ కండక్ట్ చేసిన సందర్భంగా మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులు అనేకమంది ఎగ్జామ్స్ వ్రాస్తూ ఉంటారు. ఎలిజిబిలిటీని బట్టి, ఐఐటిలకు, నిట్‌లకు, ఎయిమ్స్‌కు, అదర్ రెప్యూటెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు ఇక్కడినుండి చాలామంది పిల్లలు ఆప్ట్ చేస్తుంటారు. కాబట్టి, తప్పకుండా కొంతమంది ఇక్కడినుండి ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉన్నది.

రెండవ ప్రధానమైన కారణం ఏమిటంటే, మన రాష్ట్రంలో మెడిసిన్‌లో గానీ, అగ్రికల్చర్‌లో గానీ తక్కువ కాలేజీలున్నాయి, తక్కువ సీట్లున్నాయి. ప్రక్క రాష్ట్రాలతో పోలిస్తే, కర్ణాటక, మహారాష్ట్రల్లో మెడిసిన్ మరియు అగ్రికల్చర్ కాలేజీలు ఎక్కువ ఉన్నాయి. కాబట్టి, ఇక్కడ అవకాశం రాని వారు సీట్లు సంపాదించుకోవడానికి కర్ణాటక, మహారాష్ట్రలకు వెళతారని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా కొన్ని స్పెషలైజ్‌డ్ డీమ్డ్ యూనివర్సిటీస్, రెప్యూటెడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. ఆ రెప్యూటెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చదివితే వెంటనే ప్లేస్‌మెంట్ వస్తుందనే నమ్మకం. ఉదాహరణకు బిట్స్ పిలాని ఉన్నది. అటువంటి వాటిలో అడ్మిషన్స్ పొందితే నేరుగా ప్లేస్‌మెంట్ వస్తుంటాయనే ఆలోచనతో విద్యార్థులు వెళ్తుంటారు. అంతే తప్ప, మన దగ్గర ప్రమాణాలు సరిగ్గా లేవనే కారణాల చేత మన దగ్గర నుండి విద్యార్థులెవరూ బయటకు వెళ్లడం లేదని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసస్తున్నాను.

అదేవిధంగా మన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల నుండి అనేకమంది విద్యార్థులు ఇక్కడ ఇంటర్‌మీడియట్‌లో అడ్మిట్ అవుతుంటారు. కారణం ఏమిటంటే, వారి పేరెంట్స్ ట్రాన్స్‌ఫర్ కావడం గానీ లేదా తెలంగాణలో ప్రత్యేకించి హైదరాబాద్‌లో అందుతున్న నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య కావచ్చు, దీని ద్వారా కూడా చాలామంది పిల్లలు వస్తుంటారు. వారు వచ్చినప్పుడు మనం వారికి ఎలిజిబిలిటీ సర్టిఫికెట్స్ గానీ, ఈక్వలెంట్ సర్టిఫికెట్స్ ఇస్తాము. ఆ రకంగా 2016-17లో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి మన రాష్ట్రంలో ఇంటర్‌మీడియట్‌లో చేరిన వారి సంఖ్య దాదాపుగా 27,950 మంది ఉన్నారు. 2017-18లో కూడా దాదాపు అంతే సంఖ్యలో 27,581మంది విద్యార్థులు వచ్చి చేరారు.

మన దగ్గర నుండి దాదాపు 10వేల మంది పిల్లలు ఉన్నత చదువుల కొరకు, స్పెషలైజ్‌డ్ చదువుల కొరకు ఇతర రాష్ట్రాలకు వెళితే, వేరే రాష్ట్రాల నుండి అంతకంటే మించి దాదాపు 27,581మంది విద్యార్థులు మన రాష్ట్రానికి వచ్చి ఇంటర్‌మీడియట్‌లో చేరారని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. అలాగే మన దగ్గర ఉన్న ప్రైవేటు విద్యా సంస్థలు కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని ప్రభుత్వం కూడా ఓన్ చేసుకోవాలని చెప్పి డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పారు. ఫైన్, తప్పకుండా అది ప్రభుత్వ సంస్థలైనా, ప్రైవేటు సంస్థలైనా ప్రభుత్వపరంగా ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉంది. ఓన్ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉన్నది.

గత నాలుగైదు సంవత్సరాల క్రింద ప్రతి ఒక్కరు కూడా నాన్‌సీరియస్‌గా ఇంజనీరింగ్‌కి వెళ్లేది. వెళ్లి అడ్మిషన్ తీసుకొని ఏనాడు కూడా ఇంజనీరింగ్ కాలేజీలకు వెళ్లేవారు కాదు. కానీ, ఈరోజు ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల సీరియస్‌గా ఇంజనీరింగ్ చదవాలని అనుకున్న వారు మాత్రమే వెళుతున్నారు. అక్కడ బయోమెట్రిక్, సిసి కెమెరాలు, ఆధార్ లింక్‌డ్ అడ్మిషన్స్ పెట్టాము. కాబట్టి, ఎవరైతే సీరియస్‌గా చదవాలని అనుకుంటున్నారో వారు మాత్రమే వెళుతున్నారు. ఈరోజు గవర్నమెంట్‌లో గానీ, ప్రైవేటులో గానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఇంజనీరింగ్ విద్య గాడిన పడ్డదని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. తప్పకుండా గవర్నమెంట్, ప్రైవేటు అనే తేడా లేకుండా అన్ని కాలేజీలను కూడా ఓన్ చేసుకొని నాణ్యతతో కూడిన విద్యను తెలంగాణ విద్యార్థులకు అందించే ప్రయత్నం చేస్తామని చెప్పి తమద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్‌కి సంబంధించి ముల్కీ, నాన్ ముల్కీ విషయంలో గానీ, సిక్స్ పాయింట్ ఫార్ములాలో తెలంగాణ విద్యార్థులకు ప్రొటెక్షన్ గురించి అప్పుడు ఆ బిల్ తయారు చేసినారు. ఇప్పుడు ఇప్పటికే మన తెలంగాణ మనకు వచ్చేసింది. కాబట్టి, దాదాపు మూడున్నర సంవత్సరాలు అయిపోయింది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు రిలాగ్జేషన్ కావాలనుకుంటే ప్రభుత్వం నుండి క్యాబినెట్ రికమెండేషన్ సరిపోతుందా? లేదా శాసనసభ, శాసన పరిషత్‌ల నుండి బిల్ పాస్ చేసి పంపించడమా అనేది తెలియజేయాలి. అదేవిధంగా దానిని ఎప్పటివరకు పంపించగలుగుతారో కూడా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు స్థానికత విషయంలో డిఫైన్ చేస్తున్నారు. బాగా క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తరువాతనే ఇటు నేటివిటీని గానీ, అటు రెసిడెన్సీని గానీ డిఫైన్ చేస్తూ ఎక్కడనైతే 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతామో, ఆ సమయంలో చదివినటువంటి ప్రాంతాన్ని స్థానికత పొందుతారనే మాట వస్తుంది. ఇప్పుడు దానిని మార్చాలనే మాట మంత్రిగారు చెబుతూ వచ్చారు. కాబట్టి, దానిని ఏ ప్రాతిపదిక మీద మార్చడానికి అవకాశం ఉంటుంది. అసలు ఎట్లా? ఎందుకంటే చాలా క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే తప్ప, ఆవిధంగా ఉట్టిగానే మేము మారుస్తామనే మాట ఉండరాదు. ఇది చాలా విలువలతో కూడుకున్నటువంటి విషయం. చాలా క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తరువాతనే ఆ ప్రతిపాదన ఉండాలి తప్ప, లేకపోతే చాలా మార్పులు వచ్చేటటువంటి అవకాశం ఉంటుంది. అందుకొరకు దానిమీద స్పష్టత ఇవ్వాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, అధ్యయనం చేసిన తరువాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అధ్యయనం చేయడానికే లా డిపార్టుమెంట్‌ను, అడ్వకేట్ జనరల్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు సంప్రదించి సాధ్యాసాధ్యాలు, అడ్వాంటేజెస్ అండ్ డిసడ్వాంటేజెస్, రిక్రూట్‌మెంట్‌లో తెలంగాణ విద్యార్థులను ప్రొటెక్ట్ చేసుకునే విధానం ఎట్లా ఉందో, ప్రత్యేకించి ఇప్పుడు మనం రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్స్ ఇస్తున్నాము. దానికి సంబంధించి, మిగతా అన్నీ కూడా ఎగ్జామిన్ చేయండని చెప్పారు. పరిపూర్ణమైన అధ్యయనం చేసిన తరువాత మాత్రమే మనం ఒక నిర్ణయం తీసుకోడానికి అవకాశం ఉంటుంది.

ఏ.పి. రీఆర్గనైజేషన్ యాక్ట్‌కు సంబంధించి, ఏ.పి. రీఆర్గనైజేషన్ యాక్ట్-2014లో అడ్మిషన్స్‌కి సంబంధించి 10 సంవత్సరాల వరకు కూడా ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ వారికి కూడా వెసులుబాటు కల్పించండనే ఒక ప్రొవిజన్ కూడా ఉన్నది. కాబట్టి, ఇప్పటికిప్పుడు అడ్మిషన్స్‌లో మనం చేంజెస్ తీసుకురావడానికి ఆ యాక్ట్ ప్రకారం వీలు కాదు. కానీ, రిక్రూట్‌మెంట్‌లో ఈ నేటివిటీ విషయాన్ని డిఫైన్ చేయడానికి అధ్యయనం జరుగుతున్నది. ఆ అధ్యయనం జరిగిన తరువాత మాత్రమే, అందరి ఆమోదం మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుతుందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అనుసూచిత కులాల అభివృద్ధి కోసం నిధుల వినియోగం

ప్రశ్న నెం. 2214(121) సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీమతి ఆకుల లలిత, శ్రీ టి. సంతోష్ కుమార్, ఎంఎల్‌సి.లు:- గౌరవనీయులైన ఇంధన, షెడ్యూల్డు కులాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ)రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) 2016-17 సంవత్సరంలో రూ.322.16 కోట్లకు గాను రూ.210 కోట్ల మొత్తాన్ని వాపసు చేసినందున, దాదాపు 17 వేల మంది ఎస్‌సి విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని నిరాకరించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, దానికి గల కారణాలేమిటి;

(ఈ)-ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఇంధన, షెడ్యూల్డు కులాల శాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్ రెడ్డి):- (అ)లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

గౌరవ సభ్యులు అడిగినటువంటి రెండవ ప్రశ్నలో కొంత యాంబిగ్విటీ ఉంది. అది ఎకానమిక్ సపోర్ట్ స్కీమ్ గురించా? కార్పొరేషన్‌దా? విద్యార్థులకు సంబంధించా అనేదాంట్లో కొంత యాంబిగ్విటీ ఉంది. వారు అడిగింది ఎస్సీ కార్పొరేషన్ గురించి గానీ, ఎకానమిక్ సపోర్ట్ స్కీమ్ క్రింద లోన్స్‌కి సంబంధించి అయితే నా దగ్గర సమాధానం కూడా ఉంది. వారు క్లారిటీ ఇస్తే నేను దానికి సమాధానం తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నాను.

10.20 ఉ. **శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తమ సమాధానంలో లేదండీ అని చెప్పడం జరిగింది. నా దగ్గర ఉన్న సమాచారం మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్‌లో 16 శాతం దళిత సోదరులే ఉన్నారు. కాబట్టి ఈ ప్రశ్న ద్వారా సమాధానం కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం 2017-18 సంవత్సరానికి రూ.14,975.13 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ప్రస్తుత అక్టోబరు నెల వరకు చూసుకున్నట్లయితే రూ. 4,971.6 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. ఈ పథకంలో అన్నీ ఉన్నాయి. ఎస్సీల సంక్షేమం కొరకు ఉద్దేశించిన కార్యక్రమంలో వ్యవసాయానికి సంబంధించిన భూములు, ఇళ్లు మొదలైనవి ఉన్నాయి. తెలంగాణ వచ్చిన మూడు సంవత్సరాలలో మూడు ఎకరాల భూమిని ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, ఇప్పటివరకు కేవలం 3,741 మంది లబ్ధిదారులకే ఇవ్వడం జరిగింది.

ఈ సంవత్సరం 10,000 మందికి భూములు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకుంటే, కేవలం 2,000 లబ్ధిదారులకే ఇవ్వడం జరిగింది. అలాగే హౌజింగ్ విషయంలో 2014 సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఆన్‌లైన్ ద్వారా 4,86,000 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఎస్సీ, ఎస్టీల నుండి దరఖాస్తులు 30 శాతం నుండి 40 శాతం వరకు వచ్చాయి.

ఈరోజు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ పథకాన్ని ప్రవేశపెట్టింది. అంతకుముందు వారు ఇచ్చిన సమాధానంలో 10,000 ఇళ్లు కట్టిస్తామని టార్గెట్ పెట్టుకుంటే, ఇప్పటికే 900 ఇళ్లు ఇచ్చామని, దాదాపు పూర్తి అవడానికి వచ్చిందని అంటున్నారు. ఈ డబుల్ బెడ్‌రూమ్ పథకం క్రింద ఈ మూడున్నర సంవత్సరాలలో ఇప్పటివరకు ఎన్ని ఇళ్లు ఇచ్చారు?

అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ క్రింద 5,440 మందికి శిక్షణ ఇవ్వడానికి టార్గెట్ పెట్టుకోగా, ఇంత వరకు 1,421 మందికి మాత్రమే ఇచ్చారు. అంటే 25 శాతం కూడా ఇవ్వలేదు. 80 శాతం సబ్సిడీ బ్యాంకర్స్ లోన్ విషయంలో 25,453 మందికి ఇవ్వాలని టార్గెట్ పెట్టుకోగా, మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 5,085 మందికి మాత్రమే లోన్ మంజూరు చేశారు, ఇంకా 20,000 షార్ట్ ఫాల్ ఉంది.

There are Rs.229 Crores dues pending for the SC students under fee re-imbursement. ప్రశ్నలో ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ బదులు వేరే ప్రశ్న వచ్చింది. దళితులకు ఇంకా రూ.229 కోట్లు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ బాకీ ఉన్నట్లుగా చెబుతున్నారు. అది ఎంత అనేది కరెక్టు ఫిగర్ చెప్పినట్లయితే బాగుంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే హౌజ్‌లో మాట్లాడుతూ, ఎస్సీ సబ్‌ప్లాన్‌లో ఫండ్స్ ఎంత వరకు పెట్టుకున్నాము, అది ఏ శాఖకు ఎంత అలకేషన్ అయింది, ఆ మొత్తం పూర్తిగా ఖర్చు అయిందా, లేదా అనే విషయాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామని చెప్పారు. పాత సబ్‌ప్లాన్‌లో మార్పులు తీసుకువచ్చి, వాటి వివరాలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి సభ్యులకు ఇస్తామని చెప్పడం జరిగింది. అందుకు అందరం స్వాగతించాము. కానీ, గౌరవ ముఖ్యమంత్రిగారి మీటింగ్ ఎప్పుడు జరిగింది? ఆరు మాసాల బడ్జెట్ అయిపోయింది కాబట్టి, డిపార్టుమెంట్ వైజ్‌గా ఈ మూడున్నర సంవత్సరాలలో దళితుల కోసం ఎంత వరకు ఖర్చు పెట్టారు? ఆ వివరాలను ఇవ్వవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, క్యారీ ఫార్వర్డ్ గురించి కూడా స్పష్టమైన హామీ కావాలి. రూ.14,975.13 కోట్ల బడ్జెట్‌లో ఈ సంవత్సరం ఖర్చు కాకుంటే, క్యారీ ఫార్వర్డ్ చేస్తామని చెప్పారు. దానిని ప్రభుత్వం అమలు చేస్తుందా? దయచేసి తెలుపవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజక వర్గం):–** అధ్యక్షా, గౌరవ ఎల్‌ఓపి గారు చెప్పినట్లు, 2011 జనాభా లెక్కల ప్రకారం 54,08,800 మంది ఎస్సీల సంక్షేమం కొరకు తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన ప్రశ్న అధ్యక్షా. రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యన తీసుకొచ్చిన యాక్ట్ ప్రకారం 15.45 శాతం బడ్జెట్ తప్పనిసరిగా ఖర్చు చేయాలని పేర్కొన్నటువంటి నేపథ్యం. ఇప్పటి వరకు ఆ మ్యాన్‌డేటరి మెకానిజంలో స్పెండ్ చేసే దిశలో తీసుకుంటున్న చర్యలేమిటి? కొన్ని జిల్లాలకు ఒక్క రూపాయి కూడా శాంక్షన్ చేయలేదు. ఎస్సీ డెవలప్‌మెంట్, ఎస్సీ కార్పోరేషన్, సోషల్ వెల్ఫేర్ విభాగం... ఇవన్నీ మెర్జ్ అయిన నేపథ్యంలో ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఈ వర్గానికి సంబంధించి సమస్యలను పరిష్కరించడానికి, చట్టభద్రతను కల్పిస్తూ ఒక కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్‌గా ఎస్సీ కమిషన్‌ను ఎప్పటి లోగా ఏర్పాటు చేస్తారని తమరి ద్వారా అడుగుతున్నాను.

ఇవ్వాళ ఎస్సీ యువతకు శిక్షణతో పాటు ఎయిర్ హోస్టెస్, హౌజ్ కీపింగ్, సాఫ్ట్‌వేర్, ఎలక్ట్రానిక్ వంటి రంగాలలో ఉపాధి కొరకు 2017-18 బడ్జెట్‌లోనే 10,000 మందికి ఉద్యోగాలు ఇచ్చే విధంగా టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంత బడ్జెట్ కేటాయించారనేది తెలుపవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా కొత్తగా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఎస్సీ వర్గాలకు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఈ-పాస్ వెబ్‌సైట్ నుండి జిల్లా సంక్షేమ అధికారి ద్వారా ఈ యొక్క స్కాలర్‌షిప్స్ ఇచ్చారు. దానికి ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు? దీని గురించి సరైన ప్రచారం జరిగిందా?

అలాగే ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తోంది. ఈ మధ్యన గురుకుల పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టారు. కానీ, స్కూల్‌లో నీది ఏ కులం అని లెక్కలు వేస్తున్నారు. ఈరోజు చిన్నారులకు ఆ వయసులో కులాలకు లెక్కలు వేసే పరిస్థితి ఉంది. అయ్యో, నేను తక్కువ కులం నుంచి వచ్చానే అని పిల్లలు అనుకుంటారు. కాబట్టి దయచేసి అలా చేయకుండి. స్కూల్‌లో ఎలాగూ డేటా ఉంటుంది. ఎప్పటి లోపు దానిని పరిసమాప్తి చేస్తారు, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? తెలియజేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** అధ్యక్షా, నేను అందుకే స్పష్టంగా అడిగాను. కొంత వరకు క్వశ్చన్‌లో విద్యార్థులకు సంబంధించి అనే మాట రాశారు. ఏ పథకంలో ఎక్కడ నష్ట పరిహారం అనే విషయాన్ని స్పష్టంగా అడిగితే సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ సంవత్సరం ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంటుకు సంబంధించి, పెట్టిన ఖర్చు మీద గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మరియు ఎల్‌ఓపి గారు అడిగారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.14,375.13 కోట్లు ఎస్సీ సంక్షేమం కొరకు ఖర్చు పెట్టాలని టార్గెట్ పెట్టుకుంటే, రూ.4,000 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని వారు చెప్పారు. రూ.4,000 కోట్లు కాదు, 28.10.2017 నాటికి రూ.5,683 కోట్లు ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ ద్వారా ఖర్చు పెట్టడం జరిగిందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఎస్సీ డెవలప్‌మెంట్ కొరకు ప్రత్యేకించి ఆయా వర్గాలకు సమాజంలో ఉన్న పరిస్థితి ఏమిటనేది అందరికి తెలుసు. కులాల వారీగా లెక్కలకు సంబంధించి గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి అడిగారు. స్కాలర్‌షిప్స్ ఇచ్చేటప్పుడు లేదా ఇతర పథకాలు ఇచ్చేటప్పుడు, సర్టిఫికెట్స్ అన్నీ చూసుకొని ఆ లెక్కల ప్రకారమే ఇవ్వాల్సి వస్తుంది. దాంట్లో భాగంగానే లెక్కల్లోకి తీసుకుంటారు తప్ప, అంతకుమించి వేరే రకమైన చర్యలు ఎక్కడా కూడా లేవు అధ్యక్షా. ప్రత్యేకంగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత వేరే రకంగా దళితులను నిలబెట్టి, లెక్క కడుతున్నారని వారు అంటున్నారు. అటువంటిది ఏమి లేదు. రెగ్యులర్ ప్రాసెస్ ప్రకారమే జరుగుతున్నది.

స్కిల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి కూడా గౌరవ సభ్యులు అడిగారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో ఇప్పటి వరకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ వంటి కార్యక్రమాలలో ప్రభుత్వం మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. వారికి ఫీజు కూడా రూ.24,000/- మరియు రూ.13,500/-లుగా నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా NAC ద్వారా Finishing School Training Programme for Civil Engineering Graduates అనేది ఫస్ట్ బ్యాచ్, సెకండ్ బ్యాచ్ రెండూ కూడా తీసుకోవడం జరిగింది. మొదటి బ్యాచ్‌లో 27 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. దాంట్లో 23 మంది ఇప్పటికే ప్లేస్‌మెంట్స్ కూడా పొందిన విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 24 మందితో మరొక బ్యాచ్ కంటిన్యూ అవుతోంది.

అదే విధంగా అపోలో మెడి–స్కిల్స్ వారి ద్వారా అడ్వాన్స్‌డ్ కార్డియాలజీ కేర్ టెక్నీషియన్, అడ్వాన్స్‌డ్ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ కోర్సులకు సంబంధించి కూడా సంవత్సరం ప్రోగ్రామ్ ఉంది. అడ్వాన్స్‌డ్ కార్డియాలజీ కేర్ టెక్నీషియన్ ప్రోగ్రామ్ 19 మందికి, అడ్వాన్స్‌డ్ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ ప్రోగ్రామ్ 7 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. అపోలో మెడి–స్కిల్స్ ద్వారా జనరల్ డ్యూటీ అసిస్టెంట్, హోం హెల్త్ ఎయిడ్స్, డెంటల్ అసిస్టెంట్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్... వీటికి సంబంధించిన కోర్సులు కూడా దాదాపు రూ.48,000/–ల ఖర్చుతో ఒక్కొక్కరికి మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. త్వరలోనే దానిని ప్రారంభించబోతున్నాం.

అదే విధంగా National Institute of Tourism and Hospitality Management ద్వారా House Keeping, Laundry Training Programme, Food and Beverages Services, Bakery Services, Chef Training Programme, Panchakarma Ayurvedic Spa, Air Hostess or Flight Stewards కి సంబంధించిన మూడు నెలల కోర్సులు, ఆరు నెలల కోర్సులకు సంబంధించి మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమం ఈ నెల చివరిలో ప్రారంభమవుతుందని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా Electronic Corporation of Kerala వారిది కూడా మంచి పేరున్న ప్రభుత్వ సంస్థ. దీనిద్వారా I.T. hardware electronics and network courses, embedded software related courses, electronic oriented courses, energy sector related courses and other job related courses. ఇవన్నీ 45 రోజుల కోర్సులు. వీటికి 444 దరఖాస్తులు రావడం జరిగింది. ఈ నెల చివరిలో వాటిని ప్రారంభించడం జరుగుతుంది.

అలాగే National Institute of Medium and Small Enterprises ద్వారా కూడా డిటిపి, వెబ్ డిజైనింగ్, ఎలక్ట్రీషియన్, సేల్స్ అండ్ మార్కెటింగ్, ప్లంబింగ్, సెక్యూరిటీ గార్డ్స్‌కి సంబంధించిన 40 రోజుల శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. సమాజంలో గౌరవంగా బ్రతికే విధంగా, వీటిని ఏర్పాటు చేయాలని గౌరవ సభ్యులు చెప్పారు. అందుకే ఇవ్వాళ పాత పద్ధతుల్లో గతంలో వారు చేసిన వాటికి మాత్రమే ఇస్తున్నాం అనేది కాకుండా ఎవరికి ఇష్టమైన పద్ధతుల్లో వారు పని చేసుకోవడానికి కావలసిన పద్ధతుల్లో, చదువుకున్న చదువులకు అనుబంధంగా ఉండే పద్ధతుల్లో శిక్షణనివ్వడం జరుగుతోంది. సమాజంలో మారుతున్న అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని, ఎక్కడైతే వారికి ఎక్కువగా ప్లేస్‌మెంట్ దొరికే అవకాశముందో, వాటన్నింటిని గుర్తించి, దరఖాస్తులను ఆన్‌లైన్ విధానం ద్వారా స్వీకరించి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా హౌజింగ్ మరియు ఇతర విషయాలకు సంబంధించి గౌరవ సభ్యులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు లేవనెత్తారు. దానికి సంబంధించి సమాచారం ప్రస్తుతానికి అందుబాటులో లేదు. మరోసారి లఘు చర్చకు తమరు అవకాశం ఇచ్చినా, వారు కోరినా దానిమీద చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మరో రూపంలో ప్రశ్నను తీసుకొస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నలలో ఒక్క దానికే గౌరవ మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ఎస్సీ డెవలప్‌మెంట్ స్కీమ్‌లోనే 3 ఎకరాల భూమిని ఇవ్వాలని ఉన్నది. అలాగే హౌజింగ్ చాలా ముఖ్యమైనది. రెండవది – ప్రభుత్వం సబ్‌ప్లాన్‌లో మంజూరు చేసిన దానికి ఇప్పటి వరకు ఎన్ని సార్లు రెవ్యూ అయింది? గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రెవ్యూ చేయాలని మ్యాన్‌డేట్‌గా పెట్టుకున్నారు. ఆరు మాసాలకు ఒకసారి సభ్యులకు సమాచారం ఇస్తామన్నారు. ఎప్పటి వరకు మాకు ఆ సమాచారం ఇస్తారు? ఆ తేదీ తెలియజేస్తే బాగుంటుంది. సమయానికి పరిశ్రమల శాఖ మంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు.

The Industrial Units established by the SCs were not released incentives/subsidies. రూ.235 కోట్ల ఇన్సెంటివ్‌లు విడుదల చేయనందుకు, ఆ యూనిట్లు కూడా సిక్ అయిపోయినాయి. ఎందుకంటే, పరిశ్రమలు అభివృద్ధి కావాలని మంచి పథకం పెట్టారు. కానీ, ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. షార్ట్ డిస్కషన్ కాబట్టి గౌరవ మంత్రిగారే ఒప్పుకున్నారు. ఈ రెండు సమాధానాలు తెలియజేసీ, ఎస్సీ సబ్‌ప్లాన్‌లో క్యారీఫార్‌వర్డ్, గౌరవ ముఖ్యమంత్రిగారి రెవ్యూ, అలాగే హౌస్‌లో మాకు ఇచ్చిన హామీ ప్రకారం నివేదిక ఎప్పుడు సమర్పిస్తారు? శాఖల వారీగా ఖర్చు చేసిన బడ్జెట్ వివరాలు కూడా అందజేయవలసిందిగా

కోరుతున్నాను. ఈ సబ్జెక్టు గురించి వీలైనంత తొందరలో లఘు చర్చకు వస్తే సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని గౌరవ మంత్రిగారే చెప్పారు. తమరు కూడా దళితుల గురించి సానుభూతిగా ఉన్నారు కాబట్టి లఘు చర్చలో ఈ అంశాన్ని తీసుకుంటారని అనుకుంటున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:** అధ్యక్షా, లఘు చర్చలో ఈ సబ్జెక్టు తీసుకొచ్చినట్లయితే అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని నేను ముందే తెలియజేయడం జరిగింది. సబ్‌ప్లాన్‌కు సంబంధించి స్పెషల్ డెవలప్‌మెంట్ యాక్ట్ వచ్చిన తరువాత రూల్స్ కూడా ఈ మధ్యనే ఫ్రేమ్ చేయడం జరిగింది. రూల్స్ ఫ్రేమ్ అయిన తరువాత మొదటి సమావేశం గత పది రోజుల క్రితమే నిర్వహించడం జరిగింది. దానికి సంబంధించి, అన్ని శాఖలతో రెవ్యూ తీసుకొని, ఏ, ఏ శాఖలలో ఎంత వరకు నిధులు ఖర్చు అయినవి, ఇంకా ఎంత ఖర్చు పెట్టవలసి ఉందనేది, మొత్తం వివరాలు సేకరించాము. దాని ప్రకారం రూ.5,663 కోట్లు ఇప్పటి వరకు ఖర్చు చేయడం జరిగిందని తమరికి చెప్పడం జరిగింది.

అదేవిధంగా హౌసింగ్ సంబంధించి, గతంలో లాగా ప్రత్యేకంగా కట్టడం లేదు. మొత్తం ఇళ్లు కడుతూ, ఆ ఇళ్లల్లో ఎస్సీ లబ్ధిదారులకు సంబంధించి కూడా ఇళ్లను కేటాయించడం జరుగుతుంది. దానికి సంబంధించిన వివరాలను తప్పకుండా లఘు చర్చలో ఇస్తానని, గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే పరిశ్రమలకు సంబంధించి గౌరవ సభ్యులు అడిగారు. గత ఏప్రిల్ 14 నాడు ప్రభుత్వం రూ.100 కోట్లు ఒకే రోజు విడుదల చేయడం జరిగింది. ఎస్సీ డెవలప్‌మెంట్‌కి కేటాయించిన నిధులు కూడా వారు లేవనెత్తారు. క్యారీఫార్వర్డ్ అనే పదం దాంట్లో వాడరాదనే విషయం మనందరికీ తెలుసు. కాబట్టి, ఏదైనా సంవత్సరంలో ఖర్చు పెట్టవలసిన దానికంటే, ఆ సంవత్సరం మొత్తం బడ్జెట్‌లో జరిగిన ఖర్చులకు సరిపోయే పద్ధతుల్లో, ఆయా అనుసూచిత వర్గాలకు పెట్టవలసిన ఖర్చు విషయంలో, ఏ మాత్రం ఒక్క రూపాయి తక్కువ ఖర్చు పెట్టినా మళ్లీ పై వచ్చే సంవత్సరంలో దానిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చట్టంలోనే చెప్పడం జరిగింది. తప్పకుండా ఎట్టి పరిస్థితుల్లోను అటువంటి జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ, అసలు అటువంటి పరిస్థితే రాదని, ఆయా వర్గాలకు పెట్టవలసిన ఖర్చు కంటే, ఎక్కువగానే మా ప్రభుత్వం ఖర్చు పెడుతుందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, 2016-17 సంవత్సరంలో ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి క్రింద ఇచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగాను. కొన్ని జిల్లాల్లో ఒక్క రూపాయి కూడా శాంక్షన్ చేయలేదు. ఈ విషయంలో అధికారుల మీద తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి, అనే విషయాన్ని అడిగాను. ఎస్సీ కమిషన్ గురించి అడిగాను. మిగిలిన అనేక అంశాలు ఉన్నాయి. వాటి గురించి లఘు చర్చలో మాట్లాడుతాను. స్పెసిఫిక్‌గా అడిగిన వాటికి కూడా రిప్లై రాకపోతే చాలా శోచనీయం.

10.40 ఉ. **శ్రీ జి. జగదీష్ రెడ్డి:-** అధ్యక్షా, 2016-17వ సంవత్సరంలో 26,731 లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. దానిలో 17,276 మందికి శాంక్షన్స్ ఇవ్వడం జరిగింది. 9,948 మందికి రూ.120 కోట్ల సబ్సిడీ కూడా ఇవ్వడం జరిగింది. మిగతా వారికి కూడా ఇస్తున్నాము. ఇంకా 7,331 మందికి ఇవ్వవలసి ఉంది. సెలక్ట్ చేయబడిన ప్రతి ఒక్కరికి కూడా ఇస్తాము. వారికి కూడా తెలుసు పిడీ అకౌంట్‌లో దానికి సంబంధించిన అమౌంట్ ఉంది. రెండు సంవత్సరాల వరకు continueగా ఇచ్చే అవకాశం కూడా ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన టార్గెట్ ప్రకారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

గత మూడు సంవత్సరాలలో ఎస్సీ కార్పొరేషన్‌కు మేము రూ.1649 కోట్లను వివిధ పథకాల ద్వారా అందజేయడం జరిగింది. అదే విధంగా డైరెక్టర్ ఆఫ్ ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ ద్వారా రూ.3129.73 కోట్లు, సోషల్‌వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ద్వారా రూ.1,934 కోట్లు మొత్తం ఈ మూడు సంవత్సరాల కాలంలో రూ. 6,713 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరిగింది.

(అంతరాయం)

వారు ఎన్ని లెక్కలు అడిగినా చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. 2011వ సంవత్సరం నుండి ఉన్న లెక్కలను చెప్పమన్నా చెబుతాను. మళ్లీ పాతవి ఎందుకు అంటారని నేను చెప్పడం లేదు. ఎస్సీ కమిషన్‌ను కూడా తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

## వికారాబాద్ జిల్లా, తాండూర్ వద్ద కంది పరిశోధన సంస్థ

ప్రశ్న నెం . 2146 (23) శ్రీ పట్నం నరేందర్ రెడ్డి,ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తాండూరు, కొడంగల్ నియోజక వర్గాలలో పెద్ద ఎత్తున కందులు సాగుచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, వికారాబాదు జిల్లాలోని తాండూరు వద్ద కందుల పరిశోధనా సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి? దానిని ఏర్పాటు చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) కొత్త ప్రతిపాదన ఏదీలేదు. కానీ, వికారాబాదు జిల్లా, తాండూరు వద్ద 1989 సంవత్సరంలో వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడమయింది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ పట్నం నరేందర్ రెడ్డి (స్థానిక సంస్థలు - రంగారెడ్డి):-** అధ్యక్షా, తాండూరు, కొడంగల్ ప్రాంతంలో వర్షాధారమైన పంట కంది పంట. అక్కడ ఉన్న రైతులు ప్రధానంగా పండించే పంట కంది. ఈ సంవత్సరం కంది పంట తాండూరులో 48,000 ఎకరాలు, కొడంగల్‌లో 30,000 ఎకరాలు, వికారాబాదు జిల్లాలో లక్ష ఎకరాల్లో కంది పంటను రైతులు సాగుచేస్తున్నారు. అక్కడ ఉన్నటువంటి కందికి భారతదేశం మొత్తానికి పేరు ఉంది. ఢిల్లీ, బొంబాయి, లక్నో లాంటి రాష్ట్రాలలో కూడా తాండూరు కందికి మంచి పేరు ఉంది. అక్కడ ఉన్న రైతులు దేశీయ, స్థానిక విత్తనాలు వాడటం వలన కందిపంటకు గుంటు తెగులు, ఆకుపచ్చ తెగులు వచ్చి పంట పండే సమయానికి కంది అంతా పాడైపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాబట్టి తమరి ద్వారా కోరేదేమంటే అక్కడ ఉన్న రైతులకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి వారికి నైపుణ్యం పెంచాలని మరియు వారికి లోన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి కంది పంట బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

వ్యవసాయ శాఖ ద్వారా గత సంవత్సరంలో ఆశా విత్తనాలను రైతులకు సరఫరా చేశారు. అక్కడ ఒక ఎకరా బ్రీడర్ సీడు ఇస్తే అవి వచ్చే సంవత్సరానికి ఎన్ని ఎకరాలకు సీడ్ సరఫరా అవుతుందో ఆ వివరాలను కూడా మంత్రిగారు తెలపాలని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలోనే ఇక్రిశాట్ అనే సంస్థ ఉన్నది. నీటి ఆధారం లేనటువంటి పంటలపై పరిశోధన చేసి దానిలో రైతులకు శిక్షణ ఇచ్చి, ఆ శిక్షణ ద్వారా తాండూరు, కొడంగల్ ప్రాంతంలో కంది పంటను పండించినట్లైతే బాగుంటుందని వారే రైతులను ప్రోత్సహించారు. దానికి అనుగుణంగా కొడంగల్, తాండూరులో నభూతో నభవిష్యత్ అనేటట్లుగా పంట పండింది. గత సంవత్సరం వాతావరణం అనుకూలించడం వలన అత్యధికమైన దిగుబడి వచ్చింది. ఆ దిగుబడికి అనుగుణ్యంగా ఆ ప్రాంతంలో కందుల పరిశోధన సంస్థను ఏర్పాటు చేయాలనే డిమాండ్ రైతులలో వస్తోంది. కానీ మంత్రిగారు అటువంటి ప్రతిపాదన లేదు అన్నారు. 1980వ సంవత్సరంలో వ్యవసాయ పరిశోధన సంస్థను ఏర్పాటు చేశాము అనేటటువంటి మాట చెప్పినారు. అక్కడ కంది పంట ఎక్కువగా పండుతుంది కాబట్టి, ఆ వ్యవసాయ పరిశోధన సంస్థలో దీని మీద ఏమన్నా పరిశోధన జరుగుతుందా? అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**డా. వల్లా రాజేశ్వర్ రెడ్డి:-** అధ్యక్షా, గత సంవత్సరం తెలంగాణలో ఎక్కువగా పండిన పంట కంది అని రిపోర్ట్ అయినది. మహారాష్ట్ర తరువాత మన దగ్గరనే ఒక్క గింజ కూడా రైతుల దగ్గర లేకుండా మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర రైతులకు అందిందని చెప్పారు. వాటికి సంబంధించిన వివరాలు ఉన్నాయా? గత సంవత్సరం పండిన పంట ఎంత? మొత్తం మనం ప్రొక్యూర్ చేశామన్నది వాస్తవమేనా?

గత సంవత్సరం తాండూరు, కొడంగల్‌లో కంది పంట ఎక్కువగా పండింది. మార్కెట్‌లలో ఇబ్బంది జరిగింది. కాబట్టి కొడంగల్, కొసిగి రెండింటిని కూడా మార్కెట్ చేయాలని రైతులు కోరుతున్నారు. గత పాలకులు, ప్రస్తుతం ఉన్న వారు కూడా పట్టించుకోవడం లేదని అంటున్నారు. కాబట్టి కందిని ప్రొక్యూర్ చేయడానికి కొడంగల్ మార్కెట్‌ను రెండుగా విభజించే అవకాశం ఉందా? తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసనసభ నియోజకవర్గం):-** అధ్యక్షా, కంది పరిశోధనా కేంద్రాన్ని తాండూరులో స్థాపించాలని వ్యవసాయ మంత్రి సహకారంతో మా జిల్లా మంత్రి శ్రీ పి. మహేందర్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వానికి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దాని తరువాత ఈ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగాని, మన రాష్ట్ర ప్రభుత్వం గాని, వీటిని ఇప్పటి వరకు పర్స్యూ చేశారా? లేదా? ఒకవేళ పర్స్యూ చేస్తే దానికి సమాధానం ఏం వచ్చింది? అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్):-** అధ్యక్షా, తాండూరు కందిపప్పు ఎంత ప్రాముఖ్యత గలిగిందో జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్, మంత్రిగారి జిల్లాలోని జుక్కల్‌లో కూడా కందిపప్పు ఎక్కువగా పండుతుంది. అక్కడ వర్షపాతం చాలా తక్కువగా ఉంటుంది. సభ్యులు శ్రీ పట్నం నరేందర్ రెడ్డిగారు అన్నట్లు తప్పకుండా దానికి ఒక బోర్డు లేకుంటే దళారులు మోసం చేస్తారు.

మా దగ్గర వ్యవసాయం చాలా తక్కువ. అందుగురించి బోర్డును ఏర్పాటు చేసి ఒక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. విత్తనాలు తయారు చేసే కందులు అక్కడ నుండి వస్తాయి. అంతటి ప్రాముఖ్యత గల ప్రాంతం ఇది. కాబట్టి కంది బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజక వర్గం):-** అధ్యక్షా, సోదరులు శ్రీ పట్నం నరేందర్ రెడ్డిగారు కొడంగల్ ప్రాంతంలో కంది పరిశోధన సంస్థను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రధానంగా జనగామ జిల్లా శాశ్వత కరువు ప్రాంతం. అక్కడ మెట్ట పంట అయినటువంటి కంది బాగా పండుతుంది. గత రెండు సంవత్సరాల నుండి గోదావరి నదీ జలాల ద్వారా కంది పెద్ద ఎత్తున పండుతుంది. కాబట్టి జనగామ కేంద్రంగా ఒక కంది పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** అధ్యక్షా, శ్రీ పట్నం నరేందర్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా - కంది పరిశోధన కేంద్రాలు వరంగల్, తాండూరు, పాలెంలో ఉన్నాయి. ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటికే 11 రకాల వంగడాలను విడుదల చేశాము. అందులో కంది ఎక్కువగా పండే ప్రాంతమైన వికారాబాద్, తాండూరులో దాదాపు 50,000 ఎకరాల కందిని వేయడం జరుగుతోంది. కొడంగల్ ప్రాంతంలో 65 వేల నుండి 70 వేల ఎకరాల వరకు వేస్తారు. తాండూరు పరిశోధనా కేంద్రం ద్వారా రెండు రకాల వంగడాలను విడుదల చేయడం జరిగింది. 2012వ సంవత్సరంలో RGT 1 తెల్ల కంది, 2015వ సంవత్సరంలో TDRG 4 హనుమా ఎర్రకంది అనే రెండు రకాల మంచి దిగుబడి ఇచ్చే వంగడాలను విడుదల చేయడం జరిగింది. హెక్టారుకు 21 నుండి 30 క్వింటాళ్లు ఇచ్చే వంగడాలు.

వీటితోపాటు వారు కంది బోర్డు గురించి అడిగారు. ఈ ప్రతిపాదనను కేంద్రప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది. విత్తనాలు అత్యధికంగా రెండింతలు వచ్చేవి కంది విత్తనాలు. బ్రీడర్ సీడును ఒక ఎకరంలో పంట వేస్తే 5 క్వింటాళ్ల సీడ్ వస్తుంది. ఈ 5 క్వింటాళ్ళ ఫౌండేషన్ సీడ్‌ను సర్టిఫైడ్ సీడ్‌గా మార్చడానికి 125 ఎకరాలల్లో వేసుకోవచ్చు. అత్యధికంగా 125 ఎకరాలలో పండిన పంట 625 క్వింటాళ్ళు. రైతులకు 15,625 ఎకరాలకు ఇవ్వవచ్చు. అంటే ఒక్క ఎకరం బ్రీడర్ సీడ్ ద్వారా రైతులకు దాదాపు 15,625 ఎకరాలకు ఈ సీడ్ ఇవ్వడానికి అవకాశం ఉంది.

అదే విధంగా డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా - గత సంవత్సరం పది లక్షల కంటే ఎక్కువ ఎకరాలలో ఈ పంట వేశారు. దీనిని కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది లేకుండా చేశాం. ఈ సంవత్సరం కంది 6 లక్షల 25 ఎకరాలలో పంట వేశారు.

ముఖ్యంగా ఈ ప్రాంతంలో కంది పరిశోధన కేంద్రంలోనే సీడ్ చెయిన్ కార్యక్రమం క్రింద ఒక ప్రాసెస్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాము. దాని కోసం రూ. 13 లక్షలు ఖర్చు పెడుతున్నాం. అదే విధంగా దాదాపు రూ. 20 లక్షలు ఖర్చు పెట్టి గోడౌన్‌ను కడుతున్నాం. అంటే అక్కడ పరిశోధన కేంద్రం, ప్రాసెస్ యూనిట్, గోడౌన్లు మూడు ఒకేచోట ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నాం. ఈ విధంగా సీడ్ ప్రాసెస్ దానిలో రైతాంగానికి ఎక్కువ దిగుబడి ఇచ్చే వంగడాలు ఇవి. తెలంగాణ రాష్ట్రంలో హనుమా అనే కంది విత్తనాలు ఎండు తెగులును తట్టుకుంటాయి. కొడంగల్‌లో ఉన్న మార్కెట్ కమిటీ గురించి అడిగారు. ఆ ప్రతిపాదనను కూడా పరిశీలన కోసం పంపిస్తామని తెలియజేస్తున్నాము.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు వరంగల్‌లో ఒక పరిశోధన కేంద్రం ఉంది. ఇప్పటికే వారు నాలుగు రకాల వంగడాలను విడుదల చేశారు. శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు 1998 నుండి తాండూరులో పరిశోధన కేంద్రం పనిచేస్తుంది. బోర్డు గురించి అడిగారు ఆ ప్రతిపాదనను కేంద్రానికి పంపించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. తాండూరు, వికారాబాద్ ప్రాంతాలలో ఎక్కువ మొత్తంలో రైతులకు సహాయం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:-** ప్రశ్న నెం. 2308 మరియు 2326 సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడం జరిగింది. ప్రశ్న నెం.2280.

**జి.హెచ్.ఎం.సి, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్. మరియు ఎస్.బి. మొదలగు వాటికి బడ్జెట్ నిధుల విడుదల**

ప్రశ్న నెం. 2280 (26) శ్రీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన సమాచార, సాంకేతిక మరియు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి గారు ఈ క్రింది విషయాలను తెలియజేస్తారా:

(అ) అభివృద్ధి పనులను చేపట్టడానికి గాను జి.హెచ్.ఎం.సి, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్. మరియు ఎస్.బి. మరియు క్యూ. క్యూ.ఎస్.యు.డి.ఎ.లకు భారీ బడ్జెట్ కేటాయింపులు చేయాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, 2014 -15, 2015 -16, 2016 -17 మరియు 2017 -18 సంవత్సరాలలో మంజూరైన,కేటాయించిన, విడుదలయిన మరియు ఖర్చు చేసిన మొత్తాల వివరములు;

(ఇ) సదరు సంస్థలకు కేటాయించిన బడ్జెట్ నిధులను ప్రభుత్వం విడుదల చేయడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుకు గల కారణాలు ఏమి?

గౌరవనీయులైన సమాచార, సాంకేతిక మరియు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి:-(శ్రీ కె. తారక రామారావు) (అ) అవునండి.

(ఆ) వివరణను అనుబంధ రూపంలో సభా సమక్షంలో ఉంచడమైనది.

ప్రశ్న నెం. 2280లోని (బి) ఖండానికి సమాధానంగా సభా సమక్షంలో వుంచే వివరణ

జీహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యుఎస్ & ఎస్‌బి మరియు క్యూక్యూఎస్‌యుడిఎలకు 2014-15 నుండి 2017-18 సంవత్సరాల కోసం బడ్జెటు కేటాయింపులు, మంజూరు చేసిన, విడుదల చేసిన, ఖర్చు చేసిన వివరాలు.

| వరుస సంఖ్య | ఆర్థిక సంవత్సరం | బడ్జెటు కేటాయింపు | మంజూరు | విడుదలలు | వ్యయం |
|---|---|---|---|---|---|
| | | 1. హైదరాబాద్ మహానగర మునిసిపలు కార్పొరేషన్ | | | |
| 1. | 2014-15 | 296.83 | 180.19 | 180.10 | 180.19 |
| 2. | 2015-16 | 546.83 | 55.92 | 55.92 | 55.92 |
| 3. | 2016-17 | 68.97 | 00 | 00 | 00 |
| 4. | 2017-18 | 754.70 | -- | -- | -- |
| | | II. హైదరాబాద్ మహానగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి | | | |
| 1. | 2014-15 | 600.92 | 468.81 | 468.81 | 196.45 |
| 2. | 2015-16 | 1020.55 | 855.21 | 855.21 | 1019.89 |
| 3. | 2016-17 | 1000.00 | 1000.00 | 1000.00 | 1032.19 |
| 4. | 2017-18 (24-10-2017 వరకు) | 1420.50 | 859.25 | 709.25 | 617.54 |
| | | III. కులీ కుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థ | | | |
| 1. | 2014-15 | 7.50 | 7.50 | 7.50 | 0.99 |
| 2. | 2015-16 | 10.00 | 10.00 | నిల్ | 0.38 |
| 3. | 2016-17 | 10.00 | 10.00 | 7.50 | 0.25 |
| 4. | 2017-18 | నిల్ | నిల్ | నిల్ | 0.26 (30-09-2017 వరకు) |

(ఇ) లేదండి.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**SRI SYED AMINUL HASAN JAFRI (LOCAL BODIES - HYDERABAD):-**

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! اس سوال میں چند چیزیں پوچھے گئے تھے کہ Greater Hyderabad Muncipal Corporation کو کیا Budgetary Allocations کئے گئے اور ان کے Sanctions, Releases and Expenditures کتنے ہوئے؟ اگر ریاست بھر نظر ڈالی جائے تو اس سے یہ معلوم ہو رہا ہے کہ 2016-17ء میں Rs. 68.97 crores کیا گیا' اور اس میں Sanction zero ہوا۔ اس میں releases بھی nill ہے' اور expenditure بھی nill ہے۔ فینانس منسٹر صاحب نے اپنی بجٹ speech میں کہا کہ Rs.1000 crore GHMC کو دیئے جائیں گے۔ پھر اس کے بعد یہ clarify ہوا کہ Road Development Corporation کو بھی funds دیئے جائیں گے' جس میں سے Musi River Front Development کے لیئے بھی دیئے جائیں گے۔ میں آپ سے یہ پوچھنا چاہتا ہوں کہ اس سال Rs. 754.70 crores Budgetary Allocation ہوا۔ اور اب تیسرا کوارٹر ختم ہونے کے قریب ہے لیکن ابھی تک Sanction, Releases & Expenditure کیوں نہیں ہوئے؟ علاوہ ازیں 2014-15ء میں Rs. 293.86 crores allocate کیا گیا تھا۔ اس کے بعد اس میں Sanction, Releases and Expenditure Rs.180 crores ہوئے- 2015-16ء میں Rs.46.83 crores allocate کیا گیا تھا' لیکن اس میں sanction صرف 10% ہوا۔ اس طریقہ سے 2016-17 میں صفر ہے۔ اس کے وجوہات کیا ہیں یہ میں آپ سے پوچھنا چاہتا ہوں؟ اور اس سے ہٹ کر حیدرآباد جو میٹرو پولیٹن واٹر سپلائی سوریج بورڈ کو Releases Sanction, Budgetary Allocations جو ہوئے ہیں 2014-15 میں وہ زیادہ تر Budget area تھا، اور جو releases ہوئے تھے وہ expenditure۔ Quli Qutub Shah Urban Development Authority کو 2014-15 میں 7.5 crores دیئے گئے اور جو خرچ ہوا ہے' وہ ایک کروڑ سے بھی کم ہوا ہے۔ 2015-16 کے اندر 10 crores Rs.allocation ہوا اور Rs.10 crores sanction ہوا' لیکن releases صرف Rs.5 crores ہوئے ہیں اور 2017-18 میں Rs. 25 lakhs expenditure Quli Qutub Shah Urban Development Authority کے ڈپارٹمنٹس میں ورک دے کر کرتے رہے اور اگر وہ ادھورے رہے گئے تو اس کو organisations کے ذریعہ کروا رہے تھے۔ اس تعلق سے ہم سی ایم صاحب سے گزارش بھی کیئے اسمبلی میں کہ Rs.100 crores Quli Qutub Shah Urban Development Authority کو اس سال اسپشل فنڈ سے دینے اور دوسرا یہ ہے کہ حکومت Budgetary Allocation کر رہی ہے۔ اس سے ہٹ کر GHMC کو Funds, Shares & Taxes ملتا ہے' جیسے Registration and Stamps سے ملتا ہے۔ اور Entertainment & Proportion Tax سے۔ پہلے اس طرح ہوتا تھا کہ ہر مہینے Registration Stamps سے Rs.50 crores or Rs.60 crores کی جو رقم ہے وہ GHMC کو transfer ہونا بند ہو گیا تھا اور پھر Production Transfer بھی نہیں کر رہے ہیں۔ GHMC میں 90-95% shares ہیں۔

**11.00**
**ఉ.**

Entertainment Tax, Property Tax, Stamps and Registration اور اس سے ہٹ کر 13th,14th Finance Commission کے funds بھی آنے ہیں اور باقی کتنے GHMC Funds کو آتا ہے اور کتنے آئے ہیں؟ میں یہ بھی آپ سے پوچھنا چاہتا ہوں۔ اس سے ہٹ کر چند دن پہلے پنچایت راج کا سوال یہاں پر آیا تھا۔ جس میں میں نیا اسٹیٹ فینانس کمیشن سے پوچھا تھا کہ آپ اس کی تشکیل کب کریں گے اور اس دن incidentally ہائی کورٹ میں اسٹیٹ گورنمنٹ نے یہ undertaking دیا کہ اس کو جلد سے جلد قائم کیا جائے گا۔ Civil Bodies and Panchayat Raj Bodies ہیں اور اسٹیٹ کے taxes جو ہیں اسمیں ر Shares بہت کم مل رہے ہیں۔ اس لئے ہمارا یہ ڈیمانڈ ہے کہ جو پہلے تھا اب وہ جی ایس ٹی ہو گیا۔ اس کے ساتھ ساتھ جو دیگر taxes ہیں جیسے موٹر وہیکل ٹیکس ہے اس میں بھی جی ایچ ایم سی کو Shares دینا چاہئے اور Civil Bodies کو اور دوسرے Panchayat Raj Bodies کو اس کے لئے اسٹیٹ فینانس کمیشن جلد سے جلد اگر تشکیل دینگے تو بہتر رہے گا۔ شکریہ!

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir) آپ کے ذریعہ Muncipal Administration Minister کے تارک راما راو صاحب سے میرا یہ سوال ہے کہ question یہی تھا کہ۔۔۔

జిహెచ్ఎంసిలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎంత డబ్బు ఖర్చు చేశారని అడుగుతున్నాము. మంత్రిగారు చెప్పిన సమాధానంలో 2017-18వ సంవత్సరానికి రూ.754కోట్ల బడ్జెట్ చూపించారు కాని,ఖర్చు మాత్రం చూపించలేదు. 2017-18వ సంవత్సరం గురించి ఏమీ చెప్పలేదు. కాబట్టి నాకు కొంచెం డౌట్‌గా ఉంది. మంత్రిగారు తమ సమాధానంలో వివరంగా చెబుతారని ఆశిస్తున్నాము.

జిహెచ్ఎంసికి కేవలం పన్నుల రూపంలోనే కాకుండా రిజిస్ట్రేషన్ డ్యూటీ, ఎంటర్‌టెయిన్‌మెంట్ ట్యాక్స్ వంటి మార్గాల ద్వారా రూ.5,000కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని మా దగ్గర ఉన్న సమాచారం. కాబట్టి మంత్రిగారు ఎంత ఆదాయం సమకూరుతుందో చెప్పవలసిందిగా కోరుతున్నాము. దానిలో ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టారు?

అలాగే ఈ మధ్య Strategic Road Development Project అని కొత్తగా రూ.20వేల కోట్ల రుణం తీసుకుని, ఒక ప్రాజెక్టుని మొదలుపెట్టారు. రోడ్లను అభివృద్ధి చేయడం అనేది మంచి కాన్సెప్టే. ఈ ప్రాజెక్టు పనులు ఎంత వరకు వచ్చాయి, ఇప్పటివరకు ఎన్ని వేల కోట్ల రూపాయల రుణం తీసుకున్నారు, ఎంత ఖర్చు పెట్టారు అనే విషయాల గురించి దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఈ రోజు GHMC బడ్జెటు జీతభత్యాలకే సరిపోవడం లేదు అంటున్నారు. మరి 2014లో రూ.120 కోట్ల బడ్జెటు ఉంది. మరి ఈ సమస్య ఎందుకు వచ్చింది. అలాగే ఈ సంవత్సరం ఆర్టీసికి ఇవ్వకుండా, రాష్ట్రప్రభుత్వమే రోడ్ల కొరకు SRDP ప్రాజెక్టు క్రింద రూ. 1000 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. మరి ఈ వెయ్యి కోట్లలో ఇప్పటివరకు ఎంత రిలీజ్ చేసినారు, ఆర్టీసికి ఏమైనా డబ్బు ఇస్తున్నారా తెలుపవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు - హైదరాబాద్):-** ధన్యవాదాలు అధ్యక్షా. జిహెచ్ఎంసి ఆర్థిక పరిస్థితి అంత బాగా లేదు, కాని పరవాలేదు అనే స్థాయిలో ఉంది.కాని హైదరాబాద్ వాటర్ వర్క్స్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. చాలా నష్టాల్లో ఉంది. వారికి బడ్జెటు రూ.1420 కోట్లు, తరువాత అదనంగా మరొక రూ. 24 కోట్లు ఇచ్చినారు. సుమారు రూ. 1400 కోట్లు వారికి ఇస్తే, ఇప్పటివరకు విడుదల చేసింది రూ. 600 కోట్లే. ఇంకా రూ. 830 కోట్లు రిలీజ్ చేయవలసి ఉంది. అదే కాకుండా, ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి వాటర్ వర్క్స్ వాళ్లు హడ్కో నుంచి రూ. 1900 కోట్ల లోన్ తీసుకున్నారు. ఆ లోన్ నుండి కూడా అడ్జస్ట్‌మెంట్ ప్రకారం రూ.700 ప్రభుత్వం తీసుకున్నది. తరువాత ఆ డబ్బుని అడ్జస్ట్‌మెంట్ చేస్తామని ప్రభుత్వం చెప్పింది కాని, ఇప్పటివరకు రూ. 300 కోట్లు మాత్రమే ఇచ్చింది కాని, మిగిలిన డబ్బు ఇవ్వలేదు.

అదే కాకుండా వాటర్ వర్క్స్ వారికి ఆదాయం రూ. 90 కోట్లు ఉంటే, వారికి కేవలం కరెంటు బిల్లుకే రూ.70కోట్లు ఖర్చవుతున్నది. నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఇది ప్రజలకు సంబంధించిన సంస్థ. సుమారు కోటి మంది ప్రజలకు మంచినీరు అందిస్తున్నది. వారికి విద్యుత్ విషయంలో ఎందుకు కన్సెషన్ ఇవ్వరని తమరి ద్వారా అడుగుతున్నాను. బయట సంస్థలు ఎన్నిటికో ఈ రకమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. వాటర్ వర్క్స్ వారి వార్షిక ఆదాయం రూ. 90 కోట్లయితే, అందులో రూ. 70 కోట్లు కరెంటు బిల్లు, మరియు రూ. 20 కోట్లు సిబ్బంది జీతాలకే ఖర్చవుతున్నది. ఈ విధంగా వారి ఆస్తులు జీరోగా మారిపోయాయి. కాబట్టి వెంటనే వారికి పవర్ సబ్సిడీ కల్పించవలసిన అవసరం ఉంది. వాటర్ బోర్డులో చాలా మంచి అధికారులు ఉన్నారు. వారంతా చాలా చక్కగా పనిచేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం కొంచెం సపోర్టు చేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. కాబట్టి వాటర్ బోర్డుకి

పవర్ కన్సెషన్ ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, ఇది ప్రశ్నలా కాకుండా, దాదాపు పద్దుల మీద చర్చ జరుగుతున్నట్లు అనిపిస్తున్నది. గౌరవ సభ్యులు సవివరంగా అడగడం, తమరు కూడా వారికి అవకాశం ఇవ్వడం, వారి సందేహాలను నివృత్తి చేసే అవకాశం మాకు రావడం చాలా సంతోషంగా ఉంది.

ముందుగా ప్రభాకర్‌గారు అడిగినట్లుగా హైదరాబాద్ వాటర్ బోర్డు ఏదైతే ఉందో దానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్‌ను కేటాయించడం, తదనుగుణంగానే రిలీజెస్ చేయడం వల్లనే ఈ రోజు గతంలో మాదిరిగా ఖైరతాబాద్ జలమండలి ముందు ఖాళీ కుండలతో నిరసన ప్రదర్శనలు వంటి దృశ్యాలు మనకు కనిపించడం లేదు. 2007-08లో ఆనాడు అప్పటి ప్రభుత్వం రూ. 368 కోట్లు బడ్జెట్ కేటాయిస్తే, రూ. 324 కోట్లు విడుదల చేయడం జరిగింది. 2008-09లో రూ. 308 కోట్లు కేటాయించగా, అందులో రూ. 182 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. 2009-10లో రూ. 491 కోట్లు కేటాయించగా, అందులో రూ. 378 కోట్లు మాత్రమే. 2010-11లో రూ. 624 కోట్లు కేటాయిస్తే, రిలీజ్ చేసింది రూ. 520 కోట్లు. 2011-12లో రూ. 434 కోట్లు కేటాయిస్తే, రూ. 280 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. అలాగే 2012-13లో రూ. 604 కోట్లు కేటాయిస్తే, రూ.560కోట్లు రిలీజ్ చేయడం జరిగింది.

2013-14 అంటే వారు వెళ్లిపోయేముందు చివరి సంవత్సరంలో రూ. 604 కోట్లు కేటాయిస్తే, రూ. 386 కోట్లు మాత్రమే అందులోంచి రిలీజ్ చేయడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటి సంవత్సరం కేవలం సగం సంవత్సరం మాత్రమే మనకు వచ్చింది. 2014-15 సగం సంవత్సరానికి రూ. 600 కోట్లు కేటాయిస్తే, రూ. 470 కోట్లు విడుదల చేయడం జరిగింది.

2015-16లో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ వాటర్ బోర్డు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రూ. 1020 కోట్లు కేటాయించి, అందులో రూ. 850 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది.

2016-17లో రూ. 1000 కోట్లు కేటాయించడమే కాదు, వెయ్యికి వెయ్యి కోట్ల రూపాయలను విడుదల చేయడం కూడా జరిగిందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

2017-18లో రూ.1420కోట్లు కేటాయిస్తే, ఇప్పటివరకు, రెండున్నర క్వార్టర్లు ముగిసేవరకు, రూ.709కోట్లు విడుదల చేయడం జరిగింది.

అంటే, ఈ రోజు హైదరాబాద్‌లో వాటర్ సప్లై మెరుగుపడింది, ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు అంటే అది ఆషామాషీగా జరగలేదు. ఇది అనుకోకుండా, అనాలోచితంగా జరిగింది కాదు. ఒక ఆలోచన, క్రమబద్ధమైన ప్రణాళిక వలన ఇది సాధ్యపడిందని మనవి చేసుకుంటున్నాను. వాటర్ బోర్డు చరిత్రలో ఏ నాడూ లేని విధంగా, గౌరవ ముఖ్యమంత్రిగారి సహకారంతో నిధులు విడుదల చేయడం మూలన్నే ఇది జరిగిందని సభ ద్వారా ప్రజలకు కూడా నేను తెలియజేస్తున్నాను.

రెండవ అంశం ఈ హైదరాబాద్ మహానగరంలో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏదైతే ఉందో, అది తన శక్తికి మించి కార్యక్రమాలు చేపడుతున్నది. అయితే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్ని రూపాలలో జిహెచ్ఎంసికి సహకరిస్తు న్నది అంటే, జిహెచ్ఎంసి చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా బడ్జెట్‌లో కనబడని విధంగా తోడ్పాటు అందిస్తున్నది. Outside budget క్రింద కూడా ప్రభుత్వం GHMCకి సహకారం అందిస్తున్నది.

ఇంతకుముందు గౌరవ సభ్యులు అడిగినారు జిహెచ్ఎంసికి పెద్దమొత్తంలో బడ్జెట్ ఇస్తామన్నారు, ఏమైందని అడిగారు. 2017-18లో జిహెచ్ఎంసి బడ్జెట్ రూ.754కోట్లు కేటాయించాము. దానిలోనుంచి Road Development Corporation కొరకు రూ.125కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే హైదరాబాద్ నగరంలో అత్యాధునికమైన రోడ్ల నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో జరుగుతాయి కనుక. ఏ మూసి నది ఒకనాడు హైదరాబాద్‌కి గర్వకారణంగా ఉండేదో –

ہمارے پرانے شہر سے جو لوگ تعلق رکھتے ہیں۔ ان کے لئے موسیٰ ندی تھی۔ اس کی Visualisation & Beautification کے لئے ہم نے MRDC بنایا جو کہ Musi River Development Corporation سے موسوم ہے اور جس کو بجٹ میں Rs.500 crores allocate کئے گئے، جس میں سے صرف Rs. 125 crores ہی ریلیز ہوئے ہیں۔

ఇప్పటికే రూ.125కోట్లు బడ్జెట్ నుండి మూసి పనుల కొరకు విడుదల చేయడం జరిగింది. ఇవి మాత్రమే కాకుండా, హైదరాబాద్ మహానగరంలో లక్షలాదిగా ఉన్న పేదల కోసం,

ఎవరైతే ఈ ప్రభుత్వం వైపు ఆశగా చూసి, మాకు ఘనమైన విజయాన్ని కట్టబెట్టినారో, వారి ఆకాంక్షలను తీర్చే విధంగా లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించడానికి టెండర్లను పూర్తి చేశాము. బడ్జెట్‌లో చూపించింది రూ.1000కోట్లే కావచ్చు, కాని రూ.8650కోట్లు, నేరుగా రాష్ట్ర బడ్జెట్ నుంచి, ఒక్క పైసా భారం జిహెచ్ఎంసి మీద పడకుండా, మొత్తం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరించి, లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించబోతున్నదని సభకు తెలియజేస్తున్నాను.

ఇందులో ప్రొఫెషనల్ ట్యాక్స్, స్టాంప్ డ్యూటీ వంటి విషయాలు అనేకం ఉన్నాయి. లోతుల్లోకి పోతే, సభ్యులు ఎంటర్‌టెయిన్‌మెంట్ ట్యాక్స్ గురించి ప్రస్తావించారు. జిఎస్‌టి వచ్చిన తరువాత, మనకు ఎంటర్‌టెయిన్‌మెంట్ ట్యాక్స్ రావడం లేదు. దానిని లోకల్ బాడీస్ పరిధిలోంచి తొలగించారు. ఇలా చెప్పుకుంటూపోతే చాలా విషయాలు ఉన్నాయి. నాకేమీ అభ్యంతరం లేదు. తమరు సమయం ఇస్తే నేను చెప్పగలను. కాని గౌరవ సభ్యులు గుర్తించాలని నేను కోరేది ఒక్కటే. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నది. మేము జిహెచ్ఎంసికి బడ్జెట్‌లో రూ.1000 కోట్లే పెట్టి ఉండొచ్చు. కాని, SRDPని నాలుగుదశల్లో రూ.20,000కోట్ల రూపాయలతో చెయ్యబోతున్నాము.అందులో భాగంగా రూ.3500 కోట్ల రూపాయల పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. దాని నిమిత్తం రూ.2500కోట్లు రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది. మరొక రూ.1000కోట్లకు గాను GHMCనుండి బాండ్లను జారీ చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే అనుమతి జారీ చేసింది. మొన్ననే గౌరవ ప్రధాన మంత్రిగారు మనకు ఆ రకమైన సూచన చేయడం జరిగింది. పూనే మరియు అహ్మదాబాద్ నగరాలలో మున్సిపల్ కార్పొరేషన్లు ఆ విధంగా బాండ్లు జారీ చేసి, వనరులు సమీకరించుకున్నాయి, మీరు కూడా ఆ విధంగా చెయ్యండి అని వారు చేసిన సూచన మేరకు మనం కూడా బాండ్లు జారీ చెయ్యబోతున్నాము. మన మున్సిపల్ కార్పొరేషన్‌కు మంచి CRISIL రేటింగ్ కూడా వచ్చింది. కాబట్టే మంచి రేటింగ్‌తో, బాగా నడుస్తున్న సంస్థ కాబట్టే ఈ రోజు CRISIL వారు AA రేటింగ్ మనకు ఇవ్వడం జరిగింది.

కాబట్టి అంత మంచి రేటింగ్ ఉన్న సంస్థకు, దేశంలో ఏ మున్సిపల్ బాడీ చెయ్యని విధంగా రూ.1000కోట్లను బాండ్ల ద్వారా మనం సమకూర్చుకోబోతున్నాము. ఆ విధంగా ప్రభుత్వ తోడ్పాటుతో ఈ SRDP ని దశల వారీగా పూర్తి చేస్తాము.

అధ్యక్షా, ఈ మధ్య కొంతమంది వెటకారంగా మాట్లాడుతున్నారు. విశ్వనగరం అన్నారు, ఏమైంది అంటున్నారు. విశ్వనగరాలు రాత్రికి రాత్రే తయారు కావు. 400 సంవత్సరాల చరిత్రగల నగరంలో డ్రైనేజి కూడా పూర్తి స్థాయిలో లేదు. మాకు అప్పజెప్పిన హైదరాబాద్‌ని బాగుచెయ్యాలంటే టైం పడుతుంది. కాబట్టి గౌరవ సభ్యులకు నేను తెలియజేసేది ఏమిటంటే తమరు సమయం ఇస్తే నేను అన్ని విషయాలూ చెబుతాను. హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై గాని లేదా జిహెచ్ఎంసికిగాని, కేటాయించిన నిధుల కంటే ఎన్నో రెట్లు, వివిధ రూపాలలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తూ, హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ జాఫ్రిగారు కులీ ఖుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ గురించి అడిగారు. దీనికి సంబంధించి మేము ఆఘా ఖాన్ ట్రస్ట్ మరియు ఇతర సంస్థలతో కలిసి పని చేస్తున్నాము. జాఫ్రిగారు రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ విషయం నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి, ఈ సంవత్సరంలో నిధులు విడుదల జరిగే విధంగా ప్రయత్నం చేస్తాను.

جعفری صاحب نے ابھی جو گزارش کی ہے اس کو مدنظر رکھتے ہوئے آپ سے شخصی طور پر بات کرنے کے بعد ہم QQSUDA کے لیے ضرور منظور کروائیں گے۔

I assure the House that we are doing more than what we have committed and we will continue to have ensure our excellence to create and to make Hyderabad as a Global International City and we are committed to it.

**శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి:-** అధ్యక్షా, ఈ సభలో నేను ఇంతకుముందు చెప్పాను ఒక ప్రశ్నకు 9 నిమిషాలకు పరిమితం అవుదామని. ఇప్పటికే టైమంతా అయిపోయింది. ఇంతకుముందు రెండుసార్లు పోస్ట్‌పోన్ అయిన క్వశ్చన్స్‌లో నాది కూడా ఉంది. ఈ రోజు కూడా ఆ ప్రమాదం కనబడుతున్నది. Chair should come to our rescue. మా ప్రశ్నలు చర్చకు రాకపోతే మేము అడిగి, లాభం ఏమిటి? సప్లిమెంటరీకి ఆరు,ఏడు నిమిషాలు కేటాయిస్తే మిగతా ప్రశ్నలు ఎట్లా వస్తాయి?

**మిస్టర్ ఛైర్మన్:-** సభ్యులందరికీ ఒక రిక్వెస్టు. ఈ మాట నేను ప్రతి రోజూ చెబుతున్నాను. సమయం 10.45 అయిన

తరువాత ఎవరికి వారే నియంత్రించుకోవాలి. లేచి అడగకూడదు. మీరు అడిగినప్పుడు, గౌరవం దృష్ట్యా నేను అవకాశం ఇస్తున్నాను. ఇచ్చినప్పుడు ప్రశ్న చిన్నగా ఉండాలి. మీరు ఎంత అడిగారో మంత్రిగారు అంత సమాధానం చెబుతున్నారు. నేను ఏం చెయ్యగలను చెప్పండి?

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, ఛెయిర్ డైరెక్షన్ పట్ల మాకు ఎంతో గౌరవం ఉంది. ముఖ్యమంత్రిగారు ఇదే సభలో అనేక సార్లు చెప్పారు. తెలంగాణ విషయంలో సోనియా గాంధీగారి కృషి ఎంతో ఉంది. ఆమె పేరు చెప్పకపోతే తెలంగాణ మర్యాద కాదు అన్నారు....

(అంతరాయం)

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, ప్రశ్నేమో హైదరాబాద్ వాటర్ బోర్డు మరియు జిహెచ్ఎంసికి సంబంధించినది. మరి సీవరేజ్ బోర్డుకి, సోనియా గాంధీగారికి ఏమి సంబంధం అధ్యక్షా? ప్రశ్న ఎక్కడా, సమాధానం ఎక్కడా? నేను చెప్పింది ఏమిటి, మళ్లీ వారు అడుగుతున్నది ఏమిటి? ఇప్పుడే తమరు చెప్పారు స్వీయ నియంత్రణ ఉండాలి, సమయపాలన జరగాలి అని. ఇప్పుడు 11.20 అవుతున్నది. ఇంకా చాలా ప్రశ్నలు ఉన్నాయి. నావే ఇంకా మూడు ప్రశ్నలున్నాయి. మంత్రులందరం బాగా ప్రిపేరై వచ్చాము. ఎల్ఓపిగారు కూడా మంత్రిగా పనిచేసిన వారే. సాధారణంగా ప్రభుత్వం ప్రశ్నోత్తరాల సమయాన్ని తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తుంది. మేమందరం రెడీ అయి వచ్చాము. గతంలో శాసన మండలి సమావేశాలను చూసినట్లయితే, శాసన మండలికి మంత్రులు రాక, ప్రశ్నలు వాయిదాపడిన సందర్భాలున్నాయి. కాని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, వారు సంస్కృతి, సంప్రదాయం అన్నారు కనుక చెబుతున్నాను. మేము చిత్తశుద్ధితో, నిబద్ధతతో, పెద్దల సభ మీద ఉండే గౌరవంతో గ్రూప్ మినిస్టర్లందరూ, ఉపముఖ్యమంత్రులతో సహా, ఇక్కడ ఉండి, పెద్దల సభ గౌరవాన్ని కాపాడుతూ, ఔన్నత్యాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాము. సభ్యులు అడిగే ప్రతి ప్రశ్నకి పూర్తి సమాధానం చెబుతున్నాము. ఆ నాటి ప్రభుత్వంలో మంత్రులు పెద్దల సభకు రాకపోయేది. వారు రాకపోవడం వలన సభను వాయిదా వేసే పరిస్థితి ఉండేది. కాబట్టి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు తగిన విధంగా అడిగితే జవాబులు చెబుతాంగాని, ఇప్పుడు సోనియా గాంధీ, మహాత్మా గాంధీ అంటే మేము ఏమని చెప్పాలి? దయచేసి వారిని నియంత్రించాలని కోరుతున్నాను.

11.20 ఉ. **శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** మీరు ఆలోచన చేయండి. ఈరోజు హైదరాబాదులో మంచినీటి సమస్య ఎందుకు లేదంటే – కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కృష్ణా ఫేజ్–1, రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కృష్ణా ఫేజ్–2, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఫేజ్–3, రాజశేఖర్‌రెడ్డిగారి కేబినెట్‌లో నేను మంత్రిగా ఉన్నపుడు వారితో కలిసి నేను గోదావరి వాటర్ కోసం ఫౌండేషన్ వేశాను, దానికి రూ.6వేల కోట్లు పెట్టాం. ఆ విధంగా మేము కాంగ్రెస్ హయాములో చేశాం కాబట్టే ఈనాడు హైదరాబాదులో తాగునీటి సమస్య లేదు. అంతేకానీ మీరు వెయ్యి కోట్లు పెడితే వాటర్ వచ్చిందా? ఐదు వందల కోట్లు పెడితే వాటర్ వస్తుందా? మేము చేపట్టిన మూడు ఫేజుల గురించి చెప్ప కుండా, మేము రాగానే వచ్చింది, మేము రాగానే నీళ్లు వచ్చాయని చెబుతున్నారు. ఏమి వచ్చింది.

(అంతరాయం)

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, వారు మంత్రిగా సుదీర్ఘకాలం కాలం పని చేశారు. వాళ్లు మంత్రిగా పని చేసిన కాలంలో హైదరాబాదు నగరానికి మంచినీళ్లు తీసుకరావడానికి ఎంత ఖర్చు చేశారో చెబుతాను. వారు మంత్రిగా పని చేసిన 2007–08లో వాళ్లు విడుదల చేసింది రూ. 324 కోట్లు. ప్రభుత్వ గణాంకాలున్నాయి, నేను తప్పు చెప్పడం లేదు, అధికారిక లెక్కలను మీరు కూడా తెప్పించుకొని చూడవచ్చు. 2008–09లో రూ.182 కోట్లు, 2009–10లో రూ. 300 కోట్లు, 2010–11లో రూ. 560 కోట్లు మాత్రమే విడుదల చేశారు. మొత్తం చెప్పమంటే చెబుతా, చరిత్ర ఉంది. 2015–16లో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్సుకి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.855కోట్లు రిలీజ్ చేశాం. 2016–17లో రూ.1000కోట్లు, 2017–18లో ఇప్పటి వరకు రూ.709 కోట్లు రిలీజ్ చేశాం. మీరు చేసిన దాంట్లో నాలుగు రెట్లు ఎక్కువ విడుదల చేయడం వల్లే, చిత్తశుద్ధితో పని చేయడం వల్లే హైదరాబాదులో తాగునీటి సరఫరా సమస్య లేదు. మీరు 50 ఏళ్లలో చేసిన పనిని మేము మూడేళ్లలో చేశామని చెబుతున్నాను. నేను తప్పు చెబితే గణాంకాలున్నాయి, చూసుకోమని చెబుతున్నాను. మీరు చదువుకున్నారు, ఆర్‌టిఐ క్రింద సమాచారం తెలుసుకోండి.

**నిజామాబాద్ నగరం నుండి ఆర్.టి.సి. బస్‌స్టాండ్ మరియు డిపో తరలింపు**

ప్రశ్న నెం.2132(69) డా.ఆర్.భూపతిరెడ్డి, ఎంఎల్‌సి:-గౌరవనీయులైన రవాణా శాఖామంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) నిజామాబాదు జిల్లా ప్రధాన కార్యస్థానం నుండి ప్రస్తుత ఆర్‌టిసి బస్‌స్టాండ్, డిపోను తరలించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయితే, వాటిని తరలించడానికి గుర్తించిన ప్రాంతాల వివరాలేమిటి; ఎప్పటిలోగా వాటిని తరలించడమవుతుంది?

గౌరవ రవాణా శాఖా మంత్రి (శ్రీ పి. మహేందర్ రెడ్డి):-(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**డా. ఆర్. భూపతిరెడ్డి (స్థానిక సంస్థలు-నిజామాబాద్):-** అధ్యక్షా, ఇప్పుడు నిజామాబాదు పట్టణం కార్పోరేషన్ అయింది. నిజామాబాదు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీని కూడా ఏర్పాటు చేశారు. అక్కడ దాదాపు ఐదు లక్షల జనాభా ఉంది. అక్కడ ఉన్న బస్టాండుకి రోజూ ఒక వెయ్యి బస్సులు వస్తుంటాయి. 40 వేల నుంచి 50 వేల మంది ప్రయాణం చేస్తున్నారు. బస్టాండు చుట్టు ప్రక్కల అరటిపళ్ల బండ్లు, కిరాణం షాపులు ఉన్నాయి. Integrated Collectorate ను city outskirts లో ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి, ప్రభుత్వ దృష్టిలో లేకపోవచ్చు కానీ, అక్కడ పబ్లిక్ డిమాండు చాలా ఉంది, ఈ బస్టాండును కూడా outskirts కి తరలించి, ప్రస్తుతం బస్టాండు ఉన్న ప్లేసులో సిటీ బస్టాండు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే అక్కడ ప్రక్కన మెడికల్ కాలేజీ ఉంది, రైల్వే స్టేషన్ ఉంది, విపరీతమైన రద్దీ ఉంటుంది. మిగతా కార్పోరేషన్స్‌లో షెటిల్ బస్సులను నడుపుతున్నారు కానీ ఇక్కడ లేవు. వెయ్యి బస్సులు సిటీకి వచ్చి పోవాలంటే ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతోంది. ఆర్టీసికి కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉండవచ్చు. ఈ విషయంపై సానుకూలంగా ఆలోచించాలని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో 1100 బస్సు సర్వీసులు నడుస్తున్నాయి. రోజుకు 65వేల మంది ప్రయాణం చేస్తున్నారు. అక్కడ ప్రజలకు ఇబ్బంది కలగకుండా బస్సులను నడుపుతున్నాం. వాళ్లు అడిగిందేమంటే – కొత్త కలెక్టరేట్ ఏర్పాటు చేస్తున్న చోటనే ఈ బస్టాండును ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. అవసరమైతే కొత్త కలెక్టరేట్ దగ్గర బస్టాండును ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం.

**డా. ఆర్. భూపతిరెడ్డి:-** ఇప్పుడు అది పెద్ద సిటీ. కార్పోరేషన్ కూడా అయింది. లోకల్‌గా సిటీ షెటిల్ బస్సులు లేవు. ఇప్పుడున్న బస్టాండును కొత్త కలెక్టరేటు కడుతున్న చోటికి తరలించి, దాని స్థానంలో సిటీ బస్టాండును ఏర్పాటు చేయాలి. కరీంనగర్, ఖమ్మం, వరంగల్‌లో సిటీ బస్సులు నడుస్తున్నాయి except Nizamabad. దీన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** సిటీ బస్సుల గురించి అడుగుతున్నారు. నిజామాబాదు నుంచి ఎక్కడికి అవసరమైతే అక్కడికి బస్సులు వేయించే ప్రయత్నం చేస్తాం.

**మిస్టర్ చైర్మన్:-** సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావుగారి పునః కోరిక మేరకు ప్రశ్న నెం. 2326 ను తీసుకొంటున్నాం.

**బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా తెలంగాణ**

ప్రశ్న నెం.2326(45) సర్వశ్రీ నారదాసు లక్ష్మణ్ రావు, కొంపల్లి యాదవరెడ్డి, డి. రాజేశ్వర్ రావు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమం క్రింద తెలంగాణను బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా చేయాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, రాష్ట్రంలో బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించిన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు ఏమిటి;

(ఇ) ఈ విషయంలో ఖర్చు చేసిన మొత్తం పరిమాణం ఎంత?

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- (అ) అవునండీ.

(ఆ)

| వరుస సంఖ్య | వివరణ | మొత్తం సంఖ్య | ఓడిఎఫ్‌గా ప్రకటించినవి | ఓడిఎఫ్‌గా ప్రకటించదలచినవి |
|---|---|---|---|---|
| 1. | జిల్లాలు | 30 | 5 | 25 |
| 2. | మండలాలు | 438 | 68 | 370 |
| 3. | గ్రామాలు | 11030 | 2703 | 8327 |
| 4. | గ్రామ పంచాయతీలు | 8684 | 2432 | 6252 |

సి) గ్రామీణ తెలంగాణలో మొత్తం గృహాలు : 44,05,472
(ఎస్‌బిఎం-ఐఎంఐఎస్ ప్రకారం)

o మరుగుదొడ్లు కలిగివున్న మొత్తం గృహాలు (21-10-2017 నాటికి : 25,86,647

o ఎస్‌బిఎం (జి) & ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద నిర్మించదలచిన మిగిలిన మరుగుదొడ్లు : 18,18,825

| | |
|---|---|
| ఎస్‌బిఎం (జి) & ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద (రూ. 12,000/-న చొప్పున) 18,18,825 మిగిలిన మరుగుదొడ్లను పూర్తి చేయడానికి అవసరమయిన మొత్తం | రూ. 2182.59 కోట్లు |
| 5 శాతం చొప్పున ప్రారంభ కార్యకలాపాలతో పాటు ఐఇసి | రూ. 109.13 కోట్లు |
| 2 శాతం చొప్పున పరిపాలక ఛార్జీలు | రూ. 43.65 కోట్లు |
| మొత్తం | రూ. 2,335.37 కోట్లు |
| కేంద్రం వాటా (60 శాతం) : రూ. 1,401.22 కోట్లు<br>రాష్ట్ర వాటా (40 శాతం : రూ. 934.15 కోట్లు | |

**శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు (స్థానిక సంస్థలు - కరీంనగర్):-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రాన్ని ఓడియఫ్ రాష్ట్రంగా చేయాలని ఇచ్చిన పిలుపుకు స్పందించి చాలామంది గృహ యజమానులు సొంత ఖర్చులతో టాయిలెట్లను నిర్మించుకోవడం జరిగింది. కొంత మంది కాంట్రాక్టర్లు కూడా కట్టించి ఇవ్వడం జరిగింది. వారికి ఇంకా బిల్లులు చెల్లించలేదు. ఇంకా కొన్ని కోట్ల రూపాయల బిల్లులు పెండింగులో ఉన్నాయి. పెండింగులో ఉన్న ఆ గృహాల యజమానులకు మరియు కాంట్రాక్టర్లకు ఆ బిల్లులు ఎప్పటిలోగా చెల్లిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. అంతేగాకుండా మిగిలిపోయిన మరుగుదొడ్లను ఎప్పటిలోగా పూర్తి చేసి మిగతా జిల్లాలను ఓడియఫ్ జిల్లాలుగా ప్రకటిస్తారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:-** అధ్యక్షా, ఇంతకు ముందు మీద్వారా సభకు నివేదించినట్లుగా, ఇప్పటికే దాదాపు ఏడు జిల్లాలు - నిజామాబాదు, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్, కరీంనగర్, పెద్దపల్లి మరియు వరంగల్ అర్బన్ జిల్లాలను ఓడియఫ్ జిల్లాలుగా డిక్లేర్ చేసుకున్నాం. పట్టణ ప్రాంతాలలోని అన్ని మున్సిపాలిటీలలో ఇప్పటికే 99శాతం టాయిలెట్స్ నిర్మాణం పూర్తయింది. ఇప్పుడు క్యుసిఐ వారి సర్వే కూడా జరుగుతోంది. ఇప్పటికే దీనికి గవర్నమెంటు నుంచి రూ.100 కోట్లు మంజూరైంది, అందులో రూ.86కోట్లు రిలీజ్ చేశాం. వచ్చే సంవత్సరం 2018, అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి మిగతా 15,92,298 టాయిలెట్లను స్వచ్ఛ భారత్ గ్రామీణ మిషన్‌లో, అదే రకంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో తప్పకుండా టార్గెటెడ్‌గా పని చేసి పూర్తి చేస్తాం. దానికి మొత్తంగా కావలసింది రూ.2044.49కోట్లని తెలియజేస్తున్నాను. బిల్లుల విడుదలలో ఎక్కడా కూడా అసాధారణమైన జాప్యం ఏమీ లేదు. అక్కడక్కడ ఏమైనా చిన్నపాటి చిక్కులుంటే అక్కడికక్కడ కలెక్టర్లు వాటిని పరిష్కరిస్తున్నారు. ఇంకా మీదృష్టిలో ఏమైనా ఉంటే మా డిపార్టుమెంటు దృష్టికి తీసుకరావాలని కోరుతున్నాను.

## అక్రమ పార్కింగ్ రుసుము వసూలు

ప్రశ్న నెం. 2269(123) శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, ఎమ్మెల్సీ:- గౌరవనీయులైన సమాచార, సాంకేతిక మరియు మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) జి.హెచ్.యం.సి. ప్రాంతాలలో కొన్ని షాపింగ్ మాళ్లు, ప్రజల నుండి అనధికారికంగా పార్కింగు ఫీజును వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, గుర్తించిన అట్టి షాపింగుమాళ్ల వివరాలు ఏమిటి;

(ఇ) ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన సమాచార, సాంకేతిక మరియు మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధిశాఖా మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- అ,ఆ,ఇ&ఈ) షాపింగుమాళ్లలో పార్కింగు ఫీజును వసూలు చేయాలని లేదా వసూలు

చేయకూడదనే చట్టం/నియమావళి ఏదీ లేదు. అయితే, ప్రస్తుత పార్కింగు వ్యవస్థను క్రమబద్ధీకరించాలని ప్రతిపాదించడమయింది. ప్రభుత్వం ఈ విషయంపై చట్టపరమైన అంశాలను పరిశీలిస్తున్నది.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్‌రావుః–** సార్, ఈరోజు హైదరాబాదులో చాలా వరకు మల్టీప్లెక్సులు, పెద్ద పెద్ద కాంప్లెక్సులు వచ్చాయి. ఈరోజు ఒక వ్యక్తి కుటుంబంతో ఒక మల్టీప్లెక్సుకు వెళ్లి సినిమా చూడాలంటే పార్కింగ్‌కి రూ.40, ఒక్కొక్క టికెట్‌కి రూ.200 నుంచి రూ.300, పిల్లలకు చిప్స్ లేదా కూల్‌డ్రింక్స్ కొనివ్వాలంటే రూ.400, మొత్తం రూ.1500 నుంచి రూ.2000 వరకు ఖర్చవుతోంది. పార్కింగు ఫీజు ఇష్టం వచ్చినట్లుగా వసూలు చేస్తున్నారు. ఒక కాంప్లెక్స్‌లో రూ.20, మరొక దాంట్లో రూ.40, ఇంకొక దాంట్లో రూ.60 వసూలు చేస్తున్నారు. దీన్ని నియంత్రించడానికి చట్టం లేదని మంత్రిగారు చెబుతున్నారు. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. మల్టీప్లెక్సులకు వెళ్లినపుడు అక్కడ ఉన్న షాపుల్లో ఏదైనా కొంటే, ఆ రశీదును చూపిస్తే ఇక పార్కింగ్ ఫీజు తీసుకోకుంటే బాగుంటుంది. అసలు పార్కింగ్ పెట్టిందే దాని కోసం. ప్రభుత్వం దాని మీద ఆలోచన చేయాలి. ఒక యూనిఫార్మ్ రేటైనా పెట్టండి. ఎవరి మీద భారం పడకుండా జిహెచ్‌యంసి తరపున ఫ్రీ పార్కింగ్ అని పెట్టండి. లేకుంటే మినిమమ్ రూ.20 పెట్టండి. దానిపై ఏమైనా చర్యలు తీసుకుంటారా?

**మిస్టర్ ఛైర్మన్ః–** క్వశ్చన్ అవర్ పూర్తి అయినట్లుగా భావించవలసి ఉంటుంది. సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలను వాయిదా వేయడం జరిగింది.

## II. సభా కార్యక్రమం

## 1. వాయిదా తీర్మానం తిరస్కరణ

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు .. రాష్ట్రంలో కార్పోరేటు కాలేజీల యాజమాన్యాలు చేస్తున్న అరాచకాలు, అధికఫీజుల వసూలు, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం, ముఖ్యంగా నారాయణ, చైతన్య వంటి కార్పోరేట్ కాలేజీలపై విచారణ జరిపించాలని కోరుతూ, నేటి సభా కార్యక్రమాలను వాయిదా వేసి వెంటనే చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరిస్తున్నాం.

**శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః–** సార్, మేము వాయిదా తీర్మానం ఇచ్చిన తర్వాత మీరు ప్రతిరోజూ తిరస్కరిస్తే అది ఆనవాయితీ అవుతుంది. ఉదయం అంత కష్టపడి తయారుచేసి, ఒక గంట ముందు తీసుకొచ్చి మీకిచ్చినా ఏమి ప్రయోజనం? ఛైర్‌ని క్వశ్చన్ చేయలేము కానీ ఇక మేము అడగం సార్. ఈరోజు నుంచి మేము ఇక వాయిదా ఇవ్వంలేండి సార్. సార్, ఒక్కసారైనా ఎలౌ చేయండి, కనీసం మెన్షన్ చేయడానికి అవకాశం ఇవ్వండి. ఎందుకంటే కార్పోరేట్ కాలేజీల్లో లూటీ జరుగుతోంది.

**మిస్టర్ ఛైర్మన్ః–** మీరు ఈవిషయాన్ని వేరే ఫార్మాట్‌లో అడిగారు, డిస్కషన్ జరుగుతోంది.

**శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః–** మేము కాదనడం లేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మేము వాయిదా ప్రతిపాదన ఇచ్చినపుడు, రెండు మాటలు చెప్పడానికి మీరు అవకాశం ఇస్తే అది రికార్డులోకి వెళుతుంది.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః–** మొన్న శాసన సభలో వాయిదా ప్రతిపాదనకి అనుమతి ఇవ్వడం జరిగింది. That is discretion of the Chair. దయచేసి ఆలోచించమని కోరుతున్నాం. ఇది కూడా ప్రజా ప్రాధాన్యతగల అంశమే. కార్పోరేట్ కాలేజీలు దోచుకుంటున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఈ కాలేజీల ఆగడాలు అరికట్టవలసిన అవసరం ఉంది.

**శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః–**క్వశ్చన్ అవర్ తర్వాత అప్పుడప్పుడు వాయిదా ప్రతిపాదనలను అనుమతించండి. మేము వాయిదా ప్రతిపాదనలు ఇచ్చినట్లుగా రికార్డుల్లోకి వెళ్లేలా అవకాశం ఇస్తే బాగుంటుంది.

**మిస్టర్ ఛైర్మన్ః–** ఓ.కె, రైట్. ఇప్పుడు ప్రత్యేక ప్రస్తావనలు.

## 2. ప్రత్యేక ప్రస్తావనలు

(a) **శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః–** అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖామంత్రిగారికి సంబంధించిన అంశం. రైతులకు సంబంధించి నిన్న శాసన సభలో కూడా చాలా డిబేట్ జరిగింది. నేను చేస్తున్న ప్రత్యేక ప్రస్తావన ఏమంటే – రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో వరి దోమకాటుకు గురైరైతులు చాలా దెబ్బతిన్నారు. మంత్రిగారు, నేను ఒకే జిల్లాకు చెందిన వాళ్లం, మా జిల్లాలో కూడా వరి దిగుబడి సగానికి సగం కూడా రాలేదు. రైతులు చాలా ఆందోళనలో ఉన్నారు. దోమకాటుకు గురైన వరి ధాన్యాన్ని కొనడానికి కూడా ఇబ్బందిగా ఉంది. రైతులకు చెల్లించని రుణ మాఫీ దాదాపు రూ. 3,000 కోట్లుంది. 2016 ఖరీఫ్‌లో అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటకి పరిహారం ఇవ్వాలని, అది దాదాపు రూ.1000కోట్లు, 2017 ఖరీఫ్‌లో అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటకు

ఇవ్వవలసిన పరిహార బకాయిలు రూ.2500కోట్లు, పంట రుణాలు సకాలంలో చెల్లించిన రైతులకు వడ్డీ మాఫీ రూ.271కోట్లు, మూడున్నర సంవత్సరాలలో ఆత్మహత్యల పాలైన రైతుల కుటుంబాలకు ఇవ్వవలసిన పరిహారం రూ.150కోట్లు, మొత్తం రూ.7721కోట్ల బాకీ ఉంది. మన రాష్ట్రంలో దాదాపుగా 67 శాతం నుండి 70శాతం ప్రజల వృత్తి వ్యవసాయం కాబట్టి, ఈ వ్యవసాయదారులను కాపాడడానికి చర్యలు తీసుకోవాలి. ఈ బకాయిల లిస్టును తమరి ద్వారా మంత్రిగారికి పంపిస్తాను. దయచేసిఆ విషయాన్ని పరిశీలించి రైతులకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:-** అధ్యక్షా, గౌరవ ఎల్ఓపి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, పరిశీలిస్తాం.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(b)**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, అర్బన్ ఏరియాస్‌లో ఎవరైతే సంచార జాతుల వాళ్లుంటారో వాళ్ల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఈ సంవత్సరం ప్రప్రథమంగా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశాం. ఆ పాఠశాలల నిర్వహణ సర్వశిక్షా అభియాన్ ద్వారా జరుగుతోంది. అదే సర్వశిక్షా అభియాన్ ద్వారా నిర్వహణ జరిగే కెజిబివి లలో పని చేసే స్పెషల్ ఆఫీసర్స్‌కి నెలకు రూ.25,000/- ఇస్తున్నారు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్స్‌కి మాత్రం రూ.20,000/- ఇస్తున్నారు. కెజిబివి లలో పని చేసే సిఆర్‌టిలకు రూ.20,000/- ఇస్తున్నారు, అదే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పని చేసే సిఆర్‌టిలకు మాత్రం రూ.15,000/- ఇస్తున్నారు. రెండూ కూడా రెసిడెన్షియల్ ప్యాట్రన్‌లో నిర్వహించబడే పాఠశాలలు కాబట్టి ఒకే రకమైన రెమ్యునరేషన్ ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా ఈ ప్రత్యేక ప్రస్తావన చేస్తూ గౌరవ ఉప ముఖ్యమంత్రి(విద్యాశాఖ)గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, ప్రభుత్వ చీఫ్ విప్, గౌరవనీయులు పాతూరి సుధాకర్ రెడ్డిగారు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వపరంగా పరిశీలిస్తాం.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(c) **శ్రీ పూల రవీందర్(ఉపాధ్యాయ నియోజక వర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి నిర్ణయం తీసుకొని, ఈరాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారులు, ఇందులో మీడియా మిత్రులను కూడా చేర్చి, అన్‌లిమిటెడ్‌గా ఎన్ని లక్షలు ఖర్చయినా ప్రభుత్వమే భరించేలా హెల్త్ కార్డులు జారీ చేయడం జరిగింది. ఇది మంచి కార్యక్రమం.

రాష్ట్రంలో మోడల్‌స్కూల్ టీచర్స్ ఉన్నారు, వాళ్లు లిమిటెడ్ సంఖ్యలో ఉన్నారు. వాళ్లకు మెడికల్ రీయింబర్స్‌మెంటు సౌకర్యం లేదు, సర్వీసు రూల్స్ కూడా ఇంతవరకు ఫ్రేమ్ కాలేదు. తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి(విద్యాశాఖ) గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మోడల్ స్కూల్ టీచర్స్‌కి మెడికల్ రీయింబర్స్‌మెంటు సౌకర్యం కల్పించడంతోబాటు సర్వీసు రూల్స్ కూడా ఫ్రేమ్ చేస్తే, వాళ్ల ఉద్యోగ నియమ నిబంధనలు నిర్దిష్టంగా తీసుకోబడతాయి. కాబట్టి ఆమేరకు చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు పూల రవీందర్‌గారు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాం.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(d) **శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు. ఈమధ్య ట్విట్టర్‌లో కూడా స్పందిస్తూ, సమస్యలను పరిష్కరిస్తున్నారు. We will appreciate. మంత్రులు రొటీన్‌గా నోట్ చేసుకుంటారు. కానీ, ఇది చాలా సీరియస్ అంశం కాబట్టి, కాస్త గట్టిగా నోట్ చేసుకోవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, గండిపేట చెరువుకు గండం పొంచి ఉన్నది. నిజాంకాలంలో శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి సహకారంతో ఈ చెరువుని నిర్మించడం జరిగింది. దీనివల్ల షేక్‌పేట, మణికొండ, హకీంపేట నుండి ఆసిఫ్ నగర్ తదితర ప్రాంతాల ప్రజలకు నీటి వసతి కల్పించబడింది.

ఈ చెరువుపై అనేకమంది బిల్డర్లు, బడాబాబులు, రాకపోకలను స్తంభింపజేసి, షార్ట్‌కట్ పద్ధతుల్లో నిర్మాణాలను చేపడుతున్నారు. దాని కాలువలపైన యథేచ్ఛగా రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయమై అనేక మీడియాల్లో, పత్రికల్లో కూడా వార్తలు రావడం జరిగింది. ఈ అక్రమ నిర్మాణాల విషయమై గతంలో ఎన్నో ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ, అవి కేవలం ఫైళ్లకే పరిమితమయ్యాయి.

ఇలా నిర్మాణాలు చేపట్టడం వల్ల, కాలువలను బ్లాక్ చేయడం వల్ల ఈ కాలువలు పూడుకుపోయి, 40 శాతం త్రాగునీటిపై ప్రభావం చూపే ప్రమాదముంది. కాబట్టి, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, గౌరవ మంత్రిగారు ఆకస్మిక తనిఖీ చేయడమో లేదా, సంబంధిత శాఖ తరఫున ఒక టాస్క్‌ఫోర్స్‌ను పంపించి గానీ, చారిత్రక కట్టడం క్రింద నమోదైన ఈ గండిపేట చెరువును, కాలువలను రక్షించేందుకు తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు 'గండిపేటకు పొంచివున్న గండం,' శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారికి సంబంధించిన ప్రతిపాదనల గురించి చాలా స్పష్టంగా చెప్పారు. రొటీన్‌గా కాకుండా, గట్టిగా నోట్ చేసుకోవడం జరిగింది.

11.40 ఉ. (ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(e) **శ్రీమతి ఆకుల లలిత (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, ఈరోజు నవంబరు 14, పిల్లల దినోత్సవం. ఇది అందరికీ తెలిసిన విషయమే. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటి ప్రధాని అయిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గారి జన్మదినం, ఇది పిల్లల దినోత్సవం. ఈరోజు ప్రధాని మోదీగారు, వారి ఫోటో పెట్టుకొని పేపర్లలో 'మధుమేహ దినోత్సవము' అని ప్రకటనలిచ్చారు. కానీ, ఈరోజు పిల్లల దినోత్సవం అనే విషయాన్ని మరచిపోయారు. మన తెలంగాణ సాంప్రదాయం ప్రకారం మనం పెద్దలని గౌరవించాలి. కాబట్టి, మొదటి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గారికి నివాళులు అర్పించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా వారు చెప్పింది పాటిస్తాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

**మిస్టర్ ఛైర్మన్:–** గవర్నమెంట్ పిటిషన్స్...

## 3. పిటిషన్స్

(a) **శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్):–** అధ్యక్షా, తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో కీలక భూమిక పోషించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించిన పిటిషన్. 01.09.2004 తరువాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు వారి ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక భద్రత కల్పించని, వృద్ధాప్యంలో భద్రత కల్పించని సి.పి.ఎస్. సిస్టమ్‌ను రద్దు చేయాలని పిటిషన్ ఇవ్వడం జరిగింది. వారి న్యాయమైన కోరికకు సంబంధించి కౌన్సిల్‌లో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే, వాళ్ళకి న్యాయం చేసినట్లవుతుందని మనవి చేసుకుంటూ ఈ పిటిషన్‌ను తమరి ద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది.)

(b) **శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్, తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్, తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ లెక్చరర్స్ అసోసియేషన్.., వీరందరూ కూడా 'యు.జి.సి. సిఫారసుల మేరకు మా కాలేజి లెక్చరర్స్ యొక్క సూపరాన్యుయేషన్ వయస్సును పెంచే అవకాశాన్ని పరిశీలించవలసిందిగా కోరుతూ' ఒక పిటిషన్‌ను నాకు ఇవ్వడం జరిగింది. ఆ పిటిషన్‌ను తమరి ద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది.)

(c) **శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్):–** అధ్యక్షా, ప్రభుత్వం ఏదైనా చట్టం చేస్తే, పథకాన్ని ప్రవేశపెడితే, వాటిని సవ్యంగా అమలు పరచవలసిన బాధ్యత వి.ఆర్.ఓ.ల పైన ఉంటుంది. వి.ఆర్.ఓ.లు క్షేత్రస్థాయిలో చాలా కాలంగా పనిచేస్తూ ఉన్నారు. వారి డిమాండ్‌లు కూడా చాలా కాలంగా పెండింగులో ఉన్నాయి. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ అయినటువంటి 'కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ మిషన్ కాకతీయ, హరిత హారం' వంటి ఏ ప్రభుత్వ కార్యక్రమాన్ని తీసుకున్నప్పటికీ, వి.ఆర్.ఓ.లు క్షేత్రస్థాయిలో పనిచేయవలసిన అవసరం ఉంది. కాబట్టి, వారికి చాలాకాలంగా పెండింగులో ఉన్న ప్రమోషన్ల విషయంలో తగు చర్యలు తీసుకుని, వారికి వెంటనే సీనియర్ అసిస్టెంట్లుగా లేదా తహశీల్దారులుగా ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ ఇచ్చిన పిటిషన్‌ను తమరి ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు అందజేయడం జరిగింది.)

**మిస్టర్ ఛైర్మన్:–** తేనీటి విరామం కొరకు సభను 15 నిమిషాల పాటు వాయిదా వేయడమైనది.

(తేనీటి విరామం కొరకు సభ ఉదయం గం.11.35 ని.లకు వాయిదా పడింది.)

**12.00 మ.**

**(AFTER TEA-BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.05 PM)**

**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

**మిస్టర్ ఛైర్మన్ :** ఈరోజు సభ్యులకు మరియు మీడియా సిబ్బందికి అందరికీ కూడా భోజనం ఏర్పాటు చేయబడ్డది. దయచేసి అందరూ కూడా భోజనానికి రావలసిందిగా కోరుతున్నాను.

**IV. ప్రభుత్వ బిల్లులు**

**1. తెలంగాణ భూమిపై హక్కులు మరియు పట్టాదారు పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు, 2017 (2017 సం.పు ఎల్. ఎ. బిల్లు నెం. 12)**

MR. CHAIRMAN:- Now, we shall take-up Government Bills. I request the Deputy Chief Minister (Revenue) to move the motion:

SRI MOHAMMED MAHAMOOD ALI, DEPUTY CHIEF MINISTER (REVENUE):-

Chairman Sir, I beg to move that:

"The Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2017 (L.A. Bill No.12 of 2017) (as passed by the Telangana Legislative Assembly)" be considered.

MR. CHAIRMAN:- Motion moved. I request the Minister to explain the salient features of the Bill.

SRI MOHAMMED MAHAMOOD ALI, DEPUTY CHIEF MINISTER (REVENUE):-

جناب محمد محمود علی(Janab Md.Mahmood Ali): صاحب! تلنگانہ اسٹیٹ بننے کے بعد زمین کے بارے میں بہت سے فائلس تھے بالخصوص پٹہ پاس بک کے تھے اور زمین کا ریکارڈ بھی برابر نہیں تھا۔ 1930ء کے درمیان تھوڑا سا کام ہوا' مگر جیسا ہونا تھا نہیں ہوا' سی ایم صاحب ن کی خاص دلچسپی کی وجہ سے Purification of Land Records پورے تلنگانہ میں ایک ساتھ زمین کو purificate کیا جارہا ہے۔ ایسا کرنا بہت ضروری تھا کیوں کہ ریکارڈ میں جگہ جگہ خامیاں تھیں۔ چھوٹے کسان اس کی اصلاح نہیں کر سکتے تھے۔ موروثی جائیدادوں کے مسائل دادا کے زمانے سے ہو کر پوتا پاتی تک حل نہیں ہوئے' والد کو بھی زمین نہیں مل سکی علاوہ ازیں Land Litigation کچھ زیادہ ہی تھے۔ اس لیئے محترم سی ایم صاحب نے خاص طور پر گرام سبھاؤں کا اہتمام کیا۔ پیچیدگیوں کو دور کرنے Succession Certificate نکالنا پڑتا ہے یہ ایک غریب آدمی کے بس کی بات نہیں ہے وہ کورٹ کے چکر نہیں لگا سکتا۔ اس کے لئے محترم سی ایم صاحب نے غریب کسانوں اور گاؤں کے ساتھ مشاورت کی۔ نئے پاس بکس میں Security Feature Passport ہیں۔ پٹہ پاس بک کو اہم ترین document بنایا جارہا ہے' اور اس کی quality بھی عمدہ ہے۔ سی ایم صاحب نے کئی پاس پورٹس دیکھے جس میں بہت زیادہ security features ہیں' اسی طرز پر پاس بکس تیا کئے جارہے ہیں۔ ایسا کرنے سے نقلی یا جعلی پاس بکس کا احتمال ختم ہو جائے گا۔ پہلے کی پاس بک کو چھتہ بازار یا کسی اور جگہ چھپوائی جاسکتی تھی لیکن اب ایسا نہیں کیا جاسکتا۔ اس میں entry کی جو سیاہی ہے' وہ خاص ہے اور اس سے ہی لکھ سکتا ہے۔ جیسا کہ آج کل دوسرے پاس بک ہیں جس میں کسی بھی قلم سے کوئی بھی لکھ سکتے ہیں۔ اس میں کسی اور قلم سے نہیں لکھ سکتے بلکہ صرف MRO ہی اس میں لکھا کا سکتا ہے۔ گورنمنٹ کے Succession orders یا Court orders کیلئے 90 دن تک ان کو وقت دیا جاتا تھا لیکن اب اس کو 30 دن کیا گیا ہے۔ اور غیر نزاعی پٹہ دار کی زمین میں باٹے داروں کے ناموں کی عدم شمولیت دعویدار کو اس میں اپنے نام کی شمولیت کا حق رہیگا اس طرح وہ اپنا حق حاصل کرسکتا ہے۔ اس کے بعد پٹہ پاس بک ٹائٹل کو De-reserve کیا جارہا ہے اور پہلی مرتبہ ایک ہزار آئی ٹی ماہرین کو اس میں لیا جارہا ہے جن کو سی ایم صاحب اپائنٹ کر رہے ہیں' اور جو ریکارڈ update کرنے کی مہارت رکھتے ہوں ان ہی کا تقرر کیا جائیگا۔ قرض کا جہاں تک معاملہ ہے مثال کے طور پر میرا اسٹیٹ بینک میں اکاؤنٹ ہے' مگر میں سنٹرل بینک سے پیسے withdraw کرتا ہوں' اور ایک ہی منٹ میں slip مل جاتی ہے کہ آپ کا اتنا balance گیا اور اتنا ہے۔ اس طریقہ سے اس ریکارڈ کو بھی update کیا جارہا ہے اور لون لینے کے لیئے' اس میں پاس بک داخل کرنے کی ضرورت نہیں پڑے گی۔ کیوں کہ پٹہ اور پاس بک دونوں کو ملا کر ایک کیا جارہا ہے۔ اگر کوئی شخص بینک لون کے لئے جائیگا تو اس کو ہر جگہ پاس بک پیش کرنے کی ضرورت نہیں ہو گی۔ کیوں کہ 100% اس کو آن لائن کیا جارہا ہے۔ اس میں جاگیر لینڈ' گورنمنٹ لینڈ ایک دوسرے میں ضم نہیں ہونگے بے نامی زمین کے لئے پٹہ دار پاس بک فراہم کیا جائے گا' اور انہیں دستاویزات نہیں دیئے جائیں گے بلکہ پٹہ ریکارڈ دیا جائے گا۔ ہمارا نیا اسٹیٹ بنا ہے۔ اس میں ابھی تک اے پی کا پٹہ تھا۔ ہمارے تلنگانہ کا بھی ضروری ہے' اس کے لئے بل لایا گیا' میں آپ سے یہ گزارش کرتا ہوں کہ اس بل کو پاس کیا جائے۔

CHAIRMAN:- Now, discussion on consideration of the Bill.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, ఈ బిల్లు అవసరం, నేపథ్యం అంతా కూడా బిల్లులో పొందుపరచడం జరిగింది. భూ రికార్డులు ఒక సైంటిఫిక్ ఆస్పెక్ట్‌లో ఉండాలని, గందరగోళానికి తెర దించాలని, రక రకాల పేర్లతో ఉన్నటువంటి డిక్రీలు గానీ, యాక్ట్‌లు గానీ అన్ని వదాలను తీసేసి సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి Supreme Court Judgment in Civil Appeal No.392/1956 జడ్జిమెంట్‌ను కూడా కోట్ చేయడం జరిగింది. దీనియొక్క సెంట్రల్ ఐడియాని, ఈ బిల్లు తీసుకువస్తున్న నేపథ్యాన్ని పూర్తిగా స్వాగతిస్తూ, కొన్ని అంశాలు మీద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని అనుకుంటున్నాను.

తప్పనిసరిగా సామాన్యుడికి, రైతుకు ఓనర్‌షిప్ అనేది ఒక జిగ్‌జాగ్‌గా ఉండకుండా ఒక పద్ధతిగా, సైంటిఫిక్‌గా ఉండడం బాగుంటుంది. ఎక్కడికి పోయినా వారికి సిద్ధించినటువంటి హక్కుల ప్రకారం క్రెడిట్ ఏజెన్సీలు లోన్స్ ఇవ్వడంలో, బ్యాంక్‌లు లోన్స్ ఇవ్వడంలో పనికి వచ్చే అంశమని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం 31-12-2017 వరకు భూ ప్రక్షాళన చేయబడుతుందని చెప్పింది. ఇప్పటికే ముఖ్య కార్యదర్శి గారు క్రాప్ లోన్ సమయంలో పాస్ పుస్తకాలు అడగవద్దని స్టాండింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. అది కార్యరూపం దాల్చే సమయంలో, రైతులు లోన్స్ పొందే సమయంలో బ్యాంకులు గానీ, ఇతర క్రెడిట్ ఏజెన్సీలు అనేక రకాలుగా కొర్రీస్ వేసి చిన్న, సన్నకారు, మధ్య తరహా రైతులను ఇబ్బంది పెట్టడం జరిగింది. చాలాచోట్ల బ్యాంకులల్లో వారి డైరెక్షన్స్‌ని ఇంప్లిమెంట్‌చేయలేదని తెలియజేస్తున్నాను. ఇప్పటికి కూడా పట్టాదారు పాస్ పుస్తకాలు అక్కడే ఉన్నాయి.

మియాపూర్ వ్యవహారం బయటకు వచ్చిన తరువాత పైగా ప్రాపర్టీస్, సిటీ చుట్టు ప్రక్కల అనేక రకాల పేర్లతో ఉన్నటువంటి వాటిని మెన్షన్ చేశారు. నేను దాంట్లోకి పోవడం లేదు.

సెక్షన్-4లో "Any person acquiring by succession, survivorship, inheritance, partition,...." ఈ 'Any person' అనే స్థానంలో సంబంధిత "affected person" అని పెడితే బాగుంటుందనేది నా ఆలోచన. 'Any person' అంటే, ల్యాండ్ గ్రాబింగ్ వారు గానీ, ఇంకెవరో, ఇంకెవరో రక రకాల వారు ఇందులో దూరితే చాలా ఇబ్బందులు వస్తాయి. అసలే ఇప్పుడున్నటువంటి చట్టాల లొసుగుల్ని అనేక రకాలుగా ఉపయోగించుకొని వేలాది, లక్షలాది ఎకరాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమై వారు ఇప్పుడు హోల్డ్ చేస్తున్నటువంటి పరిస్థితులున్నాయి.

వీటన్నింటిని ప్రక్షాళన చేయలనే ఉద్దేశ్యం, సదుద్దేశ్యం ఏ ప్రభుత్వం చేసినా, మా ప్రభుత్వం చేసినా, ఈ ప్రభుత్వం చేసినా ఇందులో వేరే డిస్‌ప్యూట్ లేదు.

భూమి యొక్క స్వాధీనదారుగా ఏదేని హక్కును ఆర్జించిన ఎవరైనా వ్యక్తి, తాను ఆర్జించినట్టి హక్కును, అట్టి ఆర్జించిన తేదీ నుండి ముప్పై దినములలోగా తహసిల్దారుకు వ్రాత పూర్వకముగా తెలియపరచ వలెను అని అన్నారు. దానిని ముప్పై దినములలోగా కాకుండా యాభై దినములలోగా అని చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఎక్కడైనా ఎవరైనా చనిపోతే ఆ కార్యక్రమానికే దాదాపు 10, 15రోజులు అవుతుంది. ఇంకా ఎక్కడైనా ఏమైనా జరిగితే అక్కడా కొన్ని రోజులు పోతాయి. అలాగే ఏదైనా unforeseen aspects జరిగితే, implementation mechanismలో ఇబ్బందులు వస్తాయి. కాబట్టి, ఆ 30రోజలను 50రోజులుగా చేయాలని సూచిస్తున్నాను.

అలాగే ఎవరైతే ఎన్‌ఆర్‌ఐలు ఫారిన్‌లో ఉండి ఇక్కడ హోల్డింగ్స్ కలిగి ఉన్నారో వారి భూమి మీద వారికి ప్రొటెక్షన్ ఉండేటట్లు ఉండాలి. కాబట్టి, Sec.6-Cలో గానీ, forwarding credit agencies అని అన్నారు. ఆ credit agenciesని ఫోర్స్ చేయకుండా ఏదైనా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఈ మూడు విషయాలను బిల్లు ఇంప్లిమెంటేషన్ సమయంలో ప్రభుత్వం పరిశీలించాలని మీద్వారా తెలియజేస్తూ, ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు:-** అధ్యక్షా, భూ ప్రక్షాళన గురించి ప్రభుత్వం ఏదైతే చట్టం తీసుకువస్తున్నారో దానిగురించి, దానివల్ల కలిగే లాభాలను గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు సవివరంగా వివరించడం జరిగింది. దాదాపు 90 సంవత్సరాల క్రితం ఈ భూ రికార్డులను వెరిఫై చేయడం జరిగింది. ఇప్పుడు ఎక్కడ చూసినా కూడా భూమి ఒకరు సాగు చేస్తున్నారు, రికార్డుల్లో ఒకరు ఉంటున్నారు.

మేము ఎన్నో గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసినప్పుడు ఈ భూ ప్రక్షాళన విషయంలో రైతుల కళ్లల్లో ఆనందం కనిపించింది. రెవెన్యూ అధికారులు మొదలే 1బి ఫాం ఇచ్చి మీ భూమి సరిగ్గా ఉందా, లేదా చూసుకొని ఒకవేళ సరిగ్గా లేకపోతే మాకు కంప్లేంట్ ఇవ్వండని చెబుతున్నారు. ఇలా ఒక చక్కటి ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఈ బిల్లును తీసుకువస్తున్నారు. అలాగే మండల తహసిల్దారు గారే రిజిస్ట్రార్‌గా వస్తున్నారని అంటున్నారు. ఎవరైతే భూమిని అమ్ముతున్నారో, అమ్మగానే ఆ భూమి కొనేవారి పేరుమీద ఇమీడియట్‌గా ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ అవడం జరుగుతుందని చెబుతున్నారు. గతంలో మ్యుటేషన్ చేసుకోవాలంటే చాలా ఇబ్బంది ఉండేది. అలాంటి వాటిని ఫెయిర్‌గా భూమిని అమ్మగానే అమ్మిన వారి పాస్‌బుక్‌లోంచి తొలగించి కొనుగోలు చేసిన వారి పాస్‌బుక్‌లో ఎంట్రీ అవడం అనేది చాలా మంచి పద్ధతి. ఇలా ఎలాంటి చిక్కులు లేకుండా ఇలాంటి బిల్లును తీసుకువచ్చినందుకు ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు కూడా కొన్ని సూచనలు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ భూ ప్రక్షాళన విషయంలో అధికారులతో మాగ్జిమమ్

స్టడీ చేసి ఈ చక్కటి బిల్లును తీసుకువచ్చారు. కాబట్టి, ఈ బిల్లును యునానిమస్‌గా అందరు కూడా యాక్సెప్ట్ చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ కర్నె ప్రభాకర్‌:–** అధ్యక్షా, కొత్త రాష్ట్రంలో అనేక అంశాల్లో అనేక సవరణలు చేసుకోవాల్సిన నేపథ్యంలో ఈరోజు ప్రధానంగా భూమికి సంబంధించిన విషయంలో అనేక రకాలైనటువంటి సాలెగూడు లాంటి సమస్యల్ని, తెలంగాణ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను సరిచేయడం కోసం ఈ పట్టాదారు పాసు పుస్తకాల చట్టాన్ని సవరిస్తూ బిల్లును తీసుకురావడం చాలా సంతోషం.

ఈ సవరణకు సంబంధించినటువంటి విషయంలో ఇంతకుముందు మిత్రులు చెప్పినట్లుగా ఈ భూ రికార్డులు ఎప్పుడో 85 సంవత్సరాల క్రితం చేసినటువంటిది. కాబట్టి, అనేక రకాలైనటువంటి ఇబ్బందులున్నాయి. ఇక్కడ ఉన్నటువంటి భూములు మనందరికీ తెలుసు జామీను భూములు, దర్గా, మసీదు, చర్చీలకు సంబంధించిన భూములు, దేవాలయాలకు సంబంధించిన భూములు అనేటువంటి అనేక రకాలైన పేర్లతో మన తెలంగాణలో భూములు కనిపిస్తాయి.

దేశవ్యాప్తంగా చూస్తే, ఇంత టిపికల్‌గా ఇన్ని రకాల భూములు ఉన్నటువంటి ప్రాంతాలు చాలా తక్కువగా కనిపిస్తాయి. ఎందుకంటే, మనం ఆనాడు బ్రిటీష్‌ఏలుబడిలో లేకుండా ప్రత్యేక రాజ్యంగా కొనసాగాము. కాబట్టి, మనకు ప్రత్యేకమైనటువంటి పరిస్థితులున్నాయి.

అటువంటి పరిస్థితుల్లో ఇంతకుముందు మిత్రులు చెప్పినట్లుగా కొన్ని చిక్కుముడులని సవరిస్తూ చేస్తున్నటువంటిది, అలాగే పహాణీల్లో దాదాపు 31 కాలమ్స్ ఉంటాయి. ఆ 31 కాలమ్స్‌లలో ఏమి వ్రాస్తారో, ఏమి వ్రాయకూడదో అసలు ఆ పట్టాదారుకే అర్థం కానటువంటి పరిస్థితి. కేవలం ఎక్స్‌పర్ట్స్‌కే అర్థం అవుతుంది. ఇప్పుడున్నటువంటి పరిస్థితికి అనుగుణంగా సవరిస్తూ ఆ కాలమ్స్‌ని తక్కువ చేస్తే బాగుండుననే అభిప్రాయం రైతుల పక్షాన ఉంది. కాబట్టి, రాబోయే కాలంలో ఆ కాలమ్స్‌ని కూడా సవరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతుకు నాలుగైదు ప్రాంతాల్లో భూములుంటాయి. ఉదాహరణకు నా పేరు మీద ఉన్నటువంటి 20 ఎకరాల భూమి అక్కడక్కడ ఐదు ఎకరాలు, ఐదెకరాల చొప్పున నాలుగు ప్రాంతాల్లో వివిధ సర్వే నెంబర్లతో భూములుంటాయి. అట్లా కాకుండా ఆ నాలుగు ప్రాంతాల్లో ఉన్నటువంటి నాలుగు భూములకు ఒకే సర్వే నెంబరు ఇస్తే, పేరు కొట్టగానే నా పేరుమీద ఉన్నటువంటి సర్వే నెంబర్‌తో ఎక్కడెక్కడ భూములున్నాయనేది తెలిసిపోయే విధంగా ఉంటుంది. కాబట్టి, ఆవిధంగా చేసినట్లయితే ఇంకా బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

రిజిస్ట్రేషన్ తరువాత మ్యుటేషన్ చేయించుకోవడానికి సంవత్సరాలు పడుతోంది. చాలా మంది చాలా ఇబ్బందులు పడుతుంటారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఎంత ఇబ్బంది అవుతుందో, ఆ తరువాత పాస్ పుస్తకాలు తీసుకోవడం కూడా అంతే ఇబ్బంది అవుతోంది. కాబట్టి, ఎక్కడైతే రిజిస్ట్రేషన్ చేస్తారో అక్కడే ఆటోమేటిక్‌గా ఎమ్మార్వో గారు మ్యాన్‌డేటరీగా మ్యుటేషన్ చేసి ఇంటికి పంపించే పద్ధతిని కూడా చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రిజిస్ట్రేషన్ అయ్యాక, సంవత్సరం, రెండు సంవత్సరాల తరువాత మ్యుటేషన్ కావడం సరైన పద్ధతి కాదు. కాబట్టి, వారం రోజులా, పది రోజులా, పదిహేను రోజులా లేదంటే నెల రోజులా అనే ఒక పరిమిత సమయంలో పాస్ పుస్తకాలు చక్కగా రైతు ఇంటికి వచ్చే పద్ధతిలో చేసినట్లయితే ప్రజలకు, రైతులకు రిలీఫ్ ఉంటుందని మీద్వారా గుర్తు చేస్తూ ఈ సవరణలు చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, సెలవు.

12.20 ప.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజకవర్గం –మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):–** అధ్యక్షా, ఈ బిల్లును స్వాగతించాల్సిన అవసరమున్నది. గతంలో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో చాలా విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం యొక్క effortsను ప్రశంసిస్తున్నాను. చాలా మంది బ్యాంకులలో పాస్‌బుక్‌లను దుర్వినియోగపరచి, దొంగ పాస్‌బుక్‌లు పెట్టి లోన్ తీసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి. వాటి విషయంలో భవిష్యత్తులో ఎటువంటి సమస్య రాకుండా, పాస్‌బుక్‌ను దుర్వినియోగపరచిన రైతులు బాధలకు గురికాకుండా చూడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది. లోను మంజూరు చేసేటప్పుడు ఒకసారి కంప్యూటర్‌లో ఫీడ్ చేసిన తరువాత, ఆ పాస్‌బుక్‌ను మార్ట్‌గేజ్ పెట్టుకోకుండా రైతులకు తిరిగి ఇచ్చేస్తే బాగుంటుంది. అలాగే, చట్టంలోని రూల్స్‌ను సులభరీతిలోకి తీసుకురావలసిన అవసరముంది. ఎందుకంటే, రైతుల్లో చాలామంది నిరక్షరాస్యులున్నారు. Electronically maintain చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ చట్టం విజయవంతం కావాలంటే, ఆ కంప్యూటరైజ్‌డ్ సిస్టమ్ కూడా

ఉపయోగపడుతుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): صاحب! پونگولیٹی سدھا کر ریڈی صاحب' وینکٹیشورلو صاحب 'کرنے پر بھاکر صاحب' رام چندر راؤ صاحب کا شکریہ ادا کرتا ہوں کہ اس بل کا انہوں نے کیا گیا ہے۔ سدھا کر ریڈی صاحب نے بتایا کہ پاس بک جس کے بینک میں ہوتی ہے تو ان کو بھی ضرور پٹہ دیا جائے گا اور جو پاس بک بنائی گی وہ بہت scientific ہے اور اس کو 26-01-18 سے شروع کیا جارہا ہے۔ باضابطہ طریقہ سے محترم چیف منسٹر صاحب نے کم از کم Purification of Revenue Records کے لئے 200 گھنٹوں تک سینئر RDOs سے مشورہ لیا۔ کیوں کہ وہ کافی تجربے کار تھے اور بہت سے میٹنگز بھی کرتے رہے۔ اس کے بعد یہ discision لیا گیا کہ ریکارڈ کو زیادہ سے زیادہ صاف وشفاف بنایا جائیگا۔ لہذا اس کے لئے 30 دن کا وقت مختص کیا گیا ہے۔ میں ایک بات راملو نائک صاحب کو یہ بتانا چاہتا ہوں کہ اس میں کوئی نیا آدمی application نہیں دے سکتا' صرف زمین سے affected آدمی ہی درخواست دے سکتا ہے۔ ایسا نہیں کہ کوئی بھی لینڈ گرابرس درخواست دے کر کسی کو پریشان کرے ایسا نہیں ہے۔ زمین خاندانی وراثت سے تعلق رکھتی ہے اور اگر اس کے ساتھ انصاف نہیں ہوا تو پھر وہ آدمی وہاں جاکر MRO کو انصاف کیلئے درخواست دے سکتا ہے۔ لاتعلق آدمی جاکر درخواست نہیں دے سکتا اور کورٹ کے آرڈر کی طرح Succession Certificate بنائے ہیں اور سپریم کورٹ میں کسی بھی چیز کے لئے 50 days کا مطالبہ کیا گیا۔ پہلے یہ 90 دن تھا لیکن سی ایم صاحب چاہتے ہیں کہ ہر کام جلد سے جلد ہو جائے۔ آج کل سب کچھ آن لائین ہو چکا ہے۔ کوئی امریکہ میں رہتا ہو یا کہیں اور وہ آن لائین زمین کا ڈاٹا بھیج سکتے ہیں لیکن آرڈر یہیں سے لینا پڑیگا۔ ہندوستان سے باہر کا آرڈر نہیں رہتا اس کے لئے 30 دن کا وقت دیا گیا ہے۔ اس معاملہ پر اسمبلی میں discuss ہوا اور اس کے بعد 30 دن ہی کیا گیا۔ اگر 30 دن کے اندر submit کریں گے تو جلد از جلد ان کی کاروائی کی جائیگی۔ وینکٹیشورلو صاحب نے کہا کہ آئی ٹی فارم جو دے رہے ہیں۔ اس سے بہت سے چیزوں میں سہولت ہو رہی ہے اور یہ تحصیلدار کے ذریعہ فوراً آن لائن کیا جارہا ہے۔ دستاویزات جیسا mutation ہو جائیں گے' پہلی مرتبہ ریونیو ڈپارٹمنٹ میں' اور اس میں آئی ٹی ڈپارٹمنٹ کا داخل نہیں ہوتا تھا۔ ہمارے آئی ٹی منسٹر بھی یہیں بیٹھے ہوئے ہیں۔ ان کے ذریعہ IT expert کے جو بیچ گئے ہیں ان کا بھی Immediate Mutation کیا جائے گا اس سے پہلے بھی یہ بات میں نے کہی ہے' اور سی ایم صاحب نے کئی مرتبہ میٹنگ میں یہ کہا کہ کہیں بھی کسی بھی بینک سے اگر پیسہ نکالیں گے' تو فوراً ایک ہی منٹ میں آپ کو رپورٹ آجاتی ہے۔ اس طرح ہر چیز آن لائن ہوگئی ہے۔ اب تک یہ ہوتا تھا کہ کوئی بھی temporary اِن سے یا اُن سے آن لائین کرواتے یا پھر MRO online کرتے یا کچھ VRO کرتے تھے' اور جو پڑھے لکھے ہوتے وہ آن لائن کرتے تھے۔ لیکن اب تقریباً ایک ہزار کا ب باضابطہ عملہ لیا جارہا ہے وہ ہر حالت میں اس کو ضرور آن لائین کریں گے' کسی بھی مقام سے آپ آن لائین پر ریکارڈ کو دیکھ سکتے ہیں۔ اس طریقہ سے بھی جو ضروری کاغذات ہیں' وہ بھی انہیں مہیا کر سکتے ہیں' اور پھر کرنے پر بھاکر صاحب نے صاحب نے سادہ بیع نامہ کے تعلق سے جو کہا یہ بہت بڑا مسئلہ تھا۔ سادہ بیع نامہ کے لیئے محترم سی ایم صاحب نے پہلے بھی اس تعلق سے کہا ہے۔ وہ پہلی مرتبہ درخواست دیئے

ہیں۔ اس طرح لاکھوں لوگوں کو اس کی پٹہ پاس بکس دیئے جائیں گے۔ درگاہ وقف لینڈ' endowment لینڈ کے لئے ضرور خیال رکھا جائیگا۔ کیوں کہ ہمارے بڑے لوگوں نے اس کو ہمارے لیئے وقف کیا تھا' چاہے وہ endowment ہو یا وقف بورڈ میں ہو' وہ آنے والی نسل کی ترقی کے لیئے ہے۔ پہانی کے فارم میں 31 کالم تھے۔ اگر کوئی کچھ لکھ دیتا تو پریشان ہونا پڑتا تھا۔ سی ایم صاحب نے سینئر لوگوں اور ہمارے ڈپارٹمنٹ کے افسران کے ساتھ مل کر خاص طور پر ہمارے Additional Chief Secretary صاحب سے اس مسئلہ پر تفصیلی discuss کیئے۔ پہلے ریونیو میں نظام اسٹیٹ کے زمانے میں جو پاس بک ہے آج بھی وہی چل رہے ہیں۔ لوگ فصل کونسی بو رہے ہیں' پیسہ کتنا چاہیئے' کس سے کتنا ٹیکس وصول کرنا ہے' اس میں کالم بہت زیادہ تھے۔ اس نئے طریقہ سے الٹا کسانوں کو حکومت مدد ہو رہی ہے۔ پہلے کی حکومتیں کسانوں سے پیسہ لیا کرتی تھیں۔ اب کالم بہت کم کیئے جارہے ہیں اس سے کسانوں کو نقصان پہنچنے کا سوال ہی پیدا نہیں ہوتا۔ رام چندر راؤ صاحب نے کہا' جیسا کہ چھتہ بازار میں یہ دو سے تین روپے میں یہ فارم چھپ جاتے ہیں۔ لیکن اب جو پاس بک بنائی جارہی ہے' وہ پاس پورٹ کی طرح ہے' اور محترم سی ایم صاحب نے اس میں ایک کام یہ بھی کیا ہے کہ کسی کو ریونیو ڈپارٹمنٹ جانے کی نوبت نہیں آئے گی۔ زمین لینے کے بعد رجسٹریشن کرتے ہوئے ایم آر او آفس سے Mutation کرکے' جیسا رجسٹر پوسٹ کرتے ہیں اور پھر اس کی پورٹ بھیج دی جاتی ہے' اسی طرح دستاویز جمع کرکے رجسٹریشن کرنے کے بعد کسی کو بھی رجسٹریشن آفس جانے کی ضرورت نہیں پڑے گی۔ اس کو Mutation کرکے 72 hours میں اسپیڈ پوسٹ کے ذریعہ اس کے دستاویزات بھیج دئے جائینگے اور اس پاس بک میں بہت سارے security features ہیں' اگر یہ نقلی ہے تو بینک میں معاوضہ یا قرض لیتے وقت اس کا پردہ فاش ہو جائے گا۔ اسکو عملی جامہ پہنایا جائے گا' جو کچھ بھی معمولی اعتراضات جو ہیں' ان کو مدِ نظر رکھتے ہوئے شفافیت سے کام کیا جائے گا۔

MR. CHAIRMAN:- The question is:

"The Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2017 (L.A. Bill No.12 of 2017) (as passed by the Telangana Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>Clauses 2 to 11, Clause 1, Enacting Formula & Long Title:</u>**

MR. CHAIRMAN:– The question is:

"That Clauses 2 to 11, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.12 of 2017.

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title was added to the Bill.

SRI MOHAMMED MAHAMOOD ALI, DEPUTY CHIEF MINISTER (REVENUE):– Chairman Sir, I beg to move that:

"The Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2017 (L.A. Bill No.12 of 2017)" be passed.

MR. CHAIRMAN:- Motion moved. The question is:

"That the Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2017 (L.A. Bill No.12 of 2017)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## 2. <u>తెలంగాణ జూదముల (సవరణ) బిల్లు, 2017 (2017 సం.పు ఎల్. ఎ. బిల్లు నెం.15):</u>

MR. CHAIRMAN:– I request the Minister for Home to move the motion.

SRI NAINI NARSIMHA REDDY:– Chairman Sir, I beg to move that:

"The Telangana Gaming (Amendment) Bill, 2017 (L.A. Bill No.15 of 2017) (as passed by

the Telangana Legislative Assembly)" be considered.

MR. CHAIRMAN: Motion moved. I request the Minister for Home to explain the salient features of the Bill.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, తెలంగాణ గేమింగ్ యాక్ట్ 1974వ సంవత్సరం నుండి అమలులోకి వచ్చింది. పేకాట మరియు ఇతర జూదములకు లోనై సర్వం కోల్పోయి, అప్పులపాలై కుటుంబాలు చిందరవందర కావడం, ఆత్మహత్యలు చేసుకోవడం, గృహిణులు, పిల్లలు మనో వేదనకు గురి కావడం జరుగుతోంది. ప్రజల ఆర్థిక స్థితి సంక్షేమంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ జూదములపై జీరో టాలరెన్స్ విధానాన్ని ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయడానికి కృషిచేస్తుంది. ఈ సామాజిక రుగ్మతలను తుద ముట్టించడానికి ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాలుగా జూదముపై ఉక్కుపాదం మోపింది. తొలి రోజు నుండి పేకాట మరియు క్లబ్‌లను నిర్ధాక్షిణ్యంగా మూసి వేసి ఆడపడుచుల జీవితాలలో వెలుగునివ్వడం జరిగింది.

ఈరోజు రాష్ట్రంలో మహిళలు అందరూ గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ప్రభుత్వం తీసుకున్న ఇట్టి చర్యల పట్ల వారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే, పేకాట, జూదం, క్లబ్‌ల ఆటలు సాగకపోవడంతో చట్టంలోని లొసుగులను ఆసరాగా తీసుకొని, డబ్బు వాటాలను పెట్టి, ఆన్‌లైన్ జూదములను ఆడించే కంపెనీలు పుట్టగొడుగుల్లాగా విస్తరిస్తున్నాయి. ఈ ఆన్‌లైన్ పేకాట, జూదములు నిర్వహించే సంస్థలు లక్షలాది మంది యువతీ, యువకులను ఆన్‌లైన్‌లో డబ్బులు ఎరవేసి, జూదం ఊబిలోకి దించి, రాత్రి, పగలు అనే తేడా లేకుండా అనేక రకాలైన మోసాల ద్వారా వారి కుటుంబాలను చిందరవందర చేస్తున్నాయి.

హైదరాబాద్ కేంద్రంగా ఒక్కొక్క కంపెనీ సంస్థ, సాలీనా రూ.100.00 కోట్ల లాభాలను ఆర్జిస్తున్నాయి. ప్రభుత్వం పేకాట, జూదముల క్లబ్బులు మూసివేయడం ద్వారా వచ్చిన ఫలితాలను నిర్వీర్యం చేస్తూ, సామాజిక చీడ పురుగుల్లాగా తయారైనాయి. ఈ చెడు వ్యసనం విద్యార్థులు, మహిళలతో సహా సమాజంలోని వివిధ వర్గాలపై ప్రభావం చూపుతూ, పౌర భద్రతకు తీవ్ర భంగం వాటిల్లుతోంది. అలాంటి ఆన్‌లైన్ జూదముల సంస్థల వ్యవహారములను చట్టబద్ధంగా నిరోధించడానికి సదరు చట్టంలోని సంబంధిత నిబంధనలను వెంటనే సవరించాల్సిన అవసరం వచ్చింది. ఇట్టి ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆన్‌లైన్ జూదములను కూడా చేర్చుతూ, గేమింగ్ చట్టానికి తగు సవరణలు చేస్తూ, ఈ సంవత్సరం జూన్ మరియు జూలై నెలల్లో రెండు ఆర్డినెన్స్‌లను తీసుకురావడం జరిగింది. కాబట్టి ఆ ఆర్డినెన్స్‌ల స్థానంలో కొత్త మార్పులతో చట్ట రూపంలో ఈ బిల్లును తీసుకువస్తున్నాం.

ఒక సామాజిక దృక్పథంతో సమాజ శ్రేయస్సు కొరకు తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. ఈ సవరణ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి మరింత మేలు జరుగుతుంది కాబట్టి సమాజ శ్రేయస్సు కొరకు ముఖ్యంగా విద్యార్థుల, యువత, మహిళల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పార్టీలకు అతీతంగా సవరణ బిల్లుకు ఆమోదం తెలుపాలని అర్థిస్తున్నాను.

MR. CHAIRMAN: Now discussion on consideration of the Bill.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, సమాజ శ్రేయస్సు కొరకు, గ్యాంబ్లింగ్‌కు వ్యతిరేకంగా జీరో టాలరెన్స్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి "A Bill further to amend the Telangana Gaming Act, 1974" ను మేము స్వాగతిస్తున్నాము. ఇంతకు ముందు గౌరవ మంత్రిగారు చెప్పినట్లు, ఇటీవల కాలంలో ఆన్‌లైన్ వ్యవహారమనేది ఒక పెనుభూతంగా మారింది. అది వాస్తవమే. Marriot Hotel లో ఒక ఫ్లోర్‌కు 40 నుండి 50 గదులుంటాయి. అందులో 7వ అంతస్తులో కొన్ని రూములు బుక్ చేసుకొని, అక్రమంగా మినీ కేసినో నిర్వహిస్తున్నారు. అక్కడ మన పోలీస్ టాస్క్‌ఫోర్స్ వారు దాడులు జరిపి రూ.80 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అందులో సంజయ్ అగర్వాల్ అనే ఒక వ్యక్తి ఉన్నారు. ఇటువంటి ఫైవ్ స్టార్ హోటల్స్ మీద నామమాత్రపు నియంత్రణ ఉంటుంది. ఎందుకంటే రెప్యుటేషన్, బ్రాండ్ ఇమేజ్ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ వారికి కొంత స్వేచ్ఛను ఇస్తుంటారు. అటువంటిది ఉండాల్సిన అవసరం లేదని నేను అభిప్రాయపడుతున్నాను. షాడో టీములను పెట్టి అటువంటి వాటి మీద కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. తప్పకుండా రూల్స్‌ని రూపొందించేటప్పుడు ఆ విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఒక మంచి ఉద్దేశ్యంతోనే, సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని నేను ఈ విషయాన్ని చెబుతున్నాను.

గతంలో నోవాటెల్ మరియు ప్లేబాయ్ వంటి క్లబ్బులకు ప్రభుత్వం ఎప్పుడు అనుమతి ఇచ్చింది? ఇంత బ్రహ్మాండంగా జీరో టాలరెన్స్ ఉన్నప్పుడు ఇటువంటి క్లబ్బులకు ఎట్టిపరిస్థితుల్లో కూడా అనుమతి ఇవ్వడానికి వీలులేదు. అలాగే సైబరాబాద్ ఏరియాలలో కొన్ని ముఖ్యమైన ప్రదేశాలను ఎన్నుకొని, లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించుకొని కొన్ని వెబ్‌సైట్‌ల ద్వారా ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు. కాబట్టి ఈ బిల్లులో ఆ టర్మినాలజీ లేకపోయినా VPN అనే సిస్టంను గాని, ఇంకా వేరే ఏదైనా సిస్టంగాని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఇన్ని చట్టాలను తీసుకు వచ్చినప్పటికీ వారు వేరే దారిలో అటువంటి పనులకు పాల్పడుతున్నారు. కాబట్టి దానిమీద దృష్టి పెట్టవలసిన అవసరముంది. సమాజ శ్రేయస్సు కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును మేము ఆహ్వానిస్తున్నాం. సమర్థిస్తున్నాం.

**శ్రీ కర్నె ప్రభాకర్:–** అధ్యక్షా, గేమింగ్ జూదాన్ని అరికట్టడానికి సవరణ చేస్తూ, బిల్లు తీసుకురావడం చాలా సంతోషం. తెలంగాణ రాష్ట్రంలో ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో వచ్చిన మార్పులకు ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు. జూదం ద్వారా అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గౌరవ మంత్రిగారే స్వయంగా చెప్పి, దానిని సవరణ చేయాలనే ఆలోచన చేయడం చాలా సంతోషకరం. మరొక రెండు, మూడు విషయాలను గౌరవ మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను. క్రికెట్ బెట్టింగులలో వందల కోట్ల రూపాయలు టర్నోవర్ అవుతుంది. బుకీ ఎక్కడ ఉంటాడు? అసలు బుకీ ఎవరనేది కూడా తెలియదు. ఎక్కడ నుండి మొదలవుతుందో తెలియదు. కేవలం ఫోన్ల ద్వారా ఆ బుకీకి విషయాలను చెప్పడానికి చిన్న కోడ్ భాషను వాడుతారు. ఆ కోడ్ భాష ద్వారా ఏ టీమ్ గెలుస్తుందో గంట, గంటకు తెలియజేస్తారు. అంతేకాకుండా, ప్రతీ బాలుకూ బెట్టింగ్ ఉంటుంది. ప్రతీ ఓవర్‌కు బెట్టింగ్ ఉంటుంది. అసలు ఏ టీమ్ గెలుస్తుందనే దానికి కూడా బెట్టింగ్ ఉంటుంది. అటువంటి దానిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదేవిధంగా ముంబాయి కేంద్రంగా మట్కా అక్కడ ఉంటే, మన హైదరాబాద్‌లో కూడా చాలా కాలం నుండి మట్కా ఉన్నది. ఈ మట్కాని అరికట్టేందుకు చర్యలు తీసుకునేందుకు తగిన ప్రొవిజన్స్‌ను ఈ చట్ట సవరణలో భాగంగా చేయవలసిన అవసరముంది. ఇంతకుముందు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లు, కొన్ని ప్రాంతాలలో కొందరు వ్యక్తులు చట్టంలో ఉన్న కొన్ని లొసుగులను ఉపయోగించుకొని, దానిని ఆధారంగా చేసుకొని ఐదు, ఆరు ముఖ్యమైన ప్రాంతాలలో జూదం ఆడుతున్నారు. ఈ విషయం అందరికీ తెలుసు అధ్యక్షా. కాబట్టి మన రాష్ట్రంలో క్రింది స్థాయి, ఏ స్థాయి వారైనా జూదం ఆడటానికి వీలులేకుండా చట్ట సవరణ జరగాల్సిన అవసరముంది. ఈ బిల్లును స్వాగతిస్తూ, ఇటువంటివి జరుగకుండా తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు :–** అధ్యక్షా, ఈ యొక్క గేమింగ్ యాక్ట్‌లో సవరణలను తీసుకురావడం చాలా సంతోషకరం. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, మాకు విధానపరంగా ఎన్ని విభేదాలున్నా, ఈ గేమింగ్ విషయంలో మాత్రం నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి వందశాతం మార్కులు ఇచ్చేస్తున్నాను. ఎందుకంటే, మన రాష్ట్రంలో ఈ జూదం చాలా వరకు కంట్రోల్ అయింది. ప్రభుత్వం ఇంకా స్ట్రిక్ట్ చేయవలసిన అవసరమున్నది. I appreciate the efforts of the Government. In this Bill, it is stated that "any act of risking money, or otherwise on the unknown result of an event including on a game of skill." అని వ్రాయడం జరిగింది. In that case, it was ruled that playing with three cards comes under gambling, but rummy is a game of skill not a game of chance అనే ఒక జడ్జిమెంట్‌ను సుప్రీం కోర్టు రమ్మీ కేసు గురించి ఇవ్వడం జరిగింది. ఈ సున్నిత అంశాన్ని ఏ విధంగా అధిగమిస్తారు? ఆ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులోని సున్నిత అంశాలను ఆధారంగా చూపిస్తూ, కొందరు తప్పించుకునే అవకాశాలుంటాయి. కాబట్టి ఈ గేమ్ ఆఫ్ స్కిల్ అంశంలో లీగల్‌గా imbroglio ఉంది కాబట్టి దీంట్లో lacunae బయటపడకుండా చూడవలసిన అవసరముంది.

మన రాష్ట్రంలో అటువంటి అక్రమ కార్యకలాపాలు నిషేధించిన నేపథ్యంలో పక్క రాష్ట్రాలైన గోవా, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లి, అక్కడ హవాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందువల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయి. It is a social crime. అటువంటి వ్యక్తులను ఇతర రాష్ట్రాలకు వెళ్లనివ్వకుండా, నియంత్రించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు చెప్పినట్లుగా ఇకనుండి 5 star హోటల్స్ మీద తరచుగా నిఘా పెడతాం. నోవాటెల్ హోటల్, ప్లే బాయ్ క్లబ్‌కు ఇది వర్తించదు. కాబట్టి వీటి గురించి ఆలోచిస్తాం. ఒకవేళ చర్యలు తీసుకునేది ఉంటే ఆలోచిస్తాం. ఈ సవరణలో క్రికెట్ బెట్టింగ్ మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాం. అదే విధంగా శ్రీ ఎన్.రామచంద్రరావుగారు చెప్పినట్లుగా సుప్రీంకోర్టు రమ్మీని స్కిల్డ్ గేమ్‌గా పేర్కొన్నది. కానీ డబ్బులు పెట్టి ఆడే రమ్మీ కూడా ఈ సవరణ చట్టం ప్రకారం అపరాధంగా తీసుకుంటుంది. కాబట్టి డబ్బులు పెట్టి ఆడితే అపరాధంగా భావించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు చెప్పినట్లుగా తెలంగాణ ప్రభుత్వం పేకాట క్లబ్‌లను మూసివేసిన తరువాత చాలా మంది మాదాపూర్ కేంద్రంగా ఆన్‌లైన్ కంపెనీలను స్థాపించి పేకాట గ్యాంబ్లింగ్‌లను ఆడించడం ద్వారా వారి కంపెనీలకు లాభాలు సంవత్సరానికి రూ.70 కోట్ల నుండి 100 కోట్ల వరకు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో సభ్యుల సంఖ్య కోటికి పైగా ఉంటున్నారు. అంటే, దీని యొక్క తీవ్రత ఎంత ఉందో అర్థం అవుతుంది. ఆ కంపెనీ వారే 1500 నుండి 2000ల వరకు ఉద్యోగులను నియమించి వారితో గేమింగ్ ఆడిస్తున్నారు. రెండు గేములు ఆడిన తరువాత మూడవ గేముకు గ్యాంబ్లింగ్ చేసి డబ్బులను కాజేస్తున్నారు. ఇటువంటి మోసాలు జరుగుతున్నాయి కాబట్టి, వీటిని కూడా అరికట్టడానికే ఈ సిస్టమ్‌ని తీసుకురావడం జరిగింది. ఆన్‌లైన్‌ల ద్వారా విద్యార్థులు, యువకులు కంప్యూటర్స్, సెల్‌ఫోన్స్, ల్యాప్‌ట్యాప్స్ ద్వారా రాత్రీ, పగలు ఆడుతూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇంతకు ముందు క్లబ్బుల్లో 200 మంది నుండి 400 వరకు ఆడేవారు. కానీ ఇప్పుడు ఆన్‌లైన్ ద్వారా లక్షల మంది పేకాట ఆడుతున్నారు. ఇటువంటి కార్యకలాపాలను నిర్వహించే కంపెనీలు కోట్లాది రూపాయలను సంపాదించుకుంటున్నారు. కాబట్టి 15 శాతం సర్వీసు ట్యాక్స్‌ను కూడా ఇందులో వసూలు చేస్తున్నారు. దీని ద్వారా పిల్లలు, యువకులు, మహిళలు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ కారణంగా సంఘ వ్యతిరేకులుగా మారే అవకాశాలు కూడా ఉన్నాయి. అదే విధంగా ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తున్నందుకు ఈ సవరణ బిల్లును తీసుకురావడం జరిగింది. ఈ సవరణను రెండు సార్లు ఆర్డినెన్స్ ద్వారా తీసుకొచ్చాం. 'లా' సెక్రటరీతో మాట్లాడి, ఆన్‌లైన్ కంపెనీలను చట్ట పరిధిలోకి తీసుకురావడం కొరకు మరలా మూడవ సారి కూడా ఈ యొక్క సవరణ బిల్లు తీసుకురావడం జరిగింది. ముందు జాగ్రత్తగా పకడ్బందీగా ఈ చట్టం ఉండే విధంగా చేయడానికి మాత్రమే మార్పులు చేయడం జరిగింది. ఈ నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించడం ప్రభుత్వ ఉద్దేశ్యం కాబట్టి, దయచేసి సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

CHAIRMAN:- The question is:

"That the Telangana Gaming (Amendment) Bill, 2017 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 11, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

CHAIRMAN:- There are no amendments to Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That there are no amendments to Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title and they do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**SRI N. NARASIMHA REDDY:–** I beg to move:

"That the Telangana Gaming (Amendment) Bill, 2017 be passed".

CHAIRMAN:– Motion moved. The question is:

"That the Telangana Gaming (Amendment) Bill, 2017 be passed".

(Pause)

Motion was adopted and the Bill was passed.

## V. లఘు చర్చ

## "పోలీసు వ్యవస్థ ఆధునీకీకరణ మరియు శాంతి భద్రతల నిర్వహణ" గురించి

**మిస్టర్ ఛైర్మన్:–** పోలీస్ వ్యవస్థ ఆధునీకీకరణకు సంబంధించిన లఘుచర్చ కొరకు హోంమినిస్టర్‌గారిని స్టేట్‌మెంట్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:–** అధ్యక్షా, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. రాజకీయ అనిశ్చిత సామరస్యంగా మావోయిస్టులు, టెర్రరిస్టుల కార్యకలాపాలపై పూర్తి నియంత్రణ ఉంది. మా ప్రభుత్వం వచ్చిన నాటి నుండి శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ఎటువంటి ప్రధాన సంఘటనలు లేవు. సంఘ విద్రోహ శక్తులని, నేరస్తులను, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను గుర్తించడానికి కార్బన్ మరియు సెర్చ్ ఆపరేషన్లను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నది. శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి, బతుకమ్మ, బోనాలు, దసరా, రంజాన్, గణేశ్ నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ, రాష్ట్ర ఆవిర్భావం వంటి వివిధ ఉత్సవాల్లో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తూ, శాంతియుతంగా వేడుకలు జరిగేటట్లు చర్యలు తీసుకోవడం, నిర్వహించడం జరిగింది. వివిధ చర్యలు తీసుకోవడం ద్వారా నేరాలు అదుపుచేశాం. బంగారు తెలంగాణ సాధన కొరకు మరియు హైదరాబాదును ప్రపంచస్థాయి సిటీగా అభివృద్ధి చేయడమే గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పం. వీటి సాధన కొరకు ఇప్పటికే వారి నాయకత్వంలో అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అభివృద్ధికి, శాంతికి, భద్రతకి విడదీయలేనటువంటి సంబంధం ఉంది. శాంతి భద్రతలు బాగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రం ఆవిర్భవించి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ దిశగా ఆలోచించి, ప్రజల సౌకర్యం మరియు భద్రత కొరకు ప్రపంచస్థాయి పోలీసు సేవలు అందించడానికి, పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేసుకొని, వచ్చే ఉద్దేశ్యంతో పోలీసు శాఖను ఆధునీకీకరించడానికి, పటిష్టం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నాము. ఈ లక్ష్య సాధన కొరకు రాష్ట్ర ఆవిర్భావం నుండి దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పోలీసు శాఖకు గౌరవ ముఖ్యమంత్రిగారు కేటాయింపులు చేశారు.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

పరిపాలన సౌలభ్యము, సౌకర్యము కొరకు భౌగోళిక పరిస్థితుల కారణంగా మెరుగైన శాంతిభద్రతల నిర్వహణ, నేర నిరోధ నియంత్రణ కొరకు, మరియు మహిళల భద్రత కొరకు కొన్ని ప్రాంతాల్లో కొత్త కమీషనరేట్‌ల ఏర్పాటు అవసరమయింది. కొత్త కమీషనరేట్లవల్ల ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందుతాయి. నేరాల రేటును నియంత్రించడమే కాకుండా, త్వరితగతిన నేరాలు చేధించడం సాధ్యమవుతుంది. నేరస్థులపై నిఘా ఉంటుంది. నిశిత పర్యవేక్షణ సాధ్యమవుతుంది. ట్రాఫిక్ నియంత్రణ, మెరుగైన సిగ్నలింగ్ వ్యవస్థ, నాన్ కాంట్రాక్ట్ ఆన్‌లైన్ చలాను సిస్టమ్ అమల్లోకి త్వరగా వస్తుంది. కాబట్టి, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, రామగుండం, సిద్ధిపేట, ఖమ్మంలలో కొత్త కమీషనరేట్‌లను ఏర్పాటు చేసింది. హైదరాబాదు కమీషనరేట్‌ను హైదరాబాదు మరియు సైబరాబాదు కమీషనరేట్లు గా విభజించింది. అలాగే సైబరాబాదు కమీషనరేట్‌ను సైబరాబాదు మరియు రాచకొండ కమీషనరేట్లుగా విభజించింది. హైదరాబాదును సేఫ్ అండ్ స్మార్ట్ మరియు గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించింది. దీనిలో భాగంగా ప్రత్యేకంగా హైదరాబాదు సిటీ పోలీస్ వ్యవస్థను ప్రపంచస్థాయి ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేయుటకొరకు సంకల్పించడం జరిగింది.

ఇట్టి లక్ష్యంతో, రూ.350.00కోట్ల అంచనా వ్యయంతో అత్యంత అధునాతన ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ మరియు కంట్రోల్ సెంటర్‌ను మరియు సిటీ పోలీస్ కమీషనరేట్లకు ప్రధాన కార్యాలయాలను నిర్మిస్తున్నాం. ఇట్టి, రాష్ట్ర పోలీసు టెక్నలాజికల్ హబ్‌గా ఉంటుంది. ఇటువంటి సెంటర్లు, న్యూయార్క్, చికాగో, లండన్‌లలోనే ఉన్నాయి. ఈ సెంటర్లో రాష్ట్రం మొత్తం ట్రాఫిక్ వ్యవస్థను అనుసంధానం చేయడమవుతుంది. క్రైమ్ మరియు క్రిమినల్స్ ఇంటిగ్రేటెడ్ డాటా బేస్, ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ వ్యవస్థను, వెయ్యిమందికి సరిపోయే ఆడిటోరియం, ఇతర ప్రపంచ శ్రేణి సౌకర్యాలు సాంకేతికంగా కలిగి ఉంటాయి. హైదరాబాదు దిగ్గజ నగరానికి ఒక మైలురాయి లాగా ఉంటుంది. అంతేకాక, ఇది ఇతర సంస్థలకు ఒక సహాయకారిగా ఉంటుంది. 2018వ సంవత్సరం చివరికి నిర్మాణం పూర్తయ్యేటట్లు పనులను వేగంగా చేశాము. ట్రాఫిక్

వ్యవస్థను పూర్తిగా ఆధునీకీకరించడానికి సంకల్పించాము. హైదరాబాదు, సైబరాబాదు కమీషనరేట్‌ల పరిధిలో సిగ్నల్ రహిత ట్రాఫిక్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నాము. ఈ విషయంలో జీహెచ్‌ఎంసీ తదితర శాఖలతో సమన్వయంతో పనిచేస్తున్నాం. మరియు ప్రణాళికలు చేస్తున్నాము. దీనికోసం, స్కైవేలు, ఫ్లైఓవర్ల నిర్మాణం కొరకు జీహెచ్‌ఎంసీ ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.

మెరుగైన ఫలితాల కొరకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో ఆధునీకీకరణ సాంకేతికతను ఉపయోగిస్తున్నాము. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో దేశంలోనే మొట్టమొదటి సారిగా క్యాష్‌లెస్ చలాన్ల పద్ధతిని ప్రవేశపెట్టాము. 80 శాతం చలాన్లను సిసిటివి కెమెరాల్లో గుర్తించి వేయడమే జరుగుతోంది. పారదర్శకత్వం, క్యాష్‌లెస్ పద్ధతి ద్వారానే జరిమానాలు వసూలు చేయడం జరుగుతుంది. మీసేవ, ఆన్‌లైన్ ద్వారా వాహనదారులు జరిమానాలను చెల్లిస్తున్నారు. 20 శాతం జరిమానాలను డైరెక్టుగా వేస్తున్నాము. ఇవికూడా స్లిప్ ఇచ్చి ఖజానాకు జమ చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసుల పని పద్ధతుల్లో పారదర్శకత, జవాబుదారీతనం కొరకు బాడీ కెమెరాలను కూడా వాడుతున్నాము. ఎవరైనా చలాను వేసిన కానిస్టేబుల్ లేదా సబ్‌ఇన్‌స్పెక్టర్‌తో వాదనకు దిగితే, అది బాడీ కెమెరాలో నోట్ అవుతుంది. సబ్‌ఇన్‌స్పెక్టర్ గనుక మిస్‌బిహేవ్ చేస్తే, అదికూడా బాడీ కెమెరాలో నోట్ అవుతుంది. దేశంలో ఎక్కడా లేనటువంటి, కేవలం అమెరికాలో మాత్రమే ఉన్నటువంటి బాడీ కెమెరాలను మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేశాం.

భారతదేశంలో మొట్టమొదటిసారిగా, వాహనదారులను రోడ్లపై ఆపి జరిమానాలను కట్టించుకునే పద్ధతికి పూర్తిస్థాయిలో స్వస్తి చెప్పడం జరిగింది. గతంలో ట్రాఫిక్ నడుస్తున్నప్పుడు, బండ్లు ఆపి చలాన్లు రాసేది. ఇప్పుడు అది లేకుండానే రూల్స్‌ను వయొలేట్ చేసిన వారింటికి చలాను పోతుంది. వాళ్ళు బ్యాంకులో పైసలు కడతారు.

నేరాల నియంత్రణకు సమర్థవంత విజిబుల్ పోలీసింగ్ వ్యవస్థ ఉండాలి. అట్టి నేరం లేదా సంఘటన ఏదైనా జరిగినా, వెంటనే ఆ సంఘటన స్థలానికి పోలీసు చేరుకునేలా మొబిలిటీ చాలా అవసరం. ఈ ఉద్దేశ్యంతోనే పోలీసు విజిబిలిటీ మరియు మొబిలిటీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వివిధ ఉపకరణాలతో, ఆధునిక సాంకేతికతతో కూడిన బ్రాండెడ్ వాహనాలను, గ్రూప్‌హోల్డ్ మోటారు సైకిళ్లను సమకూర్చాము. వీటిని డయల్ 100 కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం కూడా జరిగింది. అన్ని లా అండ్ ఆర్డర్ మరియు క్రైమ్ పరిస్థితుల నిఘా పర్యవేక్షణ కొరకు సిసిటివిలతో కూడిన పెట్రోలింగ్ వాహనాలను కూడా కొనుగోలు చేశాము. ప్రభుత్వం నగరంలో లక్షసిసిటివిల వ్యవస్థను ఏర్పాటు చేయబోతోంది. దీనిలో భాగంగా అత్యంత సున్నిత ప్రాంతాల్లోని అన్ని జంక్షన్‌లలో 10 వేల సిసిటివిలను ఏర్పాటు చేస్తుంది. అంతేకాకుండా, పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం, కమ్యూనిటీ సిసిటివి ప్రాజెక్టుల కింద 90 వేల కెమెరాలను ఏర్పాటు చేశాము.

ఈ లక్షసిసిటివి కెమెరాలను పోలీసు స్టేషన్ స్థాయి కమాండ్ కంట్రోల్ కేంద్రాలకు, జోనల్ కార్యాలయాలకు, నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన కమాండ్ సెంటర్‌కు అనుసంధానిస్తాం. ఈ ప్రాజెక్టును త్వరలో పూర్తి చేస్తాం. ఈ వ్యవస్థ నేర నివారణ, నేర నిర్ధారణ, నేర పరిశోధనలోనే కాకుండా ట్రాఫిక్ వ్యవస్థతోపాటు, ఇతర ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ శాఖలకు కూడా వారి విధుల నిర్వహణకు ప్రముఖంగా ఉపయోగపడుతుంది. ఈ కమాండ్ అండ్ కంట్రోల్ వల్ల తెలంగాణలోని 31 జిల్లాలలో ఏమూలన, ఏమి జరిగినా నిమిషంలో సమాచారం వచ్చే విధంగా ఎక్కడా లేనటువంటి సిస్టమ్‌ను పెట్టాం. దానివల్ల గూండాయిజం, రౌడీయిజం, నక్సలిజం వంటి వాటిన్నిటినీ కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత పోలీసు స్టేషన్లలో సేవలను మెరుగుపరుస్తున్నాం. ప్రతీ పోలీసు స్టేషనుకు నిర్వహణ ఖర్చుల కొరకు ఎక్కడా లేనివిధంగా నిధులు కేటాయిస్తున్నాం. ప్రతీ నెలా సిటీ పోలీసు స్టేషన్లకు రూ.75,000/-లు, అర్బన్ పోలీసు స్టేషన్లకు రూ.50,000/-లు, రూరల్ పోలీసు స్టేషన్లకు రూ.25,000/-లు మంజూరు చేయడం జరిగింది. మహిళా పోలీసు స్టేషన్లకు రూ.50,000/-, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లకు రూ.25,000/- ఇస్తున్నాం. ఈ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా కూడా పోలీసు స్టేషన్ల నిర్వహణ కొరకు ఎవ్వరూ నిధులు ఇవ్వడం లేదు. భారత దేశంలో పోలీసు స్టేషన్ల నిర్వహణ కొరకు నిధులు ఇస్తున్న మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.

పోలీసు కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడం కొరకు, పోలీసు కానిస్టేబుల్ స్థాయి వరకు మొత్తం పోలీసు ఫోర్స్‌కు సెల్‌ఫోన్లను కేటాయించడం కూడా జరిగింది. పోలీసు స్టేషన్‌కు వేగవంతమైన ఇంటర్నెట్ సౌకర్యంతోబాటు, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు, నేరాల నిరోధానికి, నేర పరిశోధనకు, సైబర్ నేరాలను అదుపు చేయడం కొరకు పోలీసు శాఖకు సిబ్బందిని,

విధుల నిర్వహణ కొరకు కావలసిన ఆధునిక వస్తుసామాగ్రిని, గాడ్జెట్‌లను సమకూర్చడం జరుగుతోంది. ఆర్గనైజ్డ్ నేరాల అదుపు కొరకు ఐ.టి. పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నాము. పోలీసు సర్టిఫికేట్లు పొందుట కొరకు, పోయిన వస్తువులను, డాక్యుమెంట్లను కనుక్కునేందుకు ఎమర్జెన్సీ రెస్పాన్సెస్ మరియు పౌరులకు సులువుగా సేవలను అందించేందుకు ఐ.టి. ఆధారిత యాప్స్‌ను ప్రవేశపెట్టాము.

1.00 మ. ప్రతి పోలీస్ స్టేషన్‌లో Women Deskలను ఏర్పాటు చేసి, వాటిని మహిళలచేత నడుపుతున్నాము.అలాగే రిసెప్షన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేశాము. Friendly Police విధానం ప్రవేశపెట్టాము. దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, నిర్వహిస్తున్నాము. పోలీసులు సిటిజన్ ఫ్రెండ్లీగా ఉండేటట్లు చూస్తున్నాము. ప్రతి పోలీస్ స్టేషన్‌కు రిసెప్షన్ సెంటర్‌తో పాటు, ఆఫీసులను ఆధునికీకరిస్తూ, స్టేషన్‌కు వచ్చే ప్రజలను సమన్వయం చేస్తున్నాము. సిబ్బందికి ఈ విషయంలో శిక్షణను ఇస్తున్నాము. ఈ మధ్యనే హైదరాబాద్‌లో అన్ని రిసెప్షన్ సెంటర్లకు ఆన్‌లైన్ ద్వారా ఇంటిగ్రేట్ చేశాము. పౌరులు చేసే ఫిర్యాదుల పై స్పందన తెలుసుకోవడానికి Third party feedback విధానాన్ని ప్రవేశపెట్టాము.

పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయడానికి వెళితే, అక్కడ ఎవరైనా డబ్బులు అడిగారా, సరైన చర్యలు తీసుకుంటున్నారా, లేదా అని ప్రభుత్వమే third party ద్వారా సమాచారం తీసుకుని, ఒకవేళ ఎక్కడైనా పొరపాట్లు జరిగితే, వారి మీద చర్యలు తీసుకోవడానికి కూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది.

పోలీసు సంక్షేమం కొరకు అనేక చర్యలు తీసుకున్నాము. ఉగ్రవాదులు, తీవ్రవాదులు, అసాంఘిక శక్తుల చర్యల వలన చనిపోయిన, లేదా గాయపడిన పోలీసు ఆఫీసర్ల కుటుంబాలకు ఇస్తున్న ఎక్స్‌గ్రేషియాను దేశంలో ఎక్కడా లేని విధంగా, గణనీయంగా పెంచడమే కాకుండా, వారి కుటుంబాలకు గృహాలు, విద్య, Last Pay Pension వంటి ఇతర సదుపాయాలను కూడా కల్పిస్తున్నాము. హోం గార్డుల కుటుంబాలకు కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీ చేశాము.

జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో కొత్తగా పోలీసు శాఖకు 18వేలకు పైగా పోస్టులను మంజూరు చేశాము. వీటిని డైరెక్టు రిక్రూట్‌మెంటు మరియు ప్రమోషన్ల ద్వారా భర్తీ చేశాము. దాదాపు 3900 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ ఇస్తాము.

మహిళా భద్రత అనేది అత్యంత ఆవశ్యకత మరియు ప్రాధాన్యత గల అంశంగా ప్రభుత్వం గుర్తించి, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ఉన్నత స్థాయి కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీ సమర్పించిన నివేదికపై ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవడం జరిగింది. హైదరాబాద్, సైబరాబాద్‌లలో SHE TEAMSను ఏర్పాటు చేయడమే కాకుండా, వీటిని రాష్ట్రంలో ఇతర నగరాలు, టౌన్లకు విస్తరించడం జరిగింది. ఇందుకు ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. మహిళా భద్రత మరియు వారి రక్షణ కొరకు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. బాధిత మహిళలకు అవసరమైన పోలీసు సేవలు, కౌన్సిలింగ్, మెడికల్ మరియు లీగల్ సదుపాయాలు కూడా కల్పించాము.

భద్రత మరియు రక్షణపరంగా, ముఖ్యంగా మహిళల భద్రత పట్ల దేశంలోనే హైదరాబాద్ మొట్టమొదటి స్థానంలో ఉందని అనేక సర్వేలు వెల్లడించాయి. Times of Indiaతో పాటు అమెరికాలో ఉన్న సంస్థలు కూడా Hyderabad is the safest place for women అని రిపోర్టులలో చెప్పడం జరిగింది.

అయితే, సంఘ విద్రోహక శక్తుల విషయంలో రాజీపడే ప్రసక్తి లేకుండా, శాంతి,భద్రతలను కాపాడడానికి, కరుడుగట్టిన అనేకమంది నేరస్తులపై పి.డి. యాక్ట్‌ను ప్రయోగించి, డిటెయిన్ చేశాము. పి.డి. యాక్టుకి సవరణ చేశాము. ఈ సమావేశాలలో ఆ బిల్లుని ప్రవేశపెట్టాము, దానిని అందరు కూడా ఆమోదించారు. సైబర్ నేరాల అదుపుకు దానికి అవసరమైన పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ, సిబ్బందికి తగిన శిక్షణను ఇస్తున్నాము. కొత్త జిల్లాల ఏర్పాటు జరిగిన నేపథ్యంలో 13 జిల్లాలలో SP ఆఫీసులు, సిద్దిపేట, రామగుండంలో కమీషనరేట్లకు నూతన భవనాలను నిర్మించడానికి రూ.200కోట్లు మంజూరు చేశాము. వీటి నిర్మాణాలు పోలీస్ హౌజింగ్ బోర్డు ద్వారా చేపట్టాము. రాష్ట్రంలో నేరాలను అదుపు చేయడం, నేరం చేసినట్లయితే, తప్పించుకోలేము అనే పరిస్థితి కల్పించి, తద్వారా శాంతి,భద్రతలను కాపాడి, ప్రజల ధన,మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా భావిస్తుందని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు – నల్గొండ):–** అధ్యక్షా, మన హోం శాఖామాత్యులు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ఈ ప్రభుత్వం పోలీసు విభాగంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు, అలాగే శాంతి,భద్రతల విషయంలో తీసుకుంటున్న చర్యల గురించి

చాలా చక్కగా వివరించారు. కాని, నా ఆవేదన ఏమిటంటే ఈ రోజు లా అండ్ ఆర్డర్ అనే ఒక సబ్జెక్ట్ ఒక పార్టీకి, ఒక వ్యక్తికి సంబంధించిన అంశం కాదు. తెలంగాణ ప్రజానీకం మొత్తానికి సంబంధించిన అంశంగా మనం గుర్తించాలి. ఇటువంటి చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉంటే, ప్రతిపక్ష పార్టీల ఆవేదన, మేము చేసే సలహాలు, సూచనలు వారి దృష్టికి వెళ్లేవి.

(అంతరాయం)

మాకు తెలుసు. హోం మినిస్టర్‌గారు మాకు పరిచయమే. వారు ఇందాక మాట్లాడింది మేము కూడా విన్నాము. కానీ లా అండ్ ఆర్డర్ ముఖ్యమంత్రిగారి సబ్జెక్టు. వారు ఈ సభలో ఉంటే బాగుండేదని మా ఉద్దేశ్యం. ఈ రాష్ట్రానికి ఒక ఉద్యమకారుడే ముఖ్యమంత్రి అయినప్పుడు, తెలంగాణ ప్రజలందరు కూడా రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా మా అందరికీ న్యాయం జరుగుతుందని భావించారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో మరియు ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉన్నదో, లేదో నాకు తెలియదు గాని, ఈ రోజు గ్రామాలలో పోలీసులు వ్యవహరించే తీరు చాలా బాధాకరం. అందరినీ కాపాడవలసిన పోలీసులు ప్రభుత్వానికి అనుకూలంగా, ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వ్యక్తుల మీద కేసులు పెడుతున్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా ఉండడం లేదంటే, నేను వారిని తప్పుపట్టడం లేదు. ఎందుకంటే వారి బాధలు నాకు తెలుసు. ప్రజల్లో ఉండే మనిషిగా, ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు నేను పోలీసులకు ఫోన్ చేస్తే వారు మమ్మల్ని ఏం చెయ్యమంటారు సార్, పనిచేసే పరిస్థితి లేదు, మేము స్థానిక ఎమ్మెల్యే చెప్పినట్లు వినాలి, లేదంటే మమ్మల్ని ట్రాన్స్‌ఫర్ చేస్తామంటున్నారు, మాకు మేమే స్వచ్ఛందంగా లీవు పెట్టి, పోవాలను కుంటున్నామని కొందరు పోలీస్ ఆఫీసర్లు నాతో చెబుతున్నారు. ఎంత దారుణం అధ్యక్షా? రూలింగ్ పార్టీవారికి ఒక తీరుగా, వేరే పార్టీల వారికి ఒక తీరుగా అన్నట్లు నడుస్తున్నది. ఇది ప్రస్తుతం జరుగుతున్న వాస్తవం.

(అంతరాయం)

నాకు సమయం ఇచ్చారు. వారికి సమయం కేటాయించినప్పుడు వారు మాట్లాడాలి. ఇప్పుడు జరుగుతున్న విషయాన్నే నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వాళ్ల పార్టీ బలం పెంచుకోవడానికి ఇదంతా చేస్తున్నారు. వాళ్ల పార్టీలోకి రాకపోయినా కేసులు పెడుతున్నారు. వేధిస్తామంటున్నారు. తమ పార్టీలో చేరితే, కేసులు ఎత్తివేస్తామంటున్నారు.

(అంతరాయం)

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, మాకు బలం లేకపోతే కదా, బలం పెంచుకోవడానికి ఇతర పార్టీలవారిని పిలిచేది. మాకు అసెంబ్లీలో, కౌన్సిల్‌లో పూర్తిస్థాయి బలం ఉంది. మా పార్టీకి 86లక్షల సభ్యత్వం ఉంది. ఇవి తప్పుడు ఆరోపణలు. వారు ఇలా మాట్లాడ్డం న్యాయం కాదు, ధర్మం కాదు. మా పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారు. ఏ పార్టీకి వారు కొమ్ము కాయడం లేదు. ప్రతిపక్షాలను అణచమని ఏ ఆదేశాలు ఇవ్వలేదు. ఆ విధంగా ఈ ప్రభుత్వం ఉండదని సభ్యుడికి మనవి చేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, హోం మంత్రి గారు చాలా సీనియర్. మా సభ్యుడు మాట్లాడిన తరువాత వారు ఆన్సర్ చెప్పే స్వేచ్ఛ ఉంది. సభ్యులు శ్రీ యాదవరెడ్డిగారు అక్కడ నుంచి ఏమి చెబుతున్నారంటే, మా ఆరోపణలు రుజువు చేయమంటున్నారు. అలాగే చేస్తాము. హోం మినిస్టర్‌గారు ఏమన్నారంటే మాకు బలముంది అన్నారు. యస్. వారికి బలం ఉంది. అందుకే వారికి అధికారం వచ్చింది. దానిని ఎవరూ కాదనడం లేదు. కాని తెలుగుదేశం నుండి 24మందిని డిఫెక్టర్స్‌గా, కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల నుండి చేర్చుకున్న ఘనత వారికి ఉంది. వారు డిఫెక్టర్స్‌ను చేర్చుకున్నారు.

(అంతరాయం)

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, రెండు విషయాలు. గౌరవ ఎల్‌ఓపిగారు లేదా వారి పార్టీ సభ్యులు మాట్లాడారు. సబ్జెక్ట్ లా అండ్ ఆర్డర్. రాజగోపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ, sweeping, wild, baseless మరియు బాధ్యతారాహిత్యమైన ఆరోపణలు చేశారు. బాధ్యతతో కూడిన మాటలు చెప్పండి, ఆధారాలు ఉంటే ఇవ్వండని హోం మినిస్టర్‌గారు అన్నారు.

రెండవది, బలాబలాల గురించి వారు అన్నదానికి గౌరవ హోం మంత్రిగారు సమాధానం చెప్పారు. పోలీసులను ఉపయోగించుకుని, ఇతర పార్టీల సభ్యులను చేర్చుకునే అవసరం మాకు లేదు. మా పార్టీ సభ్యత్వమే 50 లక్షల పైచిలుకు ఉందని వారు చెప్పారు తప్ప, వారిని ఏదో అనడం జరగలేదు.

మరొక అంశం ఈ డిఫెక్షన్ల గురించి వారు మాట్లాడితే చాలా హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ నాడు, వారు మంత్రిగా ఉన్నప్పుడే, వారి ముఖ్యమంత్రిగారు ఏం చేసింది, ఏం జరిగింది అందరికీ తెలుసు. వారు మాట్లాడేటప్పుడు నాలుగువేళ్లు వారి వైపు ఉంటాయని తెలుసుకుని మాట్లాడితే మంచిది. రెండవది ఈ అంశం ఛైర్మన్ మరియు స్పీకర్‌గారి పరిశీలనలో ఉంది. అలాంటి అంశాల గురించి ఎల్‌ఓపిగారు లేవనెత్తడం సమంజసం కాదు, సబబు కాదని మనవి చేస్తున్నాను. మరొక విషయం సభ్యుడి దగ్గర ఏవైనా ఆధారాలుంటే ప్రభుత్వానికి ఇవ్వమనండి, అంతేగాని నిరాధారంగా, బయట వేదికల మీద, రాజకీయ ఉపన్యాసాలు ఇచ్చినట్లు ఇక్కడ మాట్లాడుతూ ఉంటే, కుదరదు. ఇది పెద్దల సభ. వారి దగ్గర ఆధారాలు ఉంటే వాటిని ప్రభుత్వానికి ఇవ్వమనండి. వాటి ప్రకారం మేము చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

**శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:–** అధ్యక్షా, నేను ఎలాంటి దురుద్దేశ్యంతో చెప్పలేదు. జరుగుతున్న వాస్తవాలను తమరి ద్వారా సభ దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. చెప్పాలంటే వందల, వేల కేసులు ఉన్నాయి. చర్చ జరుగుతున్నప్పుడు, నాకు అవకాశం ఇచ్చినప్పుడు నేను మాట్లాడుతున్నా. చర్చలో భాగంగా నాకు అవకాశం ఇచ్చినప్పుడు....

(అంతరాయం)

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, నిరాధారమైన ఆరోపణలు చేసి, చర్చలో నాకు అవకాశం కల్పించారు కాబట్టి, మైకు ఉంది కాబట్టి ఏదిపడితే అది మాట్లాడతానంటే కరెక్టు కాదు. అయితే, వారిని ఆధారాలన్నా సమర్పించమనండి, లేదా బేషరతుగా ఉపసంహరించుకోమనన్నా చెప్పండి, లేదా మీరైనా రికార్డుల నుండి తొలగించండి. అంతేగాని ఈ ఎగువ సభలో బాధ్యతారాహితంగా ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేసి, బట్టకాల్చి మీద వేస్తాము, మీరు రుజువు చేసుకోండి అంటే అది కరెక్టు కాదు. వాస్తవాలు ఉంటే తమరి ద్వారా గౌరవ హోం మంత్రిగారికి సమర్పించమనండి, లేదా నిరాధారంగా, నోటికి వచ్చినట్లు మాట్లాడాను అంటే సభ్యుడిని ఉపసంహరించుకోమనండి, లేదా తమరన్నా రికార్డుల నుండి తొలగించండని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:–** అధ్యక్షా, ఈ రోజు అటు పక్షం నుండి అంత వేగంగా స్పందిస్తున్నారు కాబట్టి చెబుతున్నాను. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే, 2014 ఎన్నికలు ముగిసిన తరువాత, ఎంపిటిసి ఎన్నికల సందర్భంగా, మహిళ అని కూడా చూడకుండా, జుట్టు పట్టుకుని, బలవంతంగా లాక్కుపోయి, మా ఎంపిటిసికి అనుకూలంగా చెయ్యి, లేకపోతే చంపుతా అనడం వాస్తవమా, కాదా? లోకాయుక్తలో కూడా ఫిర్యాదు ఉంది. ఇటువంటివి కొన్ని వందలు, వేలు ఉన్నాయి.

(అంతరాయం)

వారికి ఓపిక ఉండాలి. ఇలా మధ్యలో అడ్డు తగలడం మంచిది కాదు.

**మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్:–** ఇది అసెంబ్లీకి సంబంధించినది కాదు. సభ్యుడు ఇక్కడ లేడు కాబట్టి, వారి గురించి ఇక్కడ దయచేసి ప్రస్తావన తీసుకురావద్దు.

**శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:–** అధ్యక్షా, మాకు ఎంతో ఆవేదన, బాధ ఉంది కాబట్టే తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకువస్తున్నాము. దానిని వారు సానుకూలంగా తీసుకుని, జరుగుతున్న అన్యాయాన్ని ఏ విధంగా అరికట్టాలి అనేది ఆలోచించాలి. ప్రతిపక్ష సభ్యుడు జరుగుతున్న అన్యాయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడు, పార్టీలకు అతీతంగా ఆలోచించి, మేము నిజంగా న్యాయం చేస్తాము. మాకు రాజకీయాలు ముఖ్యం కాదు, మాకు పార్టీలు ముఖ్యం కాదు, ప్రజల సంక్షేమమే ముఖ్యం.దానిని మేము కాపాడతాం అని ఒక మాట చెబితే అయిపోయే దానికి, నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోతే ఈ సభ ఎందుకు అధ్యక్షా? నాకు అవకాశం వచ్చినప్పుడు కూడా మాట్లాడనివ్వకపోతే ఎలా? ప్రతిదానికి మా నోరు మూయించే కార్యక్రమం చేస్తుంటే, మరి ఎవరు చెబుతారు అధ్యక్షా? ప్రజలొచ్చి చెబుతారా?

ఈ లా అండ్ ఆర్డర్ సబ్జెక్టు అన్న ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు. నాకు వారి మీద నమ్మకం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అందరం కలిసి కృషి చేశాము. కష్టపడి సాధించుకున్నాము. కాబట్టే మా ఆవేదన. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా పోలీసులు ఈ విధంగా ప్రవర్తిస్తుంటే ఎలా? ఉద్యమంలో సకల జనులు పాలు పంచుకున్నారు. అందరం చేస్తేనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణ ఉద్యమంలో ఈ పార్టీ, ఆ పార్టీ అని లేదు. అందరూ పాలు పంచుకున్నారు. అటువంటప్పుడు కొందరు వ్యక్తులు అధికారం చేతిలో పెట్టుకుని, ఈ విధంగా చేస్తుంటే ఆ బాధని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతే తప్ప,

దీనిని వారు వేరే విధంగా తీసుకుని, మాకు మాట్లాడే అవకాశం కూడా లేకుండా చేయడం కరెక్టు కాదు.

సందర్భం వచ్చింది కాబట్టి ఒక ఉదాహరణ కూడా చెబుతున్నాను. మూసీ ప్రాంతంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఇసుక దందాకు పాల్పడుతున్నారు. నేను రుజువులు కూడా చూపిస్తాను. పోలీసుల సహకారంతో, కోట్లాది రూపాయల ఇసుక మాఫియా పనిచేస్తున్నది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, గత మూడు సంవత్సరాలుగా ఇది జరుగుతున్నది. దీనిని నేను నిరూపిస్తాను. ఇటువంటి విషయాలు ఎన్నో ఉన్నాయి. ఇది ప్రభుత్వానికి తగదు. అధికార పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా, న్యాయం ఒకటే ఉంటుంది. ధర్మం ఒకటే ఉంటుంది. ఇటువంటి వాటిని అరికట్టవలసిన బాధ్యత పోలీసులకి ఉంది.

(అంతరాయం)

1.20 మ. **శ్రీ కె. తారక రామారావు:–** సార్, ఒక small intervention. He is making sweeping remarks, he is making wild allegations. మాఫియాలు అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలకొని ఉన్న అన్ని అనుమానాలు పటాపంచలు చేస్తూ, ఏ రకంగా సవ్యంగా శాంతిభద్రతలు పూర్తిగా ఉన్నాయో గౌరవ హోంమంత్రిగారు చెప్పారు. రాజగోపాల్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు గతంలో పార్లమెంటులో ఉన్నారు. శాసన సభలో కానీ, శాసన మండలిలో కానీ లేరు. 2007 నుంచి 2014 వరకు ఏడు సంవత్సరాల పాటు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో తెలంగాణ ప్రాంతంలో, ఇసుక అన్నారు కాబట్టి చెబుతున్నాను, ఇసుక ద్వారా వచ్చిన ఆదాయం, ఏడేళ్లు కలిపి కేవలం రూ.39కోట్లు మాత్రమే. ఇసుక మాఫియా గురించి వారు ప్రస్తావించారు. వాళ్ల ఏడేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో రూ.39.60కోట్లు వస్తే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఈ మూడేళ్లలో ఇసుక మాఫియాను నియంత్రించడం మూలాన, ఆ ఇసుక మాఫియాలు లేకుండా చేయడం మూలాన, ఇసుక ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.1100కోట్లనే విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తించాలి. వైల్డ్‌గా, నోటికి ఏది వస్తే అది చెబుతామంటే కుదరదు. ఇది పెద్దల సభ. చట్ట సభల్లో మాట్లాడేటప్పుడు నిరాధారంగా, బాధ్యతారాహితంగా మాట్లాడడం మనకు ఎవ్వరికీ మంచిది కాదు. వీరి దగ్గర ఆధారాలుంటే, నిర్హేతుకంగా మాట్లాడకుండా, సహేతుకంగా, సవివరంగా, ఆధారాల సహితంగా మాట్లాడమనండి.

ఈరోజు ఉదయం ఒక ప్రశ్న వస్తుందని చూశాను, రాలేదు. యల్ఓపి గారు, వారి సభ్యులకు నా విజ్ఞప్తి ఏమంటే – ఈ అంశం మీద చర్చ చేపడదామంటే చెప్పండి, మాకు అభ్యంతరం లేదు. గడచిన పది సంవత్సరాల సంగతి ఏమిటి, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక వ్యవహారంలో ఏమి జరిగింది, గతంలో ఏమి జరిగిందో సవివరంగా సభ ముందు, ప్రజల ముందు పెట్టడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇసుక మీద గతంలో వారి హయాములో వచ్చిన ఆదాయం రూ.39.60కోట్ల కంటె ఎక్కువగా వచ్చింది ఇప్పుడు. ఎక్కువ కేసులు పెట్టడం వల్ల, అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవడం వల్ల, జరిమానాలు విధించడం వల్ల, జరిమానాల రూపంలో గతంలో వారి హయాములో వచ్చిన ఆదాయం కంటే ఎక్కువ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ఖజానాకి వచ్చిందని తెలియజేస్తున్నాను. ఇసుక మాఫియా లాంటి పెద్ద పెద్ద పదాలు ఉపయోగించే ముందు, ఒకటి, రెండుసార్లు ఆలోచించుకొని, ఆధారసహితంగా మాట్లాడమనండి తప్ప, నిరాధారంగా, బాధ్యతారహితంగా మాట్లాడడం 125 సంవత్సరాల చరిత్రగల పార్టీకి సమంజసం కాదు, వారికి మంచి కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, ధన్యవాదాలు. మంత్రిగారు చెప్పినట్లుగా, ఇసుక మీద మా సభ్యులు సుధాకర్ రెడ్డిగారి ప్రశ్న ఉంది, అయితే, టైము లేక పోస్టుపోన్ అయింది. వీరు చెప్పింది రికార్డులోకి పోయింది. కాంగ్రెస్ హయాములో ఇసుక మీద పెద్దగా మాకు ఇన్‌కమ్ రావాలనే ఉద్దేశం లేదు. ఎవరైనా నదిలోకి పోయి ట్రాక్టర్ నింపుకొని వెళ్లే కార్యక్రమం ఉండేది. మా హయాములో ఫ్రీ ఇసుక ఉండేది.

**శ్రీ కె. తారక రామారావు:–** డెప్యూటీ ఛైర్మన్ సార్, I challenge the LOP to prove.... ఆరోజు ఆయన మంత్రిగా ఉన్నారు. ఆరోజు ఫ్రీ ఇసుక ఉన్నదని వారు రుజువు చేస్తే నేను దేనికైనా సిద్ధమే. ఇష్టమొచ్చినట్లు అక్రమ రవాణా చేయడం మాఫియా అంటారు. గతంలో మంత్రిగా పని చేసిన పెద్దాయనే స్వయంగా చెబుతున్నారు. మా టైములో ఎవరు పడితే వాళ్లు, ఎక్కడ పడితే అక్కడ

ٹریکٹرس بھروالے منمانی کروالے، منہ دیکر لیے۔

దాన్నే మాఫియా అంటారు. ఇంకొక మాటలో చెప్పాలంటే మాఫియా అంటే అదే. ఎవరి హయాములో ఇసుక మాఫియా వర్ధిల్లిందో, ఎవరి హయాములో కాంట్రాక్టర్లు కొల్లగొట్టారో సవివరంగా వారే చెప్పినందుకు ధన్యవాదాలు.

ఇసుక ద్వారా రూ. 39.60కోట్లు మాత్రమే ఏడు సంవత్సరాల వారి గొప్ప పాలనలో రాష్ట్ర ఖజానాకి వచ్చిన ఆదాయం. మిగతాదంతా ఎవరి జేబుల్లోకి పోయిందో, ఏ నాయకుల జేబుల్లోకి పోయిందో, ఎవరు కొల్లగొట్టారో వారే చెప్పినందుకు సంతోషం.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** నేను పర్సనల్‌గా చెబుతున్నాను. సిరిసిల్ల, మా నియోజకవర్గం ప్రక్కనే ఉంటాయి. సరే, వారు చెప్పినట్లుగా అంత ఆదాయం వస్తే మంచిదే. నా నియోజకవర్గం గురించే చెబుతాను.

کیا آپ منسٹر ہیں جو بار بار اٹھ رہے ہیں۔ ایسا مت بولیئے کیوں کہ دوسروں کو بھی موقع ملنا چاہئے، یہ debate ہے۔ آپ کھڑے ہو کر میرے تعلق سے کہے ہیں، آپ چیلنج کر رہے ہیں کیا میں کچھ بھی نہ کہوں۔

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:–** సభలో లేని వారి గురించి, ఎమ్మెల్యేల గురించి దయచేసి మాట్లాడకండి.

**శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:–** అధ్యక్షా, మంత్రిగారు ఇప్పుడు చాలా మంచిగా చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక మాఫియాను కంట్రోల్ చేయడం ద్వారా రెవెన్యూ పెంచామన్నారు, చాలా మంచి విషయం. ప్రభుత్వం చేసే మంచి పనులను అభినందిస్తాం. ప్రస్తుతం జరుగుతున్న కొన్ని తప్పులను వీరిదృష్టికి ప్రతిపక్ష పార్టీ సభ్యుడిగా తెచ్చినా *** అని అనుకోమనండి. పాజిటివ్‌గా తీసుకోమనండి. ప్రతి నిమిషం ప్రతి మాటకి అడ్డు తగిలి నన్ను మాట్లాడనీయకపోతే ఎలా? వీరు రూలింగులో ఉన్నారు, ఇక్కడ వీరి ఎమ్మెల్సీలు 30 మంది ఉన్నారు, మేము ఐదుగురం ఉన్నాం. వీరు లేస్తే మా చప్పుడు వినబడదు. మైకు వీరి చేతుల్లో ఉంది, వీరు కట్ చేయమంటే కట్ చేస్తారు.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, మాపార్టీ సభ్యులు రాజగోపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ *** అనుకోండని అన్నారు. ఆ మాటను రికార్డుల నుంచి తొలగించండి.

**శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:–** అది తీసేయండి. వీరిలో ఒక మనిషిని అనుకోమనండి. సమాజం బాగు కోరే వ్యక్తులు వీరు. ప్రభుత్వం వీరి చేతుల్లో ఉంది, అధికారం వీరిచేతుల్లో ఉంది, అధికారులు వీరి చేతుల్లో ఉన్నారు. ఒక మంచి కోరే వ్యక్తిగా నన్ను అనుకోమనండి. చర్చకు అవకాశం ఇచ్చి, మాట్లాడకుండా ప్రతి నిమిషం అడ్డు తగిలితే ఎలా? అధికారపార్టీ సభ్యులు లేచి మాట్లాడారు కాబట్టే మా ఎల్‌ఓపి గారు మాట్లాడవలసి వచ్చింది. దయచేసి మిగతా సభ్యులందరూ సహకరించండి. మేము చేసే సూచనలు స్వీకరిస్తే మంచిదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మా యాదాద్రి భువనగిరి జిల్లాలో వాతావరణాన్ని కలుషితం చేస్తున్న ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. గతంలో కూడా ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే కనీసం పబ్లిక్ హియరింగ్ పెట్టి, పర్మిషన్ తీసుకోవాలి. ఆల్‌రెడీ మూసీ నీరంతా కలుషితమైపోయింది. నల్గొండ జిల్లా చివరి వరకు అది ప్రవహిస్తుంది. ఈ పరిశ్రమల మూలంగా ఎక్కడ చూసినా బోర్లలో కలర్ వాటర్ వస్తోంది, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ కెమికల్ ఇండస్ట్రీస్‌కు గతంలో షార్ట్‌కట్ మెథడ్‌లో పర్మిషన్స్ తీసుకొచ్చారు. పోలీసు ప్రొటెక్షన్ పెట్టి పబ్లిక్‌హియరింగుకు రాకుండా చేస్తున్నారు. పబ్లిక్ మీటింగుల్లో చెప్పడానికి అనుమతించడం లేదు. ఇది లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి సబ్జెక్టు. అధికారం ఉంది, పోలీసులున్నారు, ఇదంతా దేనికి పనికి రావాలి? ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఆ పరిశ్రమలను స్థాపించి, నార్మ్స్ పాటించకుండా, ట్రీట్‌మెంటు ప్లాంట్లు లేకుండా చేస్తున్నారు. అంతకు ముందు కూడా మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొచ్చాను. ఇది చాలా పెద్ద సమస్య. యాదాద్రి భువనగిరి జిల్లాలో అప్‌టు సూర్యాపేట వరకు చాలా సమస్యగా ఉంది. దాంట్లో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సింది పోయి, పబ్లిక్ హియరింగుకి ప్రజలను రానీయడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే, ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందా?

ప్రభుత్వం అణచివేత ధోరణితో అనుకున్న పని చేస్తారా? ప్రజలకు నష్టం కలుగుతోంది. ఈ కంపెనీలలో ఈ ప్రాంతాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. చౌటుప్పల్‌లోని ఒక ఫార్మాస్యూటికల్ కంపెనీలో దాదాపుగా 4వేల మంది ఉద్యోగులుంటే, కేవలం 40 మంది మాత్రమే తెలంగాణ ప్రాంతానికి చెందినవారు. 3960 మంది మిగతా వాళ్లే. కోట్ల రూపాయల విలువ చేసే భూములు తీసుకొని కంపెనీలు పెడతారు కానీ ఈ ప్రాంతం వారికి ఉద్యోగాలు ఇవ్వరు, పైగా పరిసరాలన్నీ కలుషితం చేస్తున్నారు. ఎక్కడా కూడా ట్రీటుమెంటు ప్లాంట్లు ఉండవు. తెలంగాణ ఉద్యమంలో నిధులు, నీళ్లు, నియామకాల గురించి మాట్లాడారు. మరి ఇప్పుడు ఏమి జరుగుతోంది? మా ప్రాంతంలో జరిగే ఇటువంటి సంఘటనల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన బాధ్యత మామీద ఉంది.

***With drawn by the Hon'ble Member.

లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి కొత్తగా రాచకొండ పోలీసు కమిషనరేట్ ఏర్పాటు చేశారు. హోంమంత్రిగారిని పర్సనల్‌గా రిక్వెస్టు చేస్తున్నాను. ఎక్కడో ఉన్న వలిగొండ మండలం, మోత్కూరు మండలంలోని అడ్డగూడూరు మొదలైన గ్రామాలను తీసుకొచ్చి ఈ కమిషనరేట్‌లో కలిపారు. పూర్వ నల్గొండ జిల్లాలోని ప్రాంతాలను తీసుకొచ్చి రాచకొండ కమిషనరేట్‌లో కలిపేశారు. ఈ ప్రాంతాలకు కమిషనర్ ఆఫీసు ఎంతో దూరం. అంతకు ముందు జిల్లా ఎస్పీ, డిఎస్పీలు గ్రామాలలో ఉండే ప్రజలకు అందుబాటులో ఉండేవారు. తుంగతుర్తి నియోజకవర్గం, మోత్కూరు మండలంలోని అడ్డగూడూరు ప్రజలు రాచకొండ కమిషనరేట్‌కి రావాలంటే ఎంతో కష్టమవుతోంది. ప్రతిరోజూ ఈ సమస్య ఎదురవుతోంది. మా యాదాద్రి జిల్లాకి ఒక ఎస్పీ ఉంటే బాగుండని అనుకుంటున్నారు. యాదాద్రికి ఒక డిఎస్పీ, భువనగిరికి ఒక డిఎస్పీ, చిట్యాల డివిజను చేశారు కాబట్టి.. మొత్తం ముగ్గురు డిఎస్పీలను పెట్టి ఒక ఎస్పీని ఏర్పాటు చేసి ఉన్నట్లయితే ఒక అర గంటలో మేము వాళ్ల దగ్గరికి పోయే వాళ్లం. ఇప్పుడు కమిషనర్ ఆఫీసు ఎక్కడ, డిసిపి ఎక్కడ, ఎసిపి ఎక్కడ! గ్రామాలలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి చిన్న కేసుకి అవస్థలు పడుతున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పట్టణ ప్రాంతమైన ఎల్.బి.నగర్‌ను పెట్టి, అదే సమయంలో ఎంతో దూరంగా ఉన్న పల్లె ప్రాంతాలను కూడా కలిపారు. దాని వల్ల ఎవ్వరికీ ప్రయోజనం లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటరుని పెడతామన్నారు, మంచిదే, స్వాగతిస్తున్నాం. అటువంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని, పోలీసులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించి, మంచి పనులు చేసినప్పుడు మేము తప్పకుండా సపోర్టు చేస్తాం. కానీ అదే పోలీసులను, అదే డిపార్టుమెంటును వాళ్ల లాభం కోసం, వాళ్ల పార్టీ కోసం వాడుకొని, ఇతర పార్టీల వాళ్ల మీద రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడతామంటే ఊరుకునే ప్రసక్తే లేదు. దాన్ని ప్రజల పక్షాన ఖండిస్తాం. ఒక రాజకీయ పార్టీగా దాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు. పశ్చిమ దేశాలలో ఒకటైన అమెరికా దేశం గురించి మనకి తెలుసు. అమెరికా ప్రెసిడెంటు కొడుకు కానీ, కూతురు కానీ తప్పు చేసినా, ఒక కామన్ మ్యాన్ తప్పు చేసినా సరే.. వాళ్లిద్దరి విషయంలో చట్టం ఒకే రకంగా పని చేస్తుంది, సమానంగా ట్రీట్ చేయబడతారు.

సభలో హోం మినిస్టర్ గారున్నారు. నయీం ఎన్‌కౌంటర్ జరిగి రెండు సంవత్సరాలైంది. వేల కోట్ల విలువ చేసే భూములను అమాయకుల నుంచి లాక్కొని, ఇటు రాజకీయ నాయకులు కానీ, అటు పోలీసు అధికారులు కానీ ఎంతో మంది లబ్ధి పొందారు. ఈరోజు ఆ బాధితులందరూ న్యాయం చేయమని అడుగుతున్నారు. ఆ విషయం మీద దర్యాప్తుకి ఆదేశించారు. తప్పు చేసిన వాళ్లను శిక్షించవలసింది ప్రభుత్వమే. దర్యాప్తు చేయమనండి. కానీ ఆరోజు బెదిరించి లాక్కొన్న వేల కోట్ల రూపాయల విలువ చేసే భూముల కోసం సంబంధిత వ్యక్తులందరూ పడిగాపులు కాస్తూ, ధర్నాలు చేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయంలో న్యాయం చేస్తే తప్ప ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం ఏర్పడదు. రెండు సంవత్సరాలు గడచినా న్యాయం జరగలేదు. భువనగిరి హైదరాబాదుకు సమీపాన ఉంటుంది. ఆ చుట్టుప్రక్కల కోట్ల రూపాయల విలువ చేసే భూములను కేవలం ఆయన (నయీం) చెప్పిన ధరకి రిజిస్ట్రేషన్ చేయాలంటే చేయాలి, అంతే! ఆవిధంగా వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములను అమాయకుల నుండి లాక్కోవడం జరిగింది. వాళ్లంతా ఈరోజు న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు.

పోలీసు డిపార్టుమెంటులో ఎంతోమంది ఉన్నారు, ఎందుకు న్యాయం చేయడం లేదు? రెండు సంవత్సరాలైనా ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వీరెన్నో సంస్కరణలు తెస్తున్నారు కదా, ఈ విషయంలో ఎందుకు చొరవ తీసుకోరు? హోం మినిస్టర్ గారు ఆయన చేస్తున్న పనుల గురించి చెబుతున్నారు. మరి ఇటువంటి విషయాలలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు? ఎందుకు వెంటనే చర్యలు తీసుకోవడం లేదు? భూములు కోల్పోయిన బాధితులకు ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రభుత్వాన్ని నేను ప్రశ్నిస్తున్నాను?

(అంతరాయం)

కాంగ్రెస్ పార్టీ పాలన పోయింది, ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చింది. అప్పుడు సీమాంధ్ర ముఖ్యమంత్రులున్నారు, అన్యాయం జరిగింది. అది మేము కూడా ఒప్పుకున్నాం. అందుకే వీరు మొదలుపెట్టిన ఉద్యమంలో వీరితో గొంతు కలిపి, వీరు, మేము కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. గత పాలకులు, కాంగ్రెస్ పార్టీ అని ఎందుకంటారు? ఇప్పుడు అధికారం వీరి చేతుల్లో ఉంది, ఇప్పుడు తెలంగాణ ప్రజలకు న్యాయం చేయమని కోరుతున్నాం.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో టీచర్లతో సహా ప్రభుత్వ ఉద్యోగులందరికీ జీతాలు పెంచారు. కానీ

పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించి తాను చేసిన వాగ్ధానాలను నిలబెట్టుకోవాలని ఆ డిపార్టుమెంటు ఉద్యోగులు కోరుతున్నారు. ఒకసారి సమాచారం తెప్పించుకోమనండి. క్రిందిస్థాయి పోలీసు కానిస్టేబుల్ నుంచి టాప్ అఫీషియల్ వరకు అసంతృప్తిగా ఉన్నారు. వారికి మెరుగైన జీతభత్యాలు కల్పించవలసిన అవసరం ఉంది. 24గంటలు పని చేయలేరని, వాళ్లకు షిఫ్ట్ సిస్టం ఏర్పాటు చేస్తామన్నారు, అదెంత వరకు వచ్చిందో చెప్పాలని కోరుతున్నాను. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒకటి – లా అండ్ ఆర్డర్ బాగా ఉండాలి, రెండు – మౌలిక సదుపాయాలు కల్పించాలి. మన డైనమిక్ మినిస్టర్‌గారు సభలో ఉన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచి, పరిశ్రమలను ప్రోత్సహించాలని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఏదైతే వీరు అనుకుంటున్నారో, అది లా అండ్ ఆర్డర్‌తో ఇంటర్ లింక్ అయి ఉంది కాబట్టి లా అండ్ ఆర్డర్ బాగుండేలా చర్యలు తీసుకోవాలి. వీరు పోలీసు డిపార్టుమెంటులో నిజాయితీ గల అధికారులను ఎంకరేజ్ చేసి, ఉద్యోగులందరికీ సరైన జీతభత్యాలను ఇచ్చి, ఎఫీషియన్సీని గుర్తించి, వాళ్లకు ప్రమోషన్స్ ఇచ్చి చక్కగా చేసినప్పుడే వాళ్లు నిర్వర్తించే డ్యూటీని పర్‌ఫెక్ట్‌గా, హనెస్టుగా చేయగలుగుతారు. అసంతృప్తితో ఏ ఉద్యోగి కూడా డ్యూటీ సరిగ్గా చేయలేడు. చాలీ చాలని జీతాలుంటే కరప్షన్ చేస్తారు. కరప్షన్ ఎందుకు చేస్తారు? జీతాలు సరిగ్గా లేకపోతే ఆవిధంగా చేసే అవకాశం ఉంటుంది. లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తించే ఉద్యోగుల్లో క్రింది స్థాయి ఎస్.ఐ. నుంచి మొదలు పెట్టి పై స్థాయి అధికారి వరకు, ఎప్పుడైతే అసంతృప్తి లేకుండా సంతోషంగా ఉంటే తప్పకుండా ఈ తెలంగాణాలో ప్రతి పేదవాడు పోలీసు స్టేషన్‌కి పోతే న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:–** నవంబర్ 15, 2017, ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(Then the House adjourned at 1.35 P.M. to meet again at 10.00 A.M. on 15th November, 2017.)

* * *

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**